వనితలు గతి నారింతల్లో ఇల్లు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అక్టోబర్ 4 నుండి 12 దాకా తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు 3లో

కోచింగ్ సెంటర్‌లో అంతా నరకమే 5లో

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 181 పేజీలు: 10+4 వెల: 6.50




సోమవారం శ్రీశైలం డ్యాం మూడు క్రస్ట్‌గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదలచేస్తున్న దృశ్యం

## శ్రీశైలానికి పోటెత్తిన వరద

# తెరచిన 3 గేట్లు

## సాగర్‌కు పరుగులిడుతున్న కృష్ణమ్మ


### నిండు కుండలా రిజర్వాయర్

**శ్రీశైలంప్రాజెక్టు,జులై29,ప్రభాతవార్త:** శ్రీశైలం జలశయం అంటేనే గుర్తుకు వచ్చేది బహుళార్ధసాదక ప్రాజెక్టుగా పేరొందింది. ఈప్రాజెక్టు ప్రజల దాహర్తిని తీర్చేందుకు, పంటపోలాలకు సాగునీటికి, జలవిద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఈ ప్రాజెక్టు నిర్మించబడింది. ఈక్రమంలోనే జలశయంకు ఎగువన ఉన్న ప్రాజెక్టుల ద్వారా అత్యధిక క్యూసెక్కుల వరద నీరు వచ్చిచేరుతుండడంతో జలశయం ఇంజనీర్లు శ్రీశైలం రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి దిగువ నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేసే

>>2

# పాస్ పుస్తకాలపై ఇక రాజముద్ర

- రైతులు, భూ యజమానులకు క్యూఆర్ కోడ్‌తో కొత్త పాస్‌పుస్తకాలు
- తన బొమ్మ కోసం రూ. 15 కోట్లు వృధా చేసిన జగన్
- రెవెన్యూ కార్యాలయాల్లో మార్పులు తెస్తాం
- ల్యాండ్ గ్రాబింగ్ అరికట్టేందుకు కొత్త చట్టాలు అవసరం: సిఎం చంద్రబాబు



**విజయవాడ, జులై29, ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు, భూయజమానులకు అందించే పట్టాదారు పాస్ పుస్తకాలపై కచ్చితంగా రాజముద్ర ఉండాలని సిఎం చంద్రబాబునాయుడు అధికారులకు ఆదేశించారు. పట్టాదారు పుస్తకం చూస్తే రైతులకు భరోసా కలిగించేదిగా ఉండాలన్నారు. పార్టీల రంగులు, నేతల ఫోటోలు ఉండకూడదని చంద్రబాబు స్పష్టం చేసారు.. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖలపై సిఎం చంద్రబాబు సమీక్షను సోమవారం నిర్వహించారు. రెవెన్యూశాఖలో ప్రస్తుత పరిస్థితులపై అధికారులతో అత్యంతలోతుగా చర్చించారు. తాము రూపొందించిన పట్టాదారు పాస్‌పుస్తకం నమునాను అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన కొన్ని సూచనలు చేసారు. మదనపల్లి ఆర్డీఎ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ దస్త్రాలు దగ్ధం వంటి ఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలు, గత అయిదేళ్లల్లో తెచ్చిన చట్టాలు ,దుర్వినియోగమైన తీరు, సంస్కరణలు పేరుతో చట్టాలు తెచ్చి అక్రమాలకు పాల్పడిన విధానం, భూవివాదాల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, భూకబ్జాలు అరికట్టేందుకు కొత్త చట్టాలు తీసుకుని వచ్చే అంశాలు ఈ సమీక్షల్లో చర్చించారు.

మదనపల్లె ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, గత అయిదేళ్లలో తెచ్చిన చట్టాలు, దుర్వినియోగమైన తీరు, సంస్కరణల పేరుతో చట్టాలు తెచ్చి అక్రమాలకు పాల్పడిన విధానం, భూవివాదాలు పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, భూ కబ్జాలు అరికట్టేందుకు కొత్త చట్టాలు తెచ్చే అంశాలు చర్చకు వచ్చాయి, ఏపీ భూమి హక్కు చట్టం, రీసర్వే, విద్యుత్తు సంస్థలు, వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయాలకు భూముల కేటాయింపు. పేదలకు సెంటు స్థలాలు, రెవెన్యూ వ్యవహారాల్లో రాజకీయ నాయకుల జోక్యంపై రెవెన్యూ అధికారులు అందించిన నివేదిక సిఎం చంద్రబాబు క్షుణంగా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏం జరిగిందో తెలియనంతగా రెవెన్యూ అధికారులున్నారా అని ప్రశ్నించారు. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన నమూనా టైట్లింగ్ యాక్ట్ స్పూర్తికి భిన్నంగా గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రూపొందించింది. ఆ చట్ట నిబంధనలతో ప్రజల భూములకు రక్షణ ప్రశ్నార్ధకంగా మారింది. ప్రమాదకరమైన ఈ చట్టాన్ని ఎక్కడ ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని రాలేదు. భూముల రీసర్వే నిర్వహణకు సమయం ఇవ్వనందున తుది రికార్డుల్లో అనేక తప్పులు దొర్లాయి. రాజముద్రకు బదులుగా భూముల హక్కుల పత్రాలపై జగన్ ఫోటోలు వేయడాన్ని ప్రస్తావిస్తూ ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. విశాఖ పట్టణంలో రామానాయుడు స్టూడియోను నిబంధనలకు విరుద్ధంగా నివేశన ప్రాంతంగా మార్చడం, వివాదస్పద సీబీపీఎస్సీ భూముల్లో మాజీ ఎంపి ఎంవివి సత్యనారాయణకు భవన నిర్మాణ ప్రాజెక్టులకు ఎలా అనుమతినిచ్చారు. రూ. 65కోట్లు విలువైన టిడిఆర్ బాండ్‌లు జారీ చేసారు. ఎన్‌సిసి, దసపల్లా, హయగ్రీవ భూములు స్వాహా చేసారు. శారదా పీఠానికి కొత్తవలసలో అత్యంత విలువైన 15 ఎకరాలు భూమిని ఎకరం రూ.1చొప్పున కేటాయించారు. కేటాయింపు జరిగి 20 ఏళ్లు దాటిన ఎసైన్డ్‌భూములపై యాజమాన్య హక్కులు కల్పించేలా గత ప్రభుత్వం చేసిన చట్టం మేరకు 9,93,284 ఎకరాలును 22(ఎ), జాబితానుంచి తప్పించారు. ఆ తరువాత అధికార పార్టీ నాయకులు ఈ భూములన్నింటిని తక్కువ ధరకు కొట్టేసారు. తీవ్ర అవకతవకలకు పాల్పడిన నలుగురు తహసీల్దార్లు డిస్మిస్, నిర్భంద పదవీ విరమణ, 10 మంది హోదా తగ్గింపుకు సిసిఎల్ఎ ఆదేశాలిస్తే ఎందుకు గత ప్రభుత్వం వారికి శిక్షను తగ్గించింది అనే అంశంపైన సమాచారం అవసరమన్నారు. సాగు భూముల్లో అక్రమ లేఅవుట్లు వేసి, నిబంధనలకు విరుద్దంగా వ్యవసాయేతర భూములుగా మార్చేసుకున్నారు., నాన్ ఆక్వా జోన్ పరిధిలోకి వచ్చే భూములను 22(ఎ) జాబితాలో పెట్టించి, వారిపై వత్తిడి తెచ్చి

>>2

## మదనపల్లె సబ్‌కలెక్టరేట్ దగ్ధంపై

# ముమ్మర దర్యాప్తు

### ఇద్దరు ఆర్డీఒలు, ఓ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

### వైఎస్సార్సీ నాయకుల ఇళ్ల సోదాలతో బిగుస్తున్న ఉచ్చు



ఆర్డీఒ మురళి



ఆర్డీఒ హరిప్రసాద్



సీనియర్ అసిస్టెంట్ గౌతం

**మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :** మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్ని ఘటనలో దస్త్రాల దహన కేసుకు సంబంధించి గత వారం రోజులుగా సిఐడి పోలీసులు ముమ్మరంగా దర్యాప్తుచేస్తున్నారు. ఈ ఘటనకు కారకులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఆర్డీఓలు ఎంఎస్. మురళి, హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతం తేజలను ప్రభుత్వం సస్పెండ్‌చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ రెవెన్యూ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి. సిసోడియా సస్పెండ్ ఉత్తర్వులు అందజేశారు. ఇప్పటికే ఈ అగ్నిఘటనకు సంబంధించి వన్‌టౌన్ సిఐ వల్లీబాషాను విఆర్‌కు పంపి, ఇద్దరు కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో దగ్ధమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్ల వివరాలు, అగ్నిప్రమాద సంఘటనకు సంబంధించి ఘటన రోజే డిజిపి ద్వారక తిరుమలరావు, సిఐడి చీఫ్ రవిశంకర్ అయిన్నర్, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి. సిసోడియా, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ వెంకటరమణలు మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రమాద సంఘటనా స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టిన విషయం తెలిసిందే.

వారం రోజుల తరువాత ఈ ప్రమాదానికి కారకులుగా పేర్కొంటున్న ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. ఓ వైపు ఈ ఘటనకు కారకులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర వర్గం, వైఎస్సార్సీ నేతల ఇళ్లల్లో పోలీసులు గత నాలుగు రోజులుగా సోదాలు చేస్తున్నారు. మంత్రి అనుచరునిగా పేర్కొంటున్న రైస్‌మిల్ మాధవరెడ్డి, పిఎ శశికాంత్, మాజీ ఎమ్మెల్యే

>>2

## అర్హులైన పేదలకు 2029కల్లా ఇళ్లు

### -మంత్రి పార్థసారధి



**విజయవాడ, జులై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అర్హులైన పేదలందరికి 2029 నాటికి కల్లా శాశ్వతంగా ఉండే ఇళ్లు కట్టించి ఇస్తామని సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖాలమంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేసారు. సచివాలయంలో ఆయన ప్రసార, ప్రచురణమాధ్యమాలసమావేశ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ మరో వంద రోజుల్లో 1.25లక్షల మందికి గృహనిర్మాణాల లక్ష్యంగా ఇళ్లనిర్మాణం జరుగుతుందన్నారు. ఏడాదిలో 8.25లక్షల గృహాలను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కేంద్ర పథకాల ఆసరాతో

>>2



బొబ్బిలి ఎంఎల్ఎ బేబినాయన తీసిన పులుల ఫోటోల ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న డి.సిఎం పవన్ కల్యాణ్

## శ్రీశైలం నుంచి శేషాచలందాకా

# అటవీ కారిడార్

## పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

### 'గ్లోబల్ టైగర్స్ డే'లో డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, జులై 29, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పులుల సంరక్షణ విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల అధికారులను ఆదేశించారు. వాటి సంఖ్యను గణనీయంగా పెంచాల్సి ఉందన్నారు. అడవుల నుంచి పులులు జనజీవన స్రవంతిలోకి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీశైలం నుంచి శేషాచలం వరకు అటవీ కారిడార్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. గ్లోబల్ టైగర్స్ డే సందర్భంగా సోమవారం ఉదయం మంగళగిరి లోని అరణ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పవన్ రాష్ట్రంలో పులుల సంరక్షణ, అభయారణ్యంలో చేపడుతున్న చర్యలు గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్, నల్లమల్ల అరణ్య ప్రాంతాల్లోని పులుల

>>2

# 2న కేబినెట్ భేటీ

**విజయవాడ.జులై29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రివర్గ సమావేశం ఆగస్టు2 నిర్వహించనున్నారు. ఉదయం 11గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇటీవల కేంద్ర ఆర్థిక ప్రణాళికలో రూ. 15వేల కోట్లు నిధుల కేటాయింపు, అమరావతి, పోలవరం, ఇసుక ,మద్యం పాలసీలు ఇతరంశాలపై లోతుగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. మంత్రి మండలి సమావేశం దృష్ట్యా ఆయా శాఖల నుంచి కీలక సమాచార దస్త్రాలను పంపించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశించినట్లు సమాచారం.

## ఆగస్టు 15న 100

# అన్న క్యాంటీన్లు

**విజయవాడ, జులై29,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ ప్రాంతాల్లో ఆగస్టు 15న వంద అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగిలిన 83 క్యాంటీన్లను సెప్టెంబరు నెలాఖరుకు అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. 183 క్యాంటీన్లను ఒకే రోజు ప్రారంభించాలని మొదట భావించినా కొన్ని చోట్ల భవన నిర్మాణ పనుల్లో జాప్యమయ్యే అవకాశం ఉందని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. దీంతో రెండు విడతల్లో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 2014-19లో టిడిపి హయాంలో రూ. 5కే పేదలకు భోజనం అందించడానికి ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను గత వైఎస్సార్సీ ప్రభుత్వం మూసివేసింది. క్యాంటీన్ల భవనాలను వార్డు సచివాలయాలకు, మున్సిపల్ కార్యాలయాలకు కేటాయించింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే వీటిని తిరిగి తెరవడానికి ఏర్పాట్లు చేస్తోంది. క్యాంటీన్ల భవనాలకు మరమ్మతులు చేసి, వాటిలో సౌకర్యాలు కల్పించేందుకు నిధులు విడుదల చేసింది. గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన, అసలు పనులే ప్రారంభించనిచోట కొత్త క్యాంటీన్ భవన నిర్మాణాలకు టెండర్లు పిలిచి పనులు అప్పగించింది. తొలివిడతగా వంద క్యాంటీన్లను స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేయడానికి ఇటీవల టెండర్లు కూడా పిలిచారు. మొత్తం ప్రక్రియను వచ్చే నెల మొదటి వారంలోగా పూర్తి చేయాలని పుర, నగరపాలక సంస్థలకు ప్రభుత్వం ఆదేశించింది.

# వైద్య రంగానికి పెద్ద పీట



సోమవారం అనంతపురంలో సర్వజన ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విప్లవాత్మక మార్పులు

## రోగులకు చిరునవ్వుతో వైద్యసేవలు అందించాలి

### రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం, జులై 29 ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖల మంత్రి సత్యకుమార్‌యాదవ్ పరిశీలించి డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి మంత్రి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అనేక మంది రోగులతో మాట్లాడడం జరిగిందని, అనేక ఇబ్బందులు లోటుపాట్లు వాస్తవమని, పరిమితంతో కూడిన మౌలిక సదుపాయాలు, పడకల సంఖ్య మెడికల్ స్టాఫ్, పారామెడికల్, ఫార్మసీసిబ్బంది కొరత ఉన్న అనంతపురం జిజెహెచ్ వారు నాణ్యమైన సేవలు అందిస్తున్నారన్నారు. దశాబ్దాలుగా ఈ ఆసుపత్రి ఉన్నప్పటికీ

>>2

# గంగ రిజర్వాయర్ వద్ద ప్రమాదం

## ప్రొద్దుటూరుకు చెందిన ముగ్గురు యువకులు మృతి, విషాదంగా మారిన సరదా



రిజర్వాయర్‌లో గాలింపు చర్యలు జరుపుతున్న దృశ్యం

**దువ్వూరు, జులై 29, ప్రభాతవార్త:** దువ్వూరుకు సమీపంలోని చల్లబసాయిపల్లె సమీపం వద్ద గల తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన రిజర్వాయర్-1 వద్ద ముగ్గురు యువకుల సరదా విషాదంగా మారింది. వివరాల్లోకి వెళితే చల్లబసాయిపల్లె వద్ద గల తెలుగుగంగ రిజర్వాయర్ వద్దకు ప్రతి రోజు సందర్శకులు వస్తూ ఉంటారు. అక్కడ సరదాగా గడిపేందుకు భోజనాలు చేసి అక్కడే ఈత కొడుతూఉంటారు. అందులో భాగంగా ఆదివారం ప్రొద్దుటూరుకు చెందిన పవర్‌హౌస్ రోడ్డుకు చెందిన ఎస్.కె ముదపీర్(22), మౌలానా ఆజాద్ వీధికి చెందిన పట్నం రహమతుల్లా(23), సుందరాచార్యుల వీధికి చెందిన వేంపల్లి షాహీద్(23)లు సరదాగా ఆదివారం మధ్యాహ్నం అక్కడికి వెళ్లారు. ముగ్గురు యువకులు తమ మోటార్ సైకిల్‌లను సమీపంలోని గోశాల వద్ద ఉంచి రిజర్వాయర్ నీటి వద్దకు వెళ్లి సరదాగా సెల్ఫీ దిగారు. సరదాగా దిగిన సెల్ఫీని ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో స్నేహితులకు, తెలిసిన వారికి

>>6

## సచివాలయ ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఎ పెంపు

**విజయవాడ, జులై29, ప్రభాతవార్తప్రతినిధి:** సచివాలయం, హెచ్‌ఒడి కార్యాలయ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్తను చెప్పింది, వారి ఇంటి అద్దె రాయతీ(హెచ్‌ఆర్‌ఎ)ని ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతంఉన్న 16శాతం హెచ్‌ఆర్‌ఎను 24 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మొత్తం రూ. 25 వేలకు మించకుండా వర్తింపజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆర్థికశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. తమకు పెరిగిన ఇళ్ల అద్దెలను దృష్టిలో ఉంచుకుని హెఆర్‌ఎను పెంచాలని సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వాన్ని

>>2



సోమవారం హైదరాబాద్‌లో విజయమ్మతో భేటీ అయిన జెసి ప్రభాకర్ రెడ్డి

# విజయమ్మతో జెసి ప్రభాకర్‌రెడ్డి భేటీ

## ఎపి రాజకీయాల్లో మరో సంచలనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై29:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో సంచలనం నమోదైంది. వైఎస్సార్ అధినేత వైఎస్ జగన్, ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తల్లి విజయమ్మతో జెసి బ్రదర్స్‌లో ఒకరైన టిడిపి సీనియర్ నేత ప్రభాకర్‌రెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో విజయమ్మ ఇంట్లో ఈ సమావేశం జరిగింది. విజయమ్మను ఆప్యాయంగా పలకరించిన జెసి... ఆమె యోగక్షేమాలు అడిగడి తెలుసుకున్నారు. ఇద్దరూ మర్యాదపూర్వకంగా ఆప్యాయంగా మాట్లాడుకున్నట్లు బయటకు వచ్చిన ఫోటోలను బట్టి తెలుస్తోంది. విజయమ్మ, జెసి కుటుంబం మధ్య బంధుత్వం కూడా ఉండటంతోనే ప్రభాకర్‌రెడ్డి ఆమెను కలిసినట్లు చెబుతున్నారు. ఇద్దరూ చాలా సేపు భేటీ అయినప్పటికీ వారి మధ్య ఏం చర్చకు వచ్చిందన్న విషయాలు మాత్రం తెలియరాలేదు.

విజయమ్మ ఆరోగ్యం బాగాలేదన్న సమాచారం తోనే ఆమెను పలకరించేందుకు వెళ్లారని ప్రభాకర్‌రెడ్డి అనుచరులు చెబుతున్నారు. ప్రభాకర్‌రెడ్డి కూడా ఈ విషయంపై మాట్లాడకపోవడంతో వారి మధ్య ఏం చర్చకు వచ్చిందన్న అంశం ఉత్కంఠ రేపుతోంది.

# ముమ్మర దర్యాప్తు

>> నవాజ్‌బాషా, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి, సర్పంచ్ భర్త అక్కులప్ప, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఇళ్లల్లో సోదాలు నిర్వహించి కీలకమైన డాక్యుమెంట్లనుకూడా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈకేసులో క్లూ లభిస్తే వైఎస్సార్సీ నేతలకు ఉచ్చు బిగిస్తుందని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలోనే మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాదం సంచలనం రేపింది. స్వయాన సిఎం చంద్రబాబునాయుడు స్పందించి ఈ ఘటనపై నిగ్గు తేల్చాలని ఆదేశాలు జారీ చేశారు. తప్పు చేసినవారు ఎంతటివారైనా ఉపేక్షించవద్దంటూ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. భూ బాధితులు కూడా సబ్‌కలెక్టరేట్‌లోని అధికారులకు ఫిర్యాదులు చేసుకోవడం జరుగుతోంది. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కూడా భూ బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరవర్గంపై ఆరోపణలు ఎక్కువుగా వస్తు న్నాయి. త్వరలోనే ఈ ఘటనకు సంబంధించిన కీలకమైన వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. సస్పెండ్‌కు గురైన ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్‌న కూడా అరెస్టు చేయనున్నట్లు తెలిసింది. సబ్‌కలెక్టరేట్ అగ్ని ఘటనకు సంబంధించి కర్నూల్ రేయింజ్ డిఐజి కొయాప్రవీణ్, జిల్లా ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడులు విచ్చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# హెచ్‌ఆర్‌ఎ పెంపు

>> డిమాండ్ చేస్తున్నారు. అయితే 12వ పీఆర్సీ సిఫారసులు ఇంకా రానందున 2025 జూన్ వరకు ఈ హెచ్‌ఆర్‌ఎ అమలు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో అమరావతి రాజధాని ప్రాంతంలో నివాశితముంటున్న సచివాలయ ఉద్యోగులకు మంచి ఊరట లభిస్తుంది.

# ఇక రాజముద్ర

>> చాలా తక్కువ ధరలకు కొట్టేసారు.ఇళ్లస్థలాల్లో భారీ దోపిడికి పాల్పడ్డారు.ఈ స్థలాల కోసం అధికార పార్టీ నేతలు తక్కువ ధరలకు స్థలాలు కొని అధిక ధరలకు విక్రయించారు.ఈ వ్యవహారాలపై అధికారులకు అవగాహనలేదని ఎలా అనుకోవాలన్నారు. రెవెన్యూ శాఖలో చోటు చేసుకున్న అవినీతి అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసామన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసామన్నారు. రెవెన్యూశాఖలో అనేక అవకతవకలున్నాయి, ఇవ్వన్ని మన దృష్టిలోకి రావాల్సి ఉందన్నారు. ఇంకా లోతుగానే అధ్యయనం చేయండి.గత ప్రభుత్వ పెద్దలు,వారికి సహకరించిన అధికారులు తదితరంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వండి ,రెవెన్యూ శాఖను కచ్చితంగా ప్రక్షాలన చెద్దామని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు,ఇప్పటికే ఈ శాఖ గురించి విడుదల చేసిన శ్వేత పత్రం ప్రజల్లోకి వెళ్లాలన్నారు.ల్యాండ్ గ్రాబింగ్ అరికట్టేలా కొత్త చట్టాలు తీసుకుని రావాల్సిన అవసరం ఉంది, ఎటువంటి కొత్త చట్టాలు తేవాలని అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశంలో చర్చించారు. గత అయిదేళ్లలో రెవెన్యూ శాఖలో తెచ్చిన చట్టాలపై అధికారులతో చర్చించారు. పెరిగిన భూవివాదాల నేపథ్యంలో ప్రజలకు సమస్యలకు పరిష్కారం కోసం తీసుకుని రావాల్సిన చర్యలపై చర్చించారు.ల్యాండ్ గ్రాబింగ్ అరికట్టేందుకు కొత్త చట్టాలు తీసుకుని రావాల్సిన అవసరం ఉందా,ఎటువంటి చట్టాలు తీసుకుని రావాలనే దిశలో అధికారులు ఆలోచన చేయాలన్నారు. అసైన్డ్ భూముల సమస్యలపైనా రెవెన్యూ శాఖ అధ్యయనం చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయంలో భారీగా భూపందేరాలు చేసారు.ప్రైవేటు వ్యక్తులకు భూములు దోచిపెట్టారన్నారు. దోచిపెట్టిన భూముల్ని వెనక్కి తీసుకోవడంపై అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.జగన్ పేరిట 77 లక్షల సరిహద్దు రాళ్ళు ఏర్పాటు చేసారు.జగన్ పేరిట 77లక్షల సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేసారు. వాటిని తొలగించేందుకు రూ.15కోట్లు ఖర్చవుతుంది. క్యూఆర్‌కోడ్‌తో కొత్త పాస్ పుస్తకాలు తయారీ జరుగుతుందన్నారు.జగన్ ప్రభుత్వ కాలంలో ప్రజల పాస్ పుస్తకాలపై తన బొమ్మల కోసం రూ.15కోట్లు వృధా చేసారు.జగన్ బొమ్మ ఉన్న 77లక్షల గ్రానెట్ రాళ్ళను ఏమీ చేయాలనే అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు.ఆ రాళ్ళపై బొమ్మలు చేరపడానికి మరో 15కోట్లు ఖర్చు అవుతుందని తాత్కాలికంగా అంచనా వేసినట్లు తెలిపారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్.రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

**ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు**

పేదల ఇళ్ల పథకానికి ఒక్క రూపాయి సొంతంగా కేటాయించకుండా ఐదేళ్లపాటు కాలం గడిపిన గత ప్రభుత్వ నిర్వాకంతో కేంద్రం అప్రమత్తమైందని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఎన్నికల ముందు కేంద్రంతమ ప్రతినిధుల బృందాన్ని రాష్ట్రానికి పంపించింది. వైకాపా ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ఇక్కడ ఇళ్ల నిర్మాణాల్లో జరిగిన జాప్యం, వాటిపై జగన్ బొమ్మలు వేయడం పై నివేదిక తెప్పించుకుంది. దీంతో 2024-25 నుంచి అమలు చేయనున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను సవరించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటి నిధుల్ని కేటాయించాల్సిందేనని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు పథకానికి సంబంధించిన డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్‌ను ఎన్నికల ముందే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ పంపింది. కేంద్రం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం చూస్తే...ఈ పథకం కింద కొత్తగా ఎంపిక చేసే లబ్ధిదారులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు అందనుంది. ఇందులో కేంద్రం తన వాటాగా రూ.2.50 లక్షలు అందించనుంది. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా కచ్చితంగా మరో రూ.1.50 లక్షలు ఇవ్వాలని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా పీఎంఏవై -2.0 పథకం కింద ప్రధాని మోదీ 3 కోట్ల ఇళ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఇటీవల ప్రకటించారు. ఇందులో పట్టణ ప్రాంతాల్లోని పేదలకు కోటిఇళ్లు నిర్మిస్తారు. రాష్ట్రంలో పట్టణాభివృద్ధి సంస్థల్లోని పేదలకూ ఈ పథకం వర్తించనుంది. ఆంధ్రప్రదేశ్‌లో 23 పట్టణాభివృద్ధి సంస్థలున్నాయి. ఇక్కడి పేదలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలతో పాటు ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు అందనుందని వివరించారు.

**ఏవియేషన్ కార్పొరేషన్‌లో అక్రమాలపై సిఎం ఆరా**

గత ప్రభుత్వంలో వివిధ శాఖల్లో అవినీతి జరిగిందని సిఎం చంద్రబాబు ఆరోపించారు.జరిగిన అవకతవకలుపై సవివరంగా వరుసగా శ్వేతపత్రాలు విడుదల చేస్తూవచ్చారు. గత ప్రభుత్వంలో ఏవియేషన్ కార్పొరేషన్ అక్రమాలపై ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. 2019-14 మధ్య కాలంలో ఏవియేషన్ కార్పొరేషన్ లావాదేవీలపై ఆరా తీస్తోంది. అప్పటి ఏవియేషన్ కార్పొరేషన్ ఎండీ భరత్ రెడ్డి అక్రమాలపై త్వరలో విజిలెన్స్ విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది. ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్ అప్పటి ఎండీ భరత్ రెడ్డి కేంద్రంగా అక్రమాలు జరిగాయని ప్రభుత్వానికి కీలక సమాచారం అందిందట..దీంతో మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశీ పర్యటనలు నిబంధనలకు విరుద్ధంగా జరిగిన కార్పొరేషన్ వ్యవహారాలపై దృష్టి సారించిందట కూమటి ప్రభుత్వం తప్పుడు సమాచారంతో నిబంధనలకు విరుద్ధంగా నిధులను డ్రా చేసినట్టు వెల్లడిఅయినట్టుగా తెలుస్తోంది. ఏడాదికి రూ.3 కోట్లు చొప్పున కర్నూలు ఎయిర్ పోర్టు మెయిన్టెన్సు కాంట్రాక్టును భరత్ రెడ్డి తన కుటుంబ సభ్యులకు కట్టబెట్టారని అభియోగాలు ఉన్నాయి. భరత్ రెడ్డి కేంద్రంగానే ప్రోటోకాల్ డిపార్ట్‌మెంట్‌లో కూడా భారీగా అక్రమాలు జరిగాయని భావిస్తోంది ప్రభుత్వం.



గంగమ్మకు వాయనం ఇస్తున్న అధికారులు

# పోటెత్తిన వరద

>> ప్రక్రియ కొనసాగించారు. శ్రీశైలం జలాశయానికి వచ్చిచేరుతున్న వరద నీటిని జలశయం ఇంజనీర్లు అంచనవేస్తు డ్యాం గరిష్ట స్థాయి మట్టంకు చేరువలో ఉండగానే జలశయం ఉన్నాతాధికారులు క్రెస్ట్‌గేట్లను తేరచి దిగువ నాగార్జునసాగర్‌కు నీటిని విడుదల చేసే ప్రక్రియ చేప్పట్టారు.క్రెస్ట్‌గేట్లను తెరచే ముందు డ్యాంలో ముందస్తుగా దిగువ ప్రాంతాంలో ఉన్న మత్యకారులను అప్రమత్తం చేసేందుకు సైరన్‌లో మొగించారు జలశయం ఇంజనీర్లు. తదుపరి జలాశయం ఇంజనీర్లు డ్యాం వద్దకు చేరుకోని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం జలశయం పైకి ఎక్కి గంగమ్మ తల్లికి వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి హారతులు ఇచ్చారు.తదనంతరం కృష్ణమ్మకు పూలు,సారె,రవిక,కుంకుమ,పసుపు,గాజులు,తదితర వంటివి వాయనం అందించారు.తదుపరి జలాశయం ఛీఫ్ ఇంజనీరు ఖాధర్‌బాషా,ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి, ఇఇ మొహన్‌దాస్ తదితరులు డ్యాం రెడియల్ క్రెస్ట్‌గేట్లను 6,7,8,నెంబర్ కలిగిన క్రెస్ట్‌గేట్లను బటన్ నోక్కి ప్రారంభించారు.ఈ నేపథ్యంలోనే ఒక్కోక్కగేటు 10 అడుగుల ఎత్తు మేరకు మూడింటిని తేరచి 76,056 క్యూస్యేక్కుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేసారు.ఈ నేపథ్యాంలోనే శ్రీశైలం డ్యాం నుండి ఎగిసిపడుతున్న కృష్ణమ్మ బిరబిరా తిరుగుతూ నాగార్జున సాగర్‌కు తరలిపోతుంది.కాగా జాలువారుతున్న శ్రీశైలం జలశయం అందాలను చూసేందుకు యాత్రికులు రద్దిని తలపిస్తుంది.ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 3,08,464 క్యూసేక్కుల నీరు,విద్యుత్ ఉత్పత్తి ద్వారా 18,267 క్యూసేక్కుల నీరు,సుంకేసుల నుండి 1,40,478 క్యూసేక్కుల నీరు మొత్తం 4,67,210 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చిచేరుతుంది. కాగా శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా నమోదు అయింది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ సోమవారం సాయంత్రం 4 గంటల సమయానికి నీటిమట్టం 878.90 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 182.6050 టియంసిలుగా నమోదు అయింది.

అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమగట్టు జలవిద్యుత్ కే ంద్రంలో టి.జి.జేన్-కో అధికారులు విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తూ అనంతరం దిగువకు 35,315 క్యూస్యేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 27,823 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. వరద నీటి ప్రవాహ వేగం పెరిగితే జలశయం ఇంజనీర్లు గేట్ల సంఖ్య పెంచే అవకాశం ఉంది.

# అర్హులైన పేదలకు 2029కల్లా ఇళ్లు

>> మధ్యతరగతి,దిగువ మధ్యతరగతి వర్గాలకు సరసమైన ధరలకు ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఇకపై కొత్త లబ్దిదారులకు గ్రామాల్లో 3సెంట్లు,పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష జరిగిందన్నారు.

హైదారాబాద్‌లోని సంజీవరెడ్డి నగర్,కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు తరహాల్లో కేంద్ర పథకాల ఆసరాతో నిర్దేశిత వర్గాలతో పాటు పాత్రికేయులకు ఇళ్లు సరసమై ధరలకు నిర్మించి ఇస్తామన్నారు.అందుకు తగినట్లుగా త్వరలోనే సర్వే నిర్వహించి సరసమైన ధరలకు ఇళ్లను నిర్మించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారన్నారు.పోలవరం ఆర్‌అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహ నిర్మాణానికి అప్పగించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూల రీతిలో స్పందించారన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 29/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 918972
2nd Prize Rs.7000/- 69202
3rd Prize Rs.3500/-
00743 16314 17605 23345 39780
44257 46685 78770 83544 90883
4th Prize Rs.200/-
0085 1258 1987 4054 5789
6319 8468 8671 9522 9971
5th Prize Rs.100/-
1697 3768 4335 5364 6017
6887 7082 7570 7759 9305
6th Prize Rs.50/-
0021 1906 3664 5718 6976 8719
0282 1937 3902 5737 7268 8933
0349 1970 4009 5830 7280 9089
0469 2167 4074 5857 7381 9184
0501 2330 4080 5961 7397 9265
0569 2364 4150 5992 7453 9369
0701 2426 4854 6102 7479 9388
0770 2512 4972 6124 7811 9428
1013 3090 5023 6154 7962 9455
1189 3212 5123 6229 8079 9470
1260 3269 5164 6243 8148 9545
1310 3461 5278 6282 8346 9706
1507 3520 5315 6297 8504 9804
1584 3536 5351 6322 8531 9830
1739 3579 5439 6531 8629 9837
1783 3606 5507 6716 8661
1839 3614 5632 6719 8691

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 813091
2nd Prize Rs.7000/- 46740
3rd Prize Rs.3500/-
07261 24426 40584 45964 50888
62095 66057 87758 89651 90633
4th Prize Rs.200/-
0176 2121 2895 3160 3470
3660 3861 4710 6340 9431
5th Prize Rs.100/-
3478 3805 4279 5548 5934
6070 6285 6839 8917 8995
6th Prize Rs.50/-
0055 2090 3962 5747 7389 8884
0152 2115 4091 5760 7578 8899
0228 2169 4101 5763 7730 8942
0253 2248 4294 6038 7735 8967
0285 2366 4359 6123 7736 9141
0302 2435 4620 6281 7779 9157
0424 2623 4839 6287 7841 9186
0631 2635 4884 6376 7882 9200
0777 2779 4910 6606 7911 9387
0868 2904 5098 6627 7936 9415
0928 3015 5142 6666 8119 9540
0945 3179 5252 6746 8373 9580
1177 3452 5418 6755 8405 9603
1333 3464 5464 6777 8412 9696
1384 3494 5532 7201 8466 9719
2036 3767 5608 7293 8674
2067 3845 5701 7377 8714

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 398794
2nd Prize Rs.7000/- 34450
3rd Prize Rs.3500/-
20991 28309 32006 36940 44025
50493 71958 88939 91173 95722
4th Prize Rs.200/-
0322 1247 2470 2572 4070
4958 5818 6049 7844 9654
5th Prize Rs.100/-
1925 2394 3845 4630 6036
6440 7003 7703 7890 8247
6th Prize Rs.50/-
0030 1381 3746 5536 7727 9024
0062 1503 3801 5613 7805 9062
0086 1731 3879 5685 7818 9154
0152 1756 3916 5753 8044 9157
0426 1873 3921 5755 8093 9231
0503 1923 3977 5945 8113 9246
0694 1961 4051 6191 8168 9305
0734 1991 4257 6304 8257 9331
0738 2111 4427 6356 8265 9439
0860 2408 4581 6410 8282 9543
0868 2434 4835 6475 8289 9591
0904 2515 4841 6703 8391 9635
1130 2724 4947 6705 8405 9782
1160 2786 5017 6714 8440 9899
1309 2909 5113 6988 8448 9989
1316 3044 5298 7151 8926
1343 3219 5493 7331 8940

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 983822
2nd Prize Rs.7000/- 46227
3rd Prize Rs.3500/-
02783 04471 13754 14184 17550
18387 22913 67885 70912 82562
4th Prize Rs.200/-
1170 1376 2492 2787 5494
6741 6846 7338 9545 9727
5th Prize Rs.100/-
0882 3603 4695 5211 8031
8207 8707 9020 9125 9788
6th Prize Rs.50/-
0032 1782 3419 5115 6957 8539
0054 1786 3498 5337 7144 8948
0178 1991 3602 5785 7183 9044
0257 2181 3709 5815 7237 9140
0287 2244 3716 5857 7387 9197
0604 2430 3756 5942 7404 9311
0766 2459 3796 6096 7636 9384
0784 2564 3951 6104 7719 9515
0806 2652 4171 6110 7740 9530
0826 2677 4175 6281 7799 9626
0874 2797 4573 6313 7879 9686
1068 2802 4616 6347 8057 9797
1122 2836 4723 6393 8106 9845
1357 3168 4755 6522 8112 9886
1470 3306 4898 6551 8267 9960
1753 3315 4900 6722 8436
1769 3360 5078 6948 8517

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 329325
2nd Prize Rs.7000/- 91747
3rd Prize Rs.3500/-
11863 31777 39235 39360 39539
58918 62442 74672 82842 88291
4th Prize Rs.200/-
0371 0497 0649 1926 6805
7413 8582 8691 8922 9898
5th Prize Rs.100/-
0013 0229 1193 2244 3858
4607 5143 5543 6289 6664

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 437841
2nd Prize Rs.7000/- 79259
3rd Prize Rs.3500/-
00939 09308 27412 40835 41702
43102 61749 62160 88121 94639
4th Prize Rs.200/-
0326 1163 1278 3658 4176
4201 4933 5414 8377 8657
5th Prize Rs.100/-
0268 0404 0892 1939 2386
2824 4048 5120 6150 7274

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/07/2024
M.R.P. ₹.2/-

6th Prize Rs.50/-
0175 1485 3499 5824 7435 8782
0231 1505 3675 6005 7442 8838
0352 1631 3778 6055 7464 8989
0368 1730 3883 6099 7483 9018
0643 1782 4008 6185 7527 9035
0679 1892 4570 6551 7721 9109
0700 1925 4777 6563 7969 9242
0709 2222 4785 6626 8117 9452
0777 2329 4790 6655 8124 9466
0836 2388 4810 6692 8298 9531
1104 3118 4962 6723 8465 9643
1136 3132 5008 6881 8568 9892
1279 3228 5130 6948 8569 9902
1325 3241 5136 7040 8573 9930
1361 3292 5295 7225 8694 9956
1363 3348 5472 7254 8716
1371 3497 5587 7296 8780

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 168250
2nd Prize Rs.7000/- 56843
3rd Prize Rs.3500/-
18759 26122 40841 43822 48772
73079 77178 82139 88633 88848
4th Prize Rs.200/-
0690 0814 2502 3029 4917
5052 7220 7615 8492 9386
5th Prize Rs.100/-
0515 1146 2517 2639 4383
6470 7128 7538 7893 9115
6th Prize Rs.50/-
0060 1940 3665 5018 6740 7891
0110 2248 3687 5166 6806 7917
0203 2249 3704 5221 6894 8093
0287 2297 3718 5237 6966 8460
0466 2463 3866 5373 6976 8516
0478 2533 4072 5461 7040 8551
0572 2593 4167 5671 7045 8655
0577 2983 4282 5693 7058 8946
0613 2992 4408 5734 7134 9004
0698 3198 4441 5783 7177 9018
0754 3281 4515 5898 7217 9381
0786 3291 4687 5941 7323 9508
0852 3306 4751 6026 7479 9518
1137 3408 4777 6127 7566 9630
1607 3451 4820 6154 7581 9702
1734 3490 4827 6323 7797
1930 3505 4885 6564 7845

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 843881
2nd Prize Rs.7000/- 98494
3rd Prize Rs.3500/-
19439 19559 32865 43406 54550
65677 76277 76797 87267 98376
4th Prize Rs.200/-
0182 1032 1321 1403 2830
4099 6852 8418 9192 9506
5th Prize Rs.100/-
0101 1123 2745 3559 5072
6347 6361 7461 8077 8452
6th Prize Rs.50/-
0111 1892 3081 4653 6714 8389
0334 2023 3129 4798 6754 8408
0429 2078 3133 4931 6912 8542
0461 2141 3457 5175 6924 8647
0513 2295 3646 5360 6926 8744
0679 2367 3772 5431 6927 8749
0765 2444 3842 5450 6949 8866
1006 2487 3969 5638 7013 8879
1145 2546 4005 5818 7172 8972
1295 2692 4059 5836 7214 9190
1360 2697 4119 6092 7320 9221
1372 2814 4179 6118 7518 9250
1393 2827 4335 6180 7682 9276
1408 2957 4358 6196 7726 9755
1428 2975 4391 6306 7866 9775
1657 3020 4414 6648 7876
1828 3058 4446 6692 8206

6th Prize Rs.50/-
0067 1935 3138 4858 6817 8197
0215 2021 3470 4867 6880 8251
0330 2066 3728 4962 6897 8427
0365 2204 3831 5011 7072 8436
0425 2223 3962 5150 7188 8506
0449 2241 3965 5155 7361 8516
0479 2292 4093 5323 7408 8675
0526 2316 4110 5498 7503 8828
0542 2393 4331 5701 7679 8940
1006 2401 4407 6013 7699 9275
1007 2403 4418 6045 7885 9366
1083 2446 4501 6191 7963 9560
1170 2571 4571 6214 8030 9628
1340 2740 4661 6319 8053 9708
1524 2750 4700 6403 8084 9768
1529 2804 4732 6406 8106
1624 2918 4765 6464 8181

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 247913
2nd Prize Rs.7000/- 37257
3rd Prize Rs.3500/-
19118 19850 39973 45443 50124
71089 86331 91436 93393 98695
4th Prize Rs.200/-
1539 2610 3046 3143 5159
5272 5856 6099 8922 9972
5th Prize Rs.100/-
0593 0724 0841 1045 1281
4213 5016 6406 7180 9313
6th Prize Rs.50/-
0037 2180 3522 5289 7395 8375
0047 2286 3635 5322 7470 8534
0213 2330 3636 5749 7483 8649
0230 2386 3666 5762 7501 8907
0535 2788 3738 5967 7525 8940
0699 2988 3821 5994 7558 8941
0781 3029 3851 6132 7825 9149
0801 3100 4049 6189 7858 9179
0803 3110 4055 6236 7902 9270
0873 3121 4267 6426 7946 9308
1012 3150 4367 6572 7953 9627
1161 3155 4600 6586 7964 9634
1269 3225 4606 6670 8049 9728
1537 3310 4782 6838 8131 9859
1738 3442 4895 6858 8156 9994
1914 3456 4942 7024 8204
2047 3460 5231 7269 8340

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 218496
2nd Prize Rs.7000/- 64235
3rd Prize Rs.3500/-
18361 29407 29848 53448 53966
75659 86326 86588 86812 97974
4th Prize Rs.200/-
2773 3205 3745 4594 4695
7364 7605 7639 8010 9356
5th Prize Rs.100/-
2339 3407 3942 4961 5540
6184 6775 7343 8339 9612
6th Prize Rs.50/-
0022 1572 3332 5435 6695 8296
0495 1749 3533 5832 6776 8305
0532 1795 3673 5918 6906 8521
0631 2169 3683 5947 7012 8701
0636 2219 3747 5948 7013 8805
0684 2221 3983 6058 7062 9061
0755 2323 4126 6071 7071 9187
0791 2500 4147 6192 7136 9189
1062 2504 4592 6223 7221 9434
1293 2594 4707 6263 7258 9450
1328 2612 4766 6339 7390 9570
1342 2694 4780 6438 7394 9697
1384 2885 5106 6525 7693 9843
1409 3130 5226 6589 7694 9863
1461 3215 5309 6621 7861 9973
1500 3233 5391 6646 8005
1529 3272 5434 6647 8111


# వైద్య రంగానికి పెద్ద పీట

>> 560 బెడ్లు మాత్రమే ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, ప్రతిరోజు ఓపి 2వేలు నుంచి 3వేల వరకు రావడం ఇన్ పేషంట్లు కనీసం 1500 ఉండడం దీని కారణంగా ఫంక్షనల్ బెడ్స్ 1100 చేసి సేవలందించే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులు ఉన్నప్పటికీ సరైన సిబ్బంది లేకపోవడం బెడ్లు లేకపోవడం, మౌలిక సదుపాయాల కల్పన లేకపోవడం అయినప్పటికీ నాణ్యమైన సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. అదే పరిస్థితుల్లో వస్తున్న పేషంట్లకు ఇబ్బందులు కలగడం వాస్తవమే 2019లో మెటర్నటీ చైల్డ్ హెల్త్ బ్లాక్ మంజూరు కాబడింది. దీని కోసం 300 కోట్లు మంజూరు కావడం జరిగింది కానీ ఈ నాటికి పునాదులు కూడా వేయలేని పరిస్థితిలో గత ప్రభుత్వం పేదల ఆరోగ్యం గురించి మాత్రం చిత్తశుద్ధితో పని చేసిందో గమనించాలన్నారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో ఎంసిహెచ్, సర్జికల్ బ్లాక్‌లను 2020లో మంజూరు చేయడం జరిగింది. వీటి పనులు మొదలుపెట్టి నాలుగు సంవత్సరాలు దాటినా ఇవి బేస్‌మెంట్ దశలోనే ఉన్నాయి. ఇవి పూర్తి అయి ఉంటే 1500 బెడ్లు పూర్తి అందుబాటులో ఉండేవి. దీని వల్ల రోగులకు ఇబ్బంది కలగకుండా ఉండేవి గత ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేసి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. ఇంకా చాలా విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా చిరునవ్వుతో వాళ్ల ఇబ్బందులను తెలుసుకొని వారికి కావాల్సిన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ ఆసుపత్రిలో మిల్క్ బ్యాంక్,పార్కింగ్, అటెండెన్స్ వస్తే నిల్చోవడానికి, మెడికల్ కాలేజీ ప్లే గ్రౌండ్ లేవని ఇలాంటి పరిస్థితుల్లో నిర్వహణ బాగుందని తెలిపారు. ఒక పాత్రికేయ మిత్రుడు సూపర్ స్పెషాలిటీ సేవలు ఏ రకంగా అందిస్తున్నారు, అనంతపురం ఆసుపత్రిలో అని అడగగా కరీంనగర్, జగిత్యాల నుంచి వచ్చిన పేషెంట్ 10 లక్షలు ఖరీదు చేసే న్యూరో సర్జన్ ఈ ఆసుపత్రిలో చేయడం జరిగిందని, పేషంటు సంతోషం వ్యక్తం చేయడం వీడియో తీసుకొని వచ్చామని పాత్రికేయ మిత్రుడు వీడియో చూపటం చాలా సంతోషం కలిగించిందని, ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులను నాకు సంతోషం కలిగించిందని తెలిపారు. ఇప్పుడు వైద్యానికి కేంద్ర, రాష్ట్ర ఎన్డీయే కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోందన్నారు. ఆయుష్మాన్ భారత్ పేరుతో అతిపెద్ద ఇన్సురెన్స్ స్కీంను పేరుతో 55 కోట్ల మంది ఉచిత వైద్యం అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని తెలిపారు. ఈ విషయమై ముఖ్య మంత్రి సమీక్ష కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా అనంతపురం శాసన సభ్యులు దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పలు సమస్యలు ఉన్నాయని, తమకు ఒకసారి పర్యటించాలని విజ్ఞప్తి చేయగా దీనిలో భాగంగా మంత్రి ఈ పర్యటనకు రావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలోని శిశు సంజీవిని ప్రత్యేక నవజాత చికిత్స కేంద్రం, ఆర్థో వార్డు, స్టోర్ అండ్ రికార్డ్స్ రూమ్ పరిశీలించి ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, మందులు ఎలా అందుతున్నాయని రోగులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరాఉవ, డిఎంహెచ్ఓ ఈబి.దేవి, ప్రభుత్వమెడికల్‌కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యారావు, ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడి డా.రవికుమార్, పలువురు డాక్టర్లు,నర్సులు, పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారిడార్

>> సంరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను కార్యదక్షత్తో చేయాలన్నారు. శ్రీశైలం జలాశయం, సాగర్ మధ్య ఉన్న అభయారణ్యంలో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు.అవసరమైతే ప్రత్యేక అధికారులను నియమించుకోవాలన్నారు.పులులను వేటాడేందుకు ప్రయత్నించే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. పులులు అడవులు దాటి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఒక వేళ అవి బయటకు వస్తే జనంపైకి రాకుండా ముందుగానే చర్యలుండాలన్నారు.ప్రత్యేక దృష్టిపెడితే అడవులనుంచి తప్పించుకుని వచ్చే పులులను గుర్తించి పట్టుకోవచ్చునన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన తీసిన పులుల ఫోటోలను పవన్ కల్యాణ్ తిలకించారు. ఎమ్మెల్యే అభిరుచిని పవన్ కొనియాడారు.ఒక్కో ఫోటో తీయడానికి ఎన్ని రోజులు పట్టింది,ఎలా తీశారు అనే అంశాలను బేబీ నాయనను అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంలో పులులతో పాటు ఇతర వన్య ప్రాణులను మనం కాపాడుకోవాలన్నారు.అడవుల నరికివేతకు పాల్పడే వారిపైన చర్యలు ఉండాలన్నారు.బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పవన్ కల్యాణ్ చూసారు.ఈ ప్రదర్శనను అందరికి అందుబాటులోకి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.భారతీయ సంస్కృతిలో ప్రతి ప్రాణి వసుదైక కుటుంబంలోకే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతిని పరిరక్షించడానికి అధికారులు,ఉద్యోగులు చేస్తున్న కృషిని అభినందిస్తూ పవన్ రస్కిన్ బాండ్ రాసిన కవితకు తెలుగు అనువాదాన్ని చదివి విన్పించారు. పిసిసిఎఫ్‌ఎఫ్‌కు చిరంజీవికి పవన్ "సీక్రెట్ నెట్వర్క్ ఆఫ్‌నేచర్" పుస్తకాన్ని బహుకరిం చారు. అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, ఇతర ఉన్నతాధికారులు ఎకె నాయక్, ఖజూరియా, సుమన్, రేవతి, రాహుల్ పాండే, శాంతి ప్రియ పాండే, శరవణన్ పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 30-07-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
దశమి సా.4.45
కృత్తిక ఉ.10.22
వర్జ్యం రా.2.15-3.51
దు.ఉ.8.29-9.21, రా.12.00-12.52
శుభసమయం : ఉ.9.36-9.58,
సా.5.18-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబంలో ఏర్పడిన చికాకులు పరిష్కరించుకొంటారు. దూరప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులతో పరిచయాలు.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**సింహం:** ఇంటా బయటా అనుకూలం. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య :** ఉద్యోగాలలో ఆటుపోట్లు ఎదురైన అధిగమిస్తారు. క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**తుల :** కొత్తమిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుండును.

**ధనుస్సు:** రుణవత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**మకరం:** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంతానం నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. పనులలో జాప్యం జరిగినా చివరకి పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## అక్టోబర్ 4నుండి 12వరకు

# తిరుమలేశుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవమ్ మాత్రమే జరగనుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల పేరుతో తొమ్మిదిరోజులు నిర్వహించే ఈ ఉత్సవాలు అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగవైభవంగా చేపట్టనున్నారు. సాధారణంగా అధికమాసం వస్తే రెండు దఫాలు (సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్‌మాసంలో, నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ మాసంలో)నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడాది ఒకేబ్రహ్మోత్సవమ్ జరుగుతుంది. అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాల కార్యాచరణను టిటిడి ఖరారుచేసింది. భగవంతుని వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు రూపొందించనున్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత



అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ప్రణాళికలు రూపొందించనున్నారు.

పెద్దసంఖ్యలో భక్తులు తొమ్మిదిరోజుల ఉత్సవాలకు విచ్చేస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దు చేస్తారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శన సమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దు ఉంటుంది. నవరాత్రి బహ్మోత్సవాలకు తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 3వతేదీ సాయంత్రం అంకురార్పణం, 4న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి.

**తొమ్మిదిరోజులపాటు జరగనున్న వాహనసేవల వివరాలను కూడా టిటిడి సిద్ధం చేసింది.** అక్టోబర్ 4వతేదీశుక్రవారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనంతొ మొదలయ్యే స్వామి వారి వాహనసేవలు వరుసగా ఉదయం,రాత్రి కన్నులపండువగా జరుగుతాయి. రెండవరోజు అక్టోబర్ 5వతేదీ శనివారం ఉద యం చిన్నశేష వాహనం,రాత్రి హంసవాహనం,6న ఆదివారం ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపుపందిరివాహనం, 7వతేదీ సోమవారం ఉదయం కల్పవృక్షవా హనం,రాత్రి సర్వ భూపాలవాహనం,8న ఐదవరోజు మంగళవారం ఉదయం మోహనీ అవతారం,రాత్రి గరుడవా హనం, 9వ తేదీ బుధవారంఉదయం హనుమంతవాహనం, సాయంత్రంస్వర్ణరథం, రాత్రిగజవాహనం, 10వ తేదీ గురువారం ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రికి చంద్రప్రభ వాహనం,11న శుక్రవారం ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, చివరగా తొమ్మిదవరోజు శనివారం ఉదయం పల్లకీ ఉత్సవం, చక్రస్నానం, రాత్రికి ధ్వజావరోహణంతో పరిసమాప్తమవుతాయి.

## ఖజానా ఖాళీ చేసిన గత ప్రభుత్వం: మంత్రి నారాయణ



**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేదలు అనేక అవస్థలు పడ్డారని మంత్రి పి.నారాయణ వ్యాఖ్యానించారు. రాజధాని గ్రామాల్లోని టిడ్కో ఇళ్లను మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మా హయాంలో నాణ్యమైన సామగ్రితో టిడ్కో ఇళ్లను కట్టాం. టిడ్కో ఇళ్ల వద్ద అనేక వసతులను ఏర్పాటు చేయాలని ప్రణాళికలను రచించాం. మా ప్రభుత్వ హయాంలో 5 లక్షల ఇళ్లకు అనుమతి ఇచ్చాం. 4.45 లక్షల ఇళ్ల నిర్మాణానికి టెండర్లు పిలిచాం. 2019 నాటికి 77,371 ఇళ్ల నిర్మాణం దాదాపు పూర్తి చేశాం. వైకాపా వచ్చాక టిడ్కో ఇళ్ల సంఖ్యను 2.62 లక్షలకు కుదించి అంతా పక్కన పెట్టేసింది. టిడ్కో ఇళ్ల వద్ద రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వసతిని మరో మూడు నెలల్లో కల్పిస్తాం. వైకాపా నేతలు మొత్తం ఖజానాను ఖాళీ చేసి వెళ్లారు. ఏది చేయాలన్నా ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉంది. రాజధాని రైతులకు త్వర లోనే కౌలు మొత్తం విడుదల చేస్తాం. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను ఇబ్బంది పెట్టవద్దని బ్యాం కులను కోరతాం' అని నారాయణ తెలిపారు. ప్రభుత్వం టిడ్కో లబ్దిదారులకు అండగా ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులందరికి వారికి కేటాయించిన ఇళ్ళు ఇచ్చే దిశలో తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.గత ప్రభుత్వం పట్టణ ప్రాంత ప్రజలను గృహాల పేరిట తీవ్రంగా మోసగించిందన్నారు.గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిదుకుంటూ లబ్దిదారులకు తగిన న్యాయం చేస్తామన్నారు.

## 10 రోజుల్లో జనసేనకు 10లక్షల సభ్యత్వాలు

### పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో రికార్డు సాధించింది.కేవలం 10 రోజుల నిర్దిష్ట కాలవ్యవధిలో 10లక్షలకుపైగా ఆ పార్టీ సభ్యత్వాలు నమోదయ్యాయి.ఈ నెల 18 నుంచి 28వ తేది వరకు ఏపీలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక డ్రైవ్‌గా నిర్వహించింది.ఈ నెల 18న విజయవాడ భవానిపురంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ రాజకీయ విభాగం ఇన్‌చార్జ్,రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షల పార్టీ సభ్యత్వం ఉందని, అది 10లక్షలకు చేరాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు సందర్భంగా జెఎస్పీనేత,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల ఆదేశాలకు అనుగుణంగాను, పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను నాదెండ్ల పర్యవేక్షిస్తూ వచ్చారు.ఆదివారం నాటికి జనసేన కేంద్ర కార్యాలయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు జనసేన సభ్యత్వం 10లక్షలు దాటింది.ఇప్పటికే ఉన్న ఆరు లక్షల సభ్యత్వాన్ని రెన్యువల్ చేస్తూ కొత్తగా 5లక్షల మంది వరకు సభ్యులను చేర్చారు.ఎన్నికలకు ముందు పార్టీని వదిలివెళ్ళిన వారిని తిరిగి పార్టీలో చేర్చుకునే విషయంలో పార్టీ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగానే వ్యవహరించాలని జనసేన నేత స్పష్టం చేసారు.దాంతో వారిని వదిలి మిగిలిన వారిని సభ్యులుగా చేర్చుకున్నట్లు సమాచారం. సోమవారం పార్టీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను దాటిందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్రజల సమస్యలపై స్పందించే మానవత్వం జనసేన పార్టీకి ఉందని ఆయన వ్యాఖ్యానించారు.ఎన్నికలముందు కొందరు స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీ నుంచి వెళ్ళి పోయారని చెప్పారు.అటువంటి పరిస్థితుల్లో కార్యకర్తలు పార్టీకి అండగా నిలబడ్డారని తెలిపారు. నగర, పురపాలక ఎన్నికల కోసం కార్యకర్తలు సన్నద్ధం కావాలని, ఇందుకోసం అంకిత భావంతో పని చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.

## రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ విద్యాలయాలు

### అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసిన మంత్రి నారా లోకేష్

### ఆగస్టులో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలకు ఆదేశం

### కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి మంత్రి గ్రీన్ సిగ్నల్

**మంగళగిరి,జూలై 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన 2024-25 అకడమిక్ క్యాలెండర్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం విడుదల చేశారు.గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి,మంత్రి ఫోటోలు లేకుండా రాజకీయాలకు అతీతంగా స్కూల్ అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించారు.ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని,ఎలాంటి రాజకీయ జోక్యాన్ని అనుమతించబోమని స ్పష్టంచేశారు. టీచర్లు,విద్యార్థులకు ఇచ్చే శిక్షణ దీపికల్లో సైతం మంత్రి సందేశం,ఫోటోలు,పార్టీ రంగులు ఉండరాదని ఆదేశించారు.స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల పదవీకాలం జూలైతో ముగియడంతో ఆగస్టులో మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలు పూర్తిచేయాలన్నారు.పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత,మౌలిక సదుపాయాల మెరుగుదల పర్యవేక్షణ బాధ్యతను పేరెంట్స్ కమిటీలకు అప్పగించాలని సూచించారు.ప్రభుత్వ స్కూళ్ళలో టాయ్‌లెట్స్ నిర్వహణ మెరుగుపరా ్చలని,అందుకు అవసరమైన కెమికల్స్, ఉపకరణాల కొనుగోలుకు తక్షణమే టెండర్లు పిలవాలని ఆదేశించారు. సిబిఎస్ఈ స్కూళ్ళ



సోమవారం ఉండవల్లిలో 2024- 25 అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న మంత్రి లోకేష్

పనితీరుపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రి లోకేష్ త్వరలో తదుపరి రూట్ మా ్యప్ ప్రకటిస్తామని చెప్పారు. కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి లోకేష్,విధివిధానాలు ఖరారు చేయా ల్సిందిగా సూచించారు.సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు,రాష్ట్ర సమగ్రశిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పులులు వద్దు.. స్థలాలు కావాలి..

### సిఎం చంద్రబాబుకు కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ బహిరంగ లేఖ

**తిరుపతి హెల్త్, జులై 29, ప్రభాతవార్త:** పులులు వద్దు స్థలాలు కావాలని సిఎం చంద్రబాబుకు కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ బహిరంగ లేఖ రాసారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తిరుపతి ఒకప్పుడు 50 వేల జనాభా, నేడు 5 లక్షలకు పెరిగింది. నిరుపేదలు, టిడిపి ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, వర్కింగ్ జర్నలిస్టులు, పోలీసులు, 7 యూనివర్శిటీలో పనిచేసే అధ్యాపకులు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. తిరుపతి జూపార్క్ 7 వేల ఎకరాల్లో ఉంది. జూ పార్క్‌ను వడమాల పేటకు మార్చి అలిపిరి సమీపంలో అందరికీ ఐదు సెంట్ల ఇంటి జాగా కేటాయించాలన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనారిటీ కార్పొరేషన్లు నిర్వీర్యం అయిపోయింది. తాళాలు వేసిన ఆఫీసులను వెంటనే తాళాలు తీసి, బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో దళిత నిరుద్యోగ యువతకు అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా లక్ష రూపాయిలు ఇస్తున్నారు. అదే విధంగా ఏపీలో అమలు చేయాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఎన్డీయే ప్రభుత్వం చంద్రబాబు చెవిలో క్లారిప్లవర్స్ పెట్టిందన్నారు. చంద్రబాబుకు ఏపీ అంటే అమరావతి, పోలవరం అని అంటున్నారు. రాష్ట్ర అప్పులపై



ఎందుకింత అబద్ధాలు చెబుతున్నారు. వైసిపి, టిడిపి నాయకులు ఒక్కొక్కరు ఒక్కో లెక్క చెపుతున్నారు. జగన్ చెప్పేదానికి, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌లు చెప్పే లెక్కలకు ఎంతో తేడా ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల లెక్కల్లో వాస్తవాలను బయట పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మదనపల్లి కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్‌ను తగల బెట్టారు. ఇది కరెక్ట్ కాదన్నారు. ఆంధ్రాలో ఒక కుటుంబం, తెలం గాణలో ఒక కుటుంబం పదేళ్ళు అధికారాన్ని అనుభవించింది వేల కోట్లు సంపాదించారు. ఈ రెండు కుటుంబాల నిర్వాకం వల్ల నేడు తెలుగు ప్రజలు కష్టాలను పడుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపి గౌడ్ శాంతి యాదవ్, తేజోవతి, వెంకటేష్ గౌడ్, రావణ్, సృజన తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన జిల్లాలకు రూ.2,100 కోట్ల గ్రాంట్ విడుదల

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వెనుకబడిన జిల్లాలకు భారీగా నిధులు కేటాయిస్తామని ఇటీవల కేంద్ర ఆర్థిక ప్రణాళికను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే సందర్భంలో పైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ ప్రకటించారు.ఆ దిశలో నిధుల కేటాయింపు అంశాన్ని స్పష్టంచేసారు.అమరావతి అభివృద్ధితో సహ ఇతరంశాలకు రూ.15వేల ఓట్లు నిధులు కేటాయించినట్లు క్లారిటీ ఇచ్చారు.ఈ క్రమంలో ఏపీలో వెనుకబడిన ఆరు జిల్లాలకు రూ.2,100 కోట్లు ఇవ్వాలని నీతి అయోగ్ ప్రతిపాదన చేసింది.జిల్లాకు రూ.300 కోట్ల చొప్పున 7 జిల్లాలకు సాయం చేసేందుకు గ్రాంటును విడుదల చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి పార్లమెంటులో ఒక ప్రశ్నకు బదులుగా వెల్లడించారు.

## గన్నవరం విమానాశ్రయం నుంచి పలు చోట్లకు విమానాలు నడపాలి

### టిడిపి ఎంపీ కేశినేని చిన్ని

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ(గన్నవరం) విమానాశ్రయం నుంచి దేశంలోని పలు చోట్లకు విమానాలు నడపాలని తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్(చిన్ని) కేంద్రానికి విజ్ఞప్తి చేసారు.కేంద్ర విమానాయన శాఖా మంత్రి కింజరపు రామ్మోహననాయుడికి చిన్ని స్వయంగా వినతి పత్రం అందజేసారు. విజయవాడ విమానాశ్రయం నుంచి వారణాసి., కోల్‌కత్తా, అహ్మదాబాద్,పుణే, బెంగుళూరుకు విమానాలు నడపాలని కోరారు.ఇండిగో సర్వే చేసిన ఈ మార్గాల్లో వెంటనే విమానాలు నడపాలని చిన్ని మంత్రిని అభ్యర్థించారు. అంతర్జాతీయ విమానాశ్రయంగా వున్న విజయవాడ డోమెస్టిక్ సర్వీసులతోపాటు మరికొన్ని విదేశాలకు నేరుగా సర్వీసులు పెంచాలని కోరారు.చిన్ని విజ్ఞప్తికి కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు సానుకూల రీతిలో స్పందించారు.

## జగ్గయ్యపేటలో సామాజిక భాగస్వామ్య దినోత్సవం


**జగ్గయ్యపేట, జూలై 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్, విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో శిక్ష సప్తాహ్ కార్యక్రమం 7వ రోజైన సోమవారం మధ్యాహ్నం సామాజిక భాగస్వామ్య దినోత్సవాన్ని పలు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జివిజె జిల్లాపరిషత్ బాలుర హైస్కూలులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థులకు భోజనాల వడ్డించటంతోపాటు వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కాగా సామాజిక భాగస్వామ్య దినోత్సవ కార్యక్రమాలను జె అన్నవరం, తిరుమలగిరి, గండ్రాయి తదితర పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.

**రెండో రైతుబజార్ ప్రారంభం:** జగ్గయ్యపేట పట్టణంలోని మిని బైపాస్ రోడ్డులో ఊర చెర్వు గట్టు ప్రాంతంలో గతంలో నిర్మించి ఖాళీగా మిగిలి పోయిన షెడ్లలో రెండో రైతు బజార్‌ను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోమవారం ప్రారంభించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టిడిపి నాయకులు, కౌన్సిలర్లు నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, సంగెపు బుజ్జిబాబు, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, నకిరికంటి వెంకట్, సామినేనిమనోహర్, వేదులాపురి సైదా, కర్ల జోజి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

## తిరుమల సమాచారం



## శ్రీవాణి భక్తులకు సులభంగా సేవలు

### టిక్కెట్ కేటాయింపునకు శాశ్వతస్థలం పరిశీలన

### టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:**శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న శ్రీవాణి ట్రస్ట్ భక్తులకు మరింత సులభంగా సేవలందించే దిశగా కార్యాచరణ సిద్దంచేస్తు న్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. రోజువారీగా వెయ్యివరకు ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి దర్శన టిక్కెట్లు జారీచేస్తుండగా 900 టిక్కెట్లు తిరుమలలోని గోకులం అతిథిగృహంలోని కౌంటర్‌లో కేటాయించి దాతలైన భక్తులు సులభంగా అందుకునేలా చూస్తున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గోకులం అతిధిగృహంలో రోజువారీగా సిఫార్సు లేఖలతో వస్తున్న భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్ల కోసం భక్తులు బారులు తీరుతున్నారు. వీరికి సౌకర్యాల కల్పన అంతంతమాత్రమే. ఈ కౌంటర్లు కొంతవరకు అసౌకర్యంగా ఉండటంతో పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలతో శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్ల జారీకి ప్రత్యేక కార్యాలయం, కౌంటర్‌లు ఏర్పాటుకు టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఈ విషయంపై టిటిడి ఇఒ జె.శ్యామలరావు దృష్టిసారించగా ప్రస్తుత నూతన అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అదే కోణంలో శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్ల కేటాయింపు కౌంటర్ శాశ్వత కార్యాలయంలో ఉండాలనే ఆలోచనతో ముందడుగు వేశారు. సోమవారం ఉదయం తిరుమలలోని గోకులం విశ్రాంతి గృహం వెనుక ఖాళీస్థలం, ఆదిశేష విశ్రాంతి గృహం సమీపంలోని టిటిడి కల్యాణమండపం ప్రాంతం, డిఎఫ్ఒ కార్యాలయం పరిశీలించారు. ఈ ప్రాంతాల్లో ఇతర సేవలకు ఇబ్బంది లేకుండా సౌకర్యవంతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో త్వరలోనే శ్రీవాణి టిక్కెట్ల జారీ కౌంటర్లు విశాలమైన, అన్ని సౌకర్యాలతో పూర్తిస్థాయిలో మార్పు జరగనుంది. తిరుమలలో ఇప్పటికే మరమ్మతులు, ఆధునీకరణ పనులు పూర్తిచేసుకున్న అన్నమయ్యభవనంలోని సమావేశం మందిరాన్ని, గదులను అదనపు ఇఒ వెంకయ్యచౌదరి పరిశీలించారు. భక్తులకు అన్ని అధునాతన సౌకర్యాలతో గదుల ఆధునీకరణ జరిగిందని తెలిపారు.


ఈ తనిఖీల్లో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ శెల్వం, రవాణా జిఎం శేషారెడ్డి, విఎస్ఒ నంద కిశోర్,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఉన్నారు.



## వీలైనంత త్వరగా భక్తులకు గోవిందుని దర్శనం

### రద్దీ సమయాల్లో క్యూలైన్ల నియంత్రణపై అదనపు ఇఒ దృష్టి

**తిరుమల,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు వీలైనంత వరకు గంటలతరబడి నిరీక్షణలేకుండా, త్వరగా స్వామి దర్శనం చేయించేందుకు ప్రణాళికలు రూపొందించే దిశగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పనితీరు మొదలుపెట్టారు. ఇప్పటికే వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌లు, అదనపు క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి నిరీక్షణ, భక్తుల ఇబ్బందులు గమనించిన అదనపు ఇఒ తిరుమలలోని వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో కంపార్టుమెంట్లు, క్యూలైన్లు, నారాయణగిరి ఉద్యానవనంలోని షెడ్లు, క్యూలైన్లను అధికారులతో కలసి తనిఖీచేశారు. క్యూలైన్లలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఎంత సమయం వేచివుంటున్నారు,ఎన్ని గంటలకు షెడ్లలోకి ప్రవేశించారు అనే వివరాలు ఆరా తీశారు.యాత్రికుల రద్దీని సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు నిర్ధేశం చేశారు. అంతేగాక క్యూలైన్లు కొంత ఇబ్బందికరంగా ఉండటాన్ని, భక్తులకు అన్నప్రసాదాలు ఇచ్చే విధానం, అత్యవసర సమయాల్లో వెలుపలకు వచ్చే విధానాన్ని గమనించారు. ఈ క్యూలైన్లలో మార్పులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.



## తిరుత్తణి సుబ్రమణ్యస్వామికి టిటిడి సారె

### సమర్పించిన టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:**తమిళనాడు తిరుత్తణిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామికి ఆడికృత్తిక పర్వదినం పురస్కరించుకుని టిటిడి సారె అందించింది. సోమవారం ఆడికృత్తిక పర్వదినం ఎంతో ప్రాశస్త్యం కావడంతో సుబ్రమణ్యస్వామికి టిటిడి ఆనవాయితీగా సారె తీసుకెళ్ళి సమర్పించడం ఆనవాయితీ. సోమవారం ఉదయం టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పారుపత్తేదార్ తులసీ ప్రసాద్,వేదపారాయణదారులతో కలసి తిరుత్తణి ఆలయంకు చేరుకున్నారు. అక్కడ సుబ్రమణ్యస్వామి ఆలయ ఛైర్మన్ శ్రీధర్, జాయింట్ కమిషనర్ అరుణాచలం,ఆలయబోర్డుసభ్యులు,అర్చకులు ఘనస్వాగతం పలికి పట్టువస్త్రాలను స్వామివారికి అలంకరించారు. 2006వ సంవత్సరం నుండి టిటిడి తిరుత్తణి సుబ్రమణ్యస్వామికి సారె అందించడం ఆచారంగా వస్తోంది. స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతోఉండాలని ఇఒ పేర్కొన్నారు.

## ఆగస్టు 1నుండి నెలరోజులు శ్రీవారి పుష్కరిణి మూసివేత

### బ్రహ్మోత్సవాలకు ముందు మరమ్మతులు

**తిరుమల,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో వేలపుణ్యతీర్థాలు కలిసే స్వామివారి పుష్కరిణిని ఆగస్టు 1వతేదీ నుండి 30వతేదీ వరకు నెలరోజుల పాటు మూసివేస్తున్నారు. ఆ నెలరోజులు భక్తులు స్నానాలాచరించేందుకు వరాహస్వామి ఆలయం సమీపంలో స్నాన కుళాయిలు ఏర్పాటుచేస్తారు. సాధారణంగా ప్రతి ఏటా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులపాటు స్వామి పుష్కరిణి మూసివేసి మరమ్మతులు చేపట్టడం పరిపాటి. ఈ ఏడాది అక్టోబర్‌లో జరగనున్న వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందుగానే తిరుమలలోని పవిత్ర పుష్కరిణిని మరమ్మతులు చేస్తారు. చివరి పదిరోజులు పుష్క



రిణిలో నీటిని నింపి పూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలోని నీటి పిహెచ్ విలువ 7ఉండేలా చేస్తారు. టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు చేపడతారు. అలాగే ఏటా మూడు సార్లు స్వామివారి చక్రత్తాళ్వార్‌కు పవిత్ర పుణ్యస్నానాలను పుష్కరిణిలో జరిపిస్తారు.

వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరుదరహాసంతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.

-జాన్ సావంత్

# కాలుష్య కాసారాలు!

కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విష వాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలపైచట్టాలు చేస్తున్నారు. మరెన్నో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యకాటుకు బలైపోతున్నవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్య పరిష్కరించడంలో పాలకులు ఇలానే జాప్యంచేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించమని కోరుతూ ఎందరో కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల అభ్యర్థనలు ఆవేదన, అరణ్యరోదనలుగా మిగిలిపోతున్నాయి. కాలుష్యనియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం దాదాపు అదుపు తప్పిపోయిందనే చెప్పొచ్చు. ఇప్పుడు ఆయా నగర పరిసర ప్రాంతాలతోపాటు గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడుదశాబ్దాల నాటికి నగరాల జనాభా మూడువందల కోట్లకుపైగా చేరుకుంటుందనిఅధికారుల అంచనాను బట్టి తెలుస్తున్నది. ప్రపంచ భూభాగంలో నగరాల వైశాల్యం కేవలం రెండు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావంచూపేస్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా స్థూలదేశీయోత్పత్తిలో అరవైశాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పక్కర్లేదు. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేయడంలో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు, నగరాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. ముఖ్యంగా భారతదేశంలో పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా దాదాపు ఇరవైఎనిమిది కోట్లు ఉంటే ఇప్పుడది నలభై కోట్లకుపైగా పెరిగిపోయింది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాను అవి అందుకోలేకపోతున్నాయి. మురికివాడల నిర్మూలనకు ఒకపక్క భారీ ఎత్తున నిధులు వెచ్చించి ప్రయత్నాలు చేస్తున్నా మరొకపక్క అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త కాలనీలు, మురికివాడలు విస్తరించిపోతున్నాయి. దేశవ్యాప్తంగా నగరాల్లో ఉన్న వేలాది చిన్ననీటి వనరులు అదృశ్యమై వాటి స్థానంలో కాలనీలు ఏర్పడ్డాయి. మురికినీరు దారిలేకుండా పోతున్నది. కాలువలు ఆక్రమణకు గురయ్యాయి. ఫలితంగా జనావాసాలు నీటిలో మునిగిపోతున్నాయి. సాక్ష్యాత్తు దేశరాజధాని ఢిల్లీలోని రాజేంద్రనగర్‌లో శనివారం రాత్రి ఐఎఎస్ స్టడి సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తడంతో సివిల్ శిక్షణ పొందుతున్న ముగ్గురు విద్యార్థులు అసువులు బాశారు. సాయంత్రం కురిసిన భారీవర్షానికి మురికికాలువల్లో నీరు పట్టక పొంగిపొర్లి సెల్లార్లో నిర్వహిస్తున్న సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ గ్రంథాలయంలోకి చొచ్చుకు వచ్చింది. గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థులను ఒక్కసారిగా నీరు చుట్టుముట్టింది. ప్రమాద సమయంలో దాదాపు పద్దెనిమిది మందికిపైగా విద్యార్థులు ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. మురికినీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో పరిస్థితి అదుపు తప్పింది. మిగిలినవారు ఎలాగో బయటపడగా ముగ్గురు మాత్రం అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. వర్షాకాలం వస్తుందంటే దేశంలో ఎన్నో నగరాలు ఎంతటి నీటి ముంపునకు గురవుతున్నాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని చెబుతున్నా యేడాదియేడాదికి ఈ నీటికష్టాలు పెరిగిపోతూనేఉన్నాయి. భారత్‌లోని ఆరు మెట్రోనగరాల్లో పర్యావరణ, గాలి, నీటినాణ్యత అటవీ విస్తీర్ణం, పచ్చదనం, వాతావరణ మార్పులు, చెత్త నిర్వహణ ప్రాతిపదికపై సర్వేనిర్వహిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. విస్తరణ, తదితర అంశాలు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడంవల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నది. ఢిల్లీ, కోల్‌కతా, ముంబాయి, చెన్నైలో వాయుకాలుష్యం తీవ్రంగా ఉండగా, తర్వాత స్థానంలో పారిశ్రామిక కాలుష్యం బెంగళూరులో పరిస్థితి మరో రకంగా ఉంది. నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడంతో రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక ఢిల్లీతోపాటు హైదరాబాద్, ముంబాయి, తదితర నగరాల్లో నీటికాలుష్యం వాయుకాలుష్యానికి తోడు కావడంతో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. వర్షపునీటికి ఏర్పాటు చేసిన పైప్‌లైన్లో మురికి నీరుతోపాటు చెత్తాచెదారం చేరుకోవడంతోపాటు వాటిని సకాలంలో ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసే విషయం విస్మరించడం వల్ల మురికినీరు వరదనీరు రెండు కలిసి జనావాసాలను ముంచేస్తున్నాయి. ప్రభుత్వాల విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా సమస్యరోజుకింత పెరిగిపోతున్నది. ముఖ్యంగా వర్షాకాలంలో దుర్గంధపూరితమైన వాసన వెదజల్లుతూ వరదనీరు, మురికినీరు కలిసి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నా కాలుష్యనియంత్రణ మండలి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ముఖ్యంగా వర్షాకాలంలో నీటికాలుష్యంతోపాటు మురికినీరు, వరదనీరు జనజీవనాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు వీటి నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతోపాటు ప్రజల్లో కూడా అవగాహన పెంచాల్సి ఉంది.

మంచివాడు బానిసగా ఉన్నా స్వతంత్రుడే, చెడ్డవాడు రాజైనా బానిసే.



సెయింట్ అగస్టీన్

మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.



జేన్ పోర్టర్

# ప్రజావాక్కు



## కోవిడ్ సేవలకు గుర్తింపు లేదా?

రెండేళ్ల క్రితంరెండేళ్లపాటు ప్రపంచాన్నివణికించిన కరోనా మహమ్మారి గురించి ఎవరమూతేలిగ్గా మర్చిపోలేం. మన దేశంలో కూడా అత్యధిక మరణాలు, ఆర్థిక ఇబ్బందులు దశలవారీగా నమోదవుతున్నా, నిలిచిపోరాడి గెలిచాం. ఆ ఆపత్కాలంలో ముఖ్యంగా వైద్యసిబ్బంది, పోలీసు, శానిటేషన్ సిబ్బంది ముందు వరుసలో ప్రాణాలకు తెగించి సేవలందించారు. నాడుముఖ్యంగా ప్రభుత్వం, సమాజం 'మీ మేలు మరిచిపోమంటూ' పళ్లాలు మోగించి, చప్పట్లు కొట్టి, కొవ్వొత్తులు వెలిగించి కృతజ్ఞతలుతెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొవిడ్ సేవల్నిఅందించిన వారిని వీరులుగా కీర్తించి తగు ప్రతిఫలం ఇస్తామని హామీ ఇచ్చాయి. వృత్తిధర్మంలో ఉండి మరణించిన వారి కుటుంబాలకు పెద్ద మొత్తంలో ఆర్థికసాయం, సేవలందించిన వారికి భవిష్యత్‌లో ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇస్తామని చెప్పాయి. అయితే ఆమాటలెంతవరకూ కార్యరూపం దాల్చాయోతెలియదు. ప్రభుత్వాలు ఆ లెక్కల్ని ప్రజల ముందు ఉంచాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## నిరుద్యోగ భృతికన్నా ఉపాధి మిన్న

ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ద్వారా నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషిచేయాలి. ఐ.టిరంగాన్ని అభివృద్ధి చేయడంతోపాటు, వివిధ రకాలైన కొత్త పరిశ్రమలను నెలకొల్పటంద్వారాయువతకు ఉద్యోగఅవకాశాలను కల్పించినట్లవుతుంది. మనదేశంలో నేడు లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉపాధి లేక అవస్థలు పడుతున్నారు. వీరికి నెలవారీ నిరుద్యోగ భృతి ఇవ్వచూపుతున్నారు. భృతి కన్నా ఉపాధి అవకాశాల కల్పనే శరణ్యం.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## రాష్ట్ర అభివృద్ధి చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ హయాంలో ఎక్కువ అభివృద్ధి సాధించాలి. ఆంధ్రప్రదేశ్‌లో పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలకు పరిష్కారంలభించాలి. యువతకు మెండుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. బాగా ధ్వంసమైన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావారణాన్ని నెలకొల్పవలసిన అవసరం చాలా ఉంది. రాష్ట్ర అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## వరద నీటిని ఒడిసి పట్టాలి

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి వరద ప్రవాహం కొనసాగుతుండగా, కృష్ణలోకి కూడా వరద ప్రవాహం పెరగడంతో శ్రీశైలం డ్యాం నిండి, కిందకు నీరు వదిలే పరిస్థితి వచ్చింది. జులై మాసంలోనే ఈ విధంగా వరద నీరు రావడంతో సంతోషదాయకం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వస్తున్న నీటిని వస్తున్నట్లుగా వివిధ జలాశయాల్లోకి మళ్లించాలి. శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటూ దిగువున నాగార్జున సాగర్‌కి వరదనీటిని వదలవచ్చు. రుతుపవనాల ప్రభావం ఇంకా రెండు నెలలపాటు కొనసాగుతుంది. కనుక ప్రభుత్వం గరిష్ట స్థాయిలో నీటి వినియోగంపై దృష్టి పెట్టాలి. అలాగే పురుషోత్తపట్నం వద్ద నిర్మించిన గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేశ్వరం జలాశయాన్ని నింపాలి. అందుకు కావలసిన అనుమతుల కోసం కృషి చేయాలి. ఇదే సందర్భంలో సాధ్యమైనంతవరకు అన్ని సాగునీటి వనరులు, వ్యవస్థను పటిష్టం చేసి నీరు వృధా పోకుండా జాగ్రత్తపడాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రోడ్లపై గుంతలను పూడ్చాలి

గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కడ చూసినా రహదారులు గుంతలమయంగా ఉంటున్నాయి. గుంతలను పూడ్చేందుకు చాలా గ్రామాల్లో, పట్టణాల్లో తగిన చర్యలు తీసుకోవడం లేదు. గుంతలమయమైన రోడ్లపై వాహనాలను డ్రైవింగ్ చేయడం అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. వాహనాల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా రహదారులపై గుంతలను పూడ్చేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

## పేదల కోసమే సంక్షేమ పథకాలు

బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పది ఎకరాలు అంతకన్నా ఎక్కువ వ్యవసాయ భూమి ఉన్న మోతుబరి రైతులకి రైతుబంధు, అపార్ట్‌మెంట్ ఓనర్లకి, మూడునాలుగు ఇళ్ల ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారికి, వ్యాపారస్తులకి, ఏదోవిధంగా డబ్బులు సంపాదించుకుంటున్న వారికి ఆసరా పెన్షన్లు, పేదలు అందుకోవలసిన సంక్షేమ పథకాల ఫలాలను ధనవంతుల దోసెట్లో పోసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోను ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ పొరపాట్లను ఆపటం కోసం పాలకులు అధికారులను నియమించి సర్వే చేయించాలి.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# వ్యవస్థలు రాజ్యాంగ పరిధులను అతిక్రమించకూడదు!

*గవర్నర్లు రాజ్యాంగం విధించిన పరిమితులను అధిగమించి స్వతంత్ర నిర్ణయాలు, ప్రజాప్రభుత్వాలకు వ్యతిరేకంగా తీసుకోవటం ఎంతవరకు సముచితం అన్నది ఇప్పుడు సుప్రీంకోర్టు నిర్ణయించాల్సిన అంశంగా మారటం ప్రజాస్వామ్యానికీ, ఫెడరల్ వ్యవస్థకూ మంచిది కానేకాదు. అధికారాల విభజన రాజ్యాంగం ప్రకారం జరిగినప్పుడు ప్రతిసారీ న్యాయం పేరిట న్యాయవ్యవస్థ తలుపులు తట్టడం అటు కేంద్రప్రభుత్వానికి ఇటు రాష్ట్రాలలోని ప్రభుత్వాలకూ తలవొంపులుగానే భావించక తప్పదు. భారతదేశంలోని అన్ని వ్యవస్థలూ ఇప్పటివరకూ రాజ్యాంగాన్ని అతిక్రమించకుండా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం క్రమంతప్పకుండా ఎన్నికలు జరుపుకుంటూ ప్రజాస్వామ్యానికి తలమానికంగా నిలిచాయి. పొరపాట్లు ఏ వ్యవస్థకైనా సహజం. చిత్తశుద్ధితో సరిదిద్దుకొని ఎవరి పరిధులలో వారు వ్యవహరిస్తే ఫెడరలిజానికి వన్నెతెచ్చిన వారవుతారు.*



రావులపాటి సీతారాంరావు

కొన్ని రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తున్నవేళ గవర్నర్ల పాత్రను పునర్విచారణ చేసుకోవాల్సిన అవసరం మేధావులకే కాదు రాజకీయ నాయకులకూ, పౌరులకూ కూడా ఉంది. గవర్నర్లు, రాష్ట్రపతులు, రాజ్యాంగం ప్రకారం గౌరవస్థానాలకు పరిమితమై కొన్ని సందర్భాల్లోనే రాష్ట్రాల విషయాలలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం పాలన నిరాఘాటంగా సాగడానికి మాత్రమే ఏర్పడుతుంది. రాష్ట్రానికి హెడ్ గవర్నర్ అయితే కేంద్రానికి హెడ్ రాష్ట్రపతి. రాజ్యాంగంలో నిర్వచించిన విధులను మాత్రమే వారు నిర్వర్తించాలి. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ప్రధాని కేంద్రంలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులుగా కేబినెట్‌ను ఏర్పరుచుకొని పాలన సాగించాలి. ప్రజల చేత ఎన్నుకోబడ్డ మెజార్టీ శాసనసభ్యులు, లోక్‌సభ సభ్యులు ముఖ్యమంత్రిని రాష్ట్రంలో, ప్రధానిని కేంద్రంలో ఎన్నుకోవటం చేత వారికి పాలనాధికారాలు సంపూర్ణంగా సంక్రమిస్తాయి. పేరుకు మాత్రమే గవర్నరు, రాష్ట్రపతి ప్రభుత్వాలకు పెద్దలుగా ఉంటారు. అన్నీ వారి పేరు మీద వారి రాజ్యాంగ ముద్ర మీదనే గవర్నమెంటు ఆదేశాలు వెలువడతాయి. కానీ ఆదేశాలు ప్రత్యక్షంగా ఇచ్చేది కేబినెట్‌తో కూడిన ముఖ్యమంత్రి, కేబినెట్‌తో కూడిని ప్రధానమంత్రి మాత్రమే. అధికారాలను ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్, జ్యుడిషియరీలకు విభజించటం వల్ల రాజ్యాంగం ఏర్పరిచిన హద్దులలోనే పాలన సాగుతుంది. కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన వ్యాజ్యం వల్ల మళ్లీ గవర్నర్ల అధికారాల మీద, వారు ఎంతవరకు రాష్ట్ర ప్రభుత్వాలు చేసే చట్టాలలో తలదూర్చవచ్చు అన్న సమస్య చర్చకు వచ్చింది. సుప్రీంకోర్టు, గవర్నర్లు లెజిస్లేచర్ పాస్ చేసిన బిల్లులకు ఆమోదం తెలపకుండా (ఏళ్ల తరబడి) రాష్ట్రపతికి పంపటంతోపాటు వాటి మీద రాష్ట్రపతి సెంటర్ సలహా మేరకే నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సబబు అన్న విషయంలో నిర్ణయం వెల్లడించాల్సిన అవశ్యకత తెర మీదకు రావటం ఒక విధంగా ఫెడరల్ వ్యవస్థలో ఇలాంటి సున్నిత సమస్యలలో చట్టం ఏంచెబుతుంది. అన్నది ఖరాఖండిగా అత్యున్నత న్యాయస్థానం పరిష్కరించటంమంచిదే. కేరళ గవర్నర్ రెండేళ్ల నుంచీ ఆమోదం తెలపకుండా ఏడు బిల్లులను రాష్ట్రపతికి పంపడం జరిగింది. రాష్ట్రపతికి స్వయం నిర్ణయం తీసుకొనే అధికారం లేకపోవడంతో రాష్ట్రపతి కేంద్రప్రభుత్వ సలహా మీద ఆధారపడవల్సిందే. రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వ సలహా మీద ఆధారపడవల్సిందే. రాష్ట్రపతి ఈ బిల్లుల విషయంలో నాలుగిట్లో ఎటూ నిర్ణయించలేదు. ఈ బిల్లులు సెంటర్ – స్టేట్ విషయాలకు సంబంధించినవి కావు. నాలుగు బిల్లులను రాష్ట్రపతి కారణాలు చెప్పకుండా 'విత్‌హోల్డ్' చేయటంతో కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాల్సిన అగత్యం వచ్చింది. ప్రజల సంక్షేమం విషయంలో తలపెట్టిన చట్టాలను ఆపటం న్యాయమా అన్నది ఇప్పుడు సుప్రీంకోర్టు ముందువున్న ప్రశ్న! ఆగస్టు 20కి ఈ వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కేరళ తరపు లాయర్లు తమ వాదనలలో ఒక విషయం సుప్రీం



కోర్టు ముందు స్పష్టపరిచారు. సున్నితమైన బాలెన్సు రాజ్యాంగం ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రం–కేంద్రం మధ్య ఏర్పరిచింది. అధికార యంత్రాంగం (చీఫ్ ఎగ్జిక్యూటివ్) బిల్లులను డ్రాఫ్ట్ రూపంలో తయారు చేసి లెజిస్లేచర్ ముందు ఉంచింది. లెజిస్లేచర్ బిల్లులను పాస్ చేసింది. గవర్నర్ ఆమోదం తెలపకుండా రెండేళ్లు బిల్లులను అట్టిపెట్టి రాష్ట్రపతికి పంపటంతో లెజిస్లేచర్ పాస్‌చేసిన బిల్లులు చట్టాలుగా రూపుదిద్దుకోలేదు. ఇది చాలా విచారకరమైన విషయం. సుప్రీంకోర్టు ఈ విషయంలో న్యాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. గవర్నర్ ఏ సందర్భాలలో బిల్లులను తిరస్కరించాలనో, అట్టిపెట్టి రాష్ట్రపతికి రిఫర్ చేయాలో స్పష్టంగా తేల్చాలి. అలాకాని పక్షంలో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసినట్లే. కేరళ ప్రభుత్వం వాదనలమీద కేంద్రానికి నోటీసులుజారీ చేసింది. అదే విధంగా వెస్ట్ బెంగాల్ ప్రభుత్వంవేసిన వేరే వ్యాజ్యంలో కూడా సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు పంపటం జరిగింది. ప్రజాస్వామ్య పద్ధతులు ఈ విధంగా గవర్నర్లు చేయడంతో నీరుకారిపోతాయన్నది ఈరాష్ట్ర ప్రభుత్వాల వాదనగా గుర్తించక తప్పదు. సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి సంబంధిత లాయర్లకు న్యాయపరమైన సమస్యలు (ఈవిషయంలో) ఏమిటి? అన్నది ఒక పద్ధతి ప్రకారం సుప్రీంకోర్టు ముందు ప్రవేశపెట్టే సుప్రీం నిర్ణయిస్తుంది అని ఆదేశాలు ఇవ్వటం గమనార్హం. తమిళనాడు రాష్ట్రానికి సంబంధించిన కేసులో కూడా లాయర్లు సుప్రీంకోర్టు ముందుకు వచ్చినప్పుడే కొన్ని బిల్లులు క్లియర్ అవుతున్నాయి. సుప్రీంకోర్టు 'పుష్' చేస్తేనే గవర్నరు నిర్ణయాలుతీసుకోవటం జరుగుతున్నది అని వారు చెప్పారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 (రైట్‌లు ఈక్వాలిటీ)ఆర్టికల్ 201 (ప్రొసీజర్ ఫర్ గ్రాంటింగ్ ఎసెంట్ టు బిల్స్)లను రాష్ట్రపతి కారణాలు ఇవ్వకుండా, కేంద్రం సలహా మేర నాలుగు బిల్లులను (కేరళకు సంబంధించినవి) విత్‌హోల్డ్ చేయడం అనేది రాజ్యాంగ పరిధులను పాటించకపోవడమే అన్నవిషయాన్ని కూడా న్యాయవాదులు కోర్టు ముందు ఉంచారు. ఎన్.డి.ఏ ప్రభుత్వ పాలనలోని గవర్నర్లు ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో బిల్లులను ఆమోదించకపోవటం, కొన్నినెలలు, సంవత్సరాల తరబడి 'విత్‌హోల్డ్' చేసి రాష్ట్రపతికి పంపటం, రాష్ట్రపతి కేంద్రప్రభుత్వం సలహామేర రిఫర్ చేస్తుండటం, తరచూజరుగుతున్న విషయమే. ఇప్పటికే కేరళతోపాటు, వెస్ట్‌బెంగాల్, తమిళనాడు ప్రభుత్వాలు సుప్రీంకోర్టును న్యాయం కోసం ఆశ్రయించాయి. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన అధికారాలతోపాటు స్వతంత్ర కూడా రాజ్యాంగం ప్రకారం ఉంది. ప్రజలచేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు రాష్ట్రాలలో ప్రజాస్వామ్య పద్ధతులలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి సంబంధిత చట్టాలు చేయక తప్పదు. అయిదేళ్ల పరిమితిలో ఈ ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చక తప్పదు. ఎన్నికల మేనిఫెస్టో పాటించకపోతే ప్రజలే కాదు, ప్రతిపక్షంలోనివారు కూడా తప్పుపడ్తారు. అలాంటి పరిస్థితులలో కావాలని కేంద్రం చేత నియమించబడ్డ గవర్నర్లు రాజ్యాంగం విధించిన పరిమితులను అధిగమించి స్వతంత్ర నిర్ణయాలు, ప్రజాప్రభుత్వాలకు వ్యతిరేకంగా తీసుకోవటం ఎంతవరకు సముచితం అన్నది ఇప్పుడు సుప్రీంకోర్టు నిర్ణయించాల్సిన అంశంగా మారటం ప్రజాస్వామ్యానికీ, ఫెడరల్ వ్యవస్థకూ మంచిది కానేకాదు. అధికారాల విభజన రాజ్యాంగం ప్రకారం జరిగినప్పుడుప్రతిసారీ న్యాయం పేరిట న్యాయవ్యవస్థ తలుపులు తట్టడం అటు కేంద్రప్రభుత్వానికి ఇటు రాష్ట్రాలలోని ప్రభుత్వాలకూ తలవొంపులుగానే భావించక తప్పదు. భారతదేశంలోని అన్ని వ్యవస్థలూ ఇప్పటివరకూ రాజ్యాంగాన్ని అతిక్రమించకుండా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం క్రమంతప్పకుండా ఎన్నికలు జరుపుకుంటూ ప్రజాస్వామ్యానికి తలమానికంగా నిలిచాయి. పొరపాట్లు ఏ వ్యవస్థకైనా సహజం. చిత్తశుద్ధితో సరిదిద్దుకొని ఎవరి పరిధులలో వారు వ్యవహరిస్తే ఫెడరలిజానికి వన్నెతెచ్చిన వారవుతారు. •

# మిత్రదేశాలు శాంతి సుస్థిరత లక్ష్యాలను చేరుకుంటాయా?

డా.చిట్యాల రవీందర్


భారత్ –రష్యా సంబంధాలు అనేక దశాబ్దాల పాటు సమగ్ర సహకారం, సఖ్యత, పరస్పర విశ్వాసంతో కూడిన ప్రత్యేక సంబంధాలు. ఈ రెండు దేశాలు విభిన్న రంగాలలో సహకారం కొనసాగిస్తూ, ప్రపంచస్థాయిలో ప్రాముఖ్యతను పొందాయి. భారత్, రష్యా (ముందుగా సోవియట్ యూనియన్) సంబంధాలు 1950ల నుండి ప్రారంభమయ్యాయి. 1955లో జవహర్‌లాల్‌నెహ్రూ నికితా క్రుష్చేవ్ సమావేశం, భారత్–సోవియట్ బంధానికి నూతన దశను అందించింది. 1971లో ఇండో–సోవియట్ శాంతి, సఖ్యత, సహకారం ఒప్పందం, రెండు దేశాల మధ్య స్నేహాన్ని బలపరిచింది. భారత్, రష్యా మధ్య సంబంధాలు ప్రధానంగా త్రిపాక్షిక విధానాలపై ఆధారపడి ఉంటాయి. ఈ భాగస్వామ్యం సైనిక, ఆర్థిక, శాస్త్రీయ, సాంస్కృతిక రంగాలలో వ్యాప్తి చెందింది. రష్యా భారతదేశానికి ప్రధాన రక్షణ సరఫరాదారు. సుఖోయ్ యుద్ధ విమానాలు, మిగ్ యుద్ధ విమానాలు, ట్యాంకులు, జలాంతర్గామి వంటి రష్యా ఉత్పత్తులు భారత రక్షణవ్యవస్థలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. 2023లో, భారత్ రష్యా నుండి ఎస్–400 క్షిపణి రక్షణ వ్యవస్థను కొనుగోలు చేసింది. ఇది భారత వాయుసేనకు గణనీయమైన బలం కలిగించింది. భారత్–రష్యా మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతోంది. 2023లో రెండు దేశాల మధ్య వాణిజ్యం సుమారు 15బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇంధన, ఉక్కు, రసాయనాలు, ఔషధ రంగాలలో వాణిజ్యం ముఖ్యమైనది. రష్యా నుండి ముడిచమురు, సహజవాయువు వంటి ఇంధన వనరులు భారత ఆర్థిక వ్యవస్థకు కీలకం. అంతరిక్షం, అణుశక్తి ఐటి రంగాలలో భారత్ రష్యా సహకారం ఉంది. 2021లో గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం భారత్‌లోని సంబంధిత శాస్త్రవేత్తలు రష్యాలో శిక్షణ పొందడం, ఈ సహకారం ఉదాహరణ. భారత్, రష్యా మధ్యసాంస్కృతిక సంబంధాలు బలమైనవి. సాహిత్యం, సినిమా, సంగీతం, కళలపరంగా పరస్పర మార్పిడి కొనసాగుతుంది. రష్యాలో భారతీయ సంగీతం, నృత్యం, యోగాపై ఆసక్తి పెరుగుతోంది. అలాగే భారతదేశంలో రష్యన్ సాహిత్యం, కళలు ప్రజాదరణ పొందుతున్నాయి. ప్రస్తుత కాలంలో, భారత్ రష్యా సంబంధాలు కొత్త మలుపులు తీసుకుంటున్నాయి. 2023లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పలుసందర్భాల్లో సమావేశమై, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేశారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం విషయంలో కూడా భారత్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేసి, రెండు దేశాల మధ్య స్నేహాన్ని కొనసాగించింది. భారత్, రష్యాసంబంధాలు భవిష్యత్తులో మరింత బలపడే అవకాశం ఉంది. రష్యా నుండి ఇంధన వనరులను సరఫరా చేయడం ద్వారా భారత్ ఇంధన భద్రతను బలోపేతం చేసుకోగలదు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో రష్యా సహకారం, భారత రక్షణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చగలదు. విద్య, కళలు, పర్యాటకం రంగాలలో పరస్పర మార్పిడి, రెండు దేశాల ప్రజల మధ్య అనుబంధాన్ని పెంచగలదు. భారత్, రష్యా సంబంధాలు అనేక దశాబ్దాలు పాటు స్థిరంగా కొనసాగుతూ, విభిన్న రంగాలలో సహకారాన్ని అందిస్తున్నాయి. భవిష్యత్తులో ఈ సంబంధాలు మరింత బలపడే అవకాశంఉంది. ప్రపంచ స్థాయిలో భారత్, రష్యా సంబంధాలు సుస్థిరత, శాంతి, అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడానికి సహకరించగలవు. మోడీ, పుతిన్ సమావేశం ప్రపంచ రాజకీయాల్లో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సమావేశం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇతర అంతర్జాతీయ అంశాలకు సంబంధించి శాంతి ప్రయత్నాలను చర్చించడంలో కేంద్రీకృతమైంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ఈ సంక్షోభంలో, భారత్ వంటి ప్రధానదేశాలు మధ్యవర్తిత్వం ద్వారా శాంతి నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోడీ పుతిన్ సమావేశం జరిగింది. వ్యూహాత్మక భాగస్వామ్యం, ఆర్థిక సహకారంపై కూడా చర్చ జరిగింది. రక్షణ, వాణిజ్యం, శాస్త్రీయ రంగాలలో భవిష్యత్తులో మరింత సహకారం కోసం ఇద్దరునాయకులు సంకల్పించారు. ఇంధన భద్రత, ఆహార సరఫ రా సంక్షోభం, ఆర్థిక స్థిరత్వంపై కూడా చర్చ జరిగింది. పుతిన్, యూరోపియన్ దేశాలతో పాటు, ఆసియా దేశాలకు కూడా ఇంధన సరఫరా భద్రతను కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ సమావేశంఫలితాలు ప్రపంచస్థాయిలో శాంతి, సుస్థిరత లక్ష్యాలను చేరుకోవడంలో సహాయపడతాయి. •

# బాలల భద్రతతోనే వికసిత భారత్!



భువన్ రిభు

ప్రపంచంలోనే అత్యధిక పిల్లల జనాభాకు భారతదేశంనిలయం. సుమారు 442 మిలియన్ల మంది పిల్లలు, మరో విధంగా చెప్పాలంటే దేశ మొత్తం జనాభాలో 37 శాతం మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్నవారే. తాజా బడ్జెట్, రాబోయే రెండు బడ్జెట్లు ఒకతరం కలలను, సామర్థ్యాన్ని సద్వినియోగ పర్చుకుని భారత భవిష్యత్తును రూపొందించడానికి మనముందున్న అవకాశాలు. నేటి విద్యావంతులు, ఆరోగ్యకరమైన పిల్లలు రేపటి దేశ సంపద. భారతదేశం విశ్వగురువు అవడానికి పయనిస్తున్నప్పుడు ఈ మార్గంలో పిల్లలను తీసుకెళ్లడం ముఖ్యం. బడ్జెట్ కేటాయింపులలో పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వడం అనేది ఎన్నుకునే ప్రక్రియా కాదు. అభివృద్ధి చెందుతున్న దేశానికి ఇదిఅవశ్యం. కానీ మనదేశ అత్యవసర విషయాలైన పిల్లలసమగ్ర అభివృద్ధి, అక్రమరవాణా, వెట్టిచాకిరి, దోపిడీ నుండి రక్షణ కల్పించడంలో కేంద్ర బడ్జెట్ 2024–25ఒక చేజారిన అవకాశంగానే భావించాలి. భారత రాజ్యాంగం ఆర్టికల్ 23లోని ప్రాథమిక హక్కులలో ఒకటిగా మానవ అక్రమ రవాణా శిక్షార్హమైనదిగా నిర్దేశించబడినప్పటికీ ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. అనధికారిక రంగంలో బాలల వెట్టిచాకిరి, అక్రమ రవాణా దుష్ఫలితాలు వంటివి మనముందున్న చేదునిజాలు. ఇలాంటి సందర్భాలు తరచుగా జరగకపోయినా, కొట్టి పారేయలేనివి. ఇటువంటి కేసులు వెలుగులోకి వచ్చినప్పుడు మేజిస్ట్రేట్ లేదా సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఆ వ్యక్తి వాస్తవానికి వెట్టి, బానిసకార్మికుడా కాదా అని తెలుసుకోవడానికి విచారణ నిర్వహిస్తారు. ఈ ధృవీకరణ తరువాత, పిల్లవాడిని వెట్టి లేదా బానిస కార్మికుడిగా ప్రకటించి, అతనికి లేదా ఆమెకు 'విడుదల ధృవీకరణ పత్రాలు' జారీ చేయబడుతుంది. సెంట్రల్ సెక్టర్ స్కీమ్ ఫర్ రిహాబిలిటేషన్ ఆఫ్ బాండెడ్ లేబర్ ప్రకారం కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించిన తర్వాత, వేశ్య గృహం, మసాజ్ పార్లర్, ప్లేస్మెంట్ ఏజెన్సీ లేదా అక్రమ రవాణా వంటి లైంగిక దోపిడీ నుండి అతన్ని లేదా ఆమెను రక్షించినట్లయితే, అటువంటి పిల్లలకు మూడు లక్షల రూపాయల వరకు పరిహారం లభిస్తుంది. 2017, 2024 మధ్య 151 మంది బాలలు వెట్టిచాకిరి చేస్తున్నట్లు గుర్తించి, వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'విడుదల ధృవీకరణ పత్రాలు' జారీచేసింది. ఈ పిల్లలకు రూ.4.53కోట్ల పరిహారం చెల్లించాల్సి ఉంది. ఈ పరిహారం కేంద్ర బడ్జెట్ నుండి రావాల్సి ఉంది. ఈ వెట్టి కార్మికులకు పరిహారం అందించే పథకానికి కేటాయించిన కేంద్ర బడ్జెట్ 2023–24లో 20కోట్ల రూపాయల నుండి 2024–25లో ఆరు కోట్ల రూపాయలకు



తగ్గించడం విచారకరమైన విషయం. దీని ఆధారంగా ఈ కేటాయించిన మొత్తం నిధులు దేశవ్యాప్తంగా కేవలం 200 మంది బాలవెట్టికార్మికులకు పునరావాస అవసరాలను తీర్చడానికి సరిపోతుంది. అదికూడా నేర నిర్ధారణ జరిగి, 200 మంది బాలల బానిస కార్మికులకు ప్రతి ఒక్కరికి మూడు లక్షల రూపాయలు ఇచ్చినట్లయితేనే. నీరజా చౌదరి వర్సెస్ మధ్యప్రదేశ్ రాష్ట్రం (1984) కేసులో సుప్రీంకోర్టు (భారత దేశ అత్యున్నత న్యాయస్థానం) విముక్తి పొందిన బాలల వెట్టికార్మికులకు పునరావాసం కల్పించడంలో వైఫల్యంచెంది, వారి ప్రాథమిక హక్కులను ఉల్లంఘించిందని, పునరావాసం లేని బానిసత్వ విముక్తి బాండెడ్ లేబర్ సిస్టమ్ (అబాలిషన్) యాక్ట్,1976 లక్ష్యాలను నెరవేర్చలేదని పేర్కొంది. లోక్‌సభ స్టాండింగ్ కమిటీ (2022–23) 41వ నివేదిక ప్రకారం కార్మిక, వస్త్ర, నైపుణ్య అభివృద్ధిపై కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు పదేపదే ఆదేశాలిచ్చినప్పటికీ, బానిస కార్మికులను నిర్మూలించే ప్రయత్నాలలో పురోగతి లేకపోవడాన్నొక్కి చెబుతుంది. 22వ శతాబ్దపు భారతదేశంలో ఈ విషవలయం కొనసాగడానికి చోటులేదు. బాలకార్మికులు, బానిస బాలకార్మికుల పునరావాసం, నిర్మూలన కోసం చేసే ఇతర ప్రయత్నాలన్నీ నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు, సెంట్రల్ సెక్టార్ స్కీమ్ ( జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు, కేంద్రరంగ పథకం) పరిధిలోకి వస్తాయి. ఈపథకాలలో కేంద్రబడ్జెట్లో భారీ కోత, బాలల సంరక్షణ, బాల కార్మికులు, బానిస బాల కార్మికుల నిర్మూలన దిశగా భారతదేశం చేసిన భారీ పురోగతిని వృధా చేసినట్టే. ఈ తగ్గించిన బడ్జెట్ వలన కేంద్రప్రభుత్వం 2030 లక్ష్యమైన దాదాపు 18.4మిలియన్ల బానిస బాలకార్మికులను గుర్తించడం, విడిపించడం, పునరావాసం కల్పించడంలో వైఫల్యానికి దారితీస్తుంది. పైన పేర్కొన్న లక్ష్యాన్ని సకాలంలో అమలు చేయడం కోసం, జాతీయ మానవ హక్కుల కమిషన్ బాలకార్మికులను గుర్తించి, విడిపించి, పునరావాసం కోసం రెండు సిఫార్సులను జారీచేసింది. పిల్లల వర్గీకరణ, పరిశ్రమల జాబితా, జరిమానాల విషయంలో బాలకార్మికుల నిర్మూలన కోసం భారతదేశం పాలసీ ఫ్రేమ్‌వర్క్ ప్రపంచంలోనే అత్యంత సమగ్రమైంది. దీని స్థానంలో విద్యాహక్కు చట్టం2009 ప్రవేశపెట్టబడింది. ఇది పిల్లలు పాఠశాలలకు హాజరయ్యేలా, ఏ విధమైన పనిలో నిమగ్నమవ్వకుండా ఉండేలా లక్ష్యంగా పెట్టుకుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, బాలకార్మికుల కోసం, పిల్లల అక్రమరవాణాలో పాల్గొనేవారి హాట్స్పాట్ల గురించి తెలుసుకుని చట్టాన్నిఅమలుచేసే సంస్థలు, పోలీసు అధికారులు, న్యాయఅధికారులు ప్రాసిక్యూటర్ల కోసంప్రభుత్వ సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించి, వాటి నిర్మూలనకు సహాయపడడంతో అభివృద్ధి దిశగా పనిచేయవచ్చు. ఏదేమైనా ఈరాజ్యాంగ ఆదేశానికి చట్టాలు, విధానాల స్ఫూర్తినిక్షేత్రస్థాయిలో పనిచేయదగినవిగా మార్చడానికి ఖజానా నుండి అదనపు మద్దతుఅవసరం. అందువల్ల బానిస కార్మికుల పునరావాసంకోసం సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కేటాయించిన కేటాయింపులను, అటువంటి అదనపు పథకాలను పున:పరిశీలించాలి. ఎందుకంటే ఇది విజన్ 2050 వైపు మన ప్రయాణాన్ని వేగవంతం చేస్తుంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 2025 నాటికి అన్ని రకాల బాలకార్మికులను అంతమొందించడంలో సహాయపడుతుంది. •

# కోచింగ్ సెంటర్లలో అంతా నరకమే

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి సివిల్స్ విద్యార్థి లేఖ!




ఢిల్లీలో కోచింగ్ సెంటర్ ఘటనకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజేస్తున్న విద్యార్థులు

**న్యూఢిల్లీ, జులై 29:** ఢిల్లీ కోచింగ్ సెంటర్‌లో వరద నీరు చేరడంతో ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. తాము నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్‌కి సివిల్స్ విద్యార్థి ఒకరు లేఖ రాశారు.వరదల కారణంగా ఢిల్లీలో ముగ్గురు సివిల్స్ విద్యార్థులు మృతి సంచలనంగా మారింది. నగర అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వారి మరణాలకు బాధ్యు లైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సివిల్స్ విద్యార్థి ఒకరు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్‌కి లేఖ రాశాడు. సివిల్స్ విద్యార్థి అవినాశ్ దూబే ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఎఎస్ స్టడీ సెంటర్‌లో ఉన్న లోపాలను లేఖలో వివరించారు. 'ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతూ విద్యనభ్యసించడమనేది. మా ప్రాథమిక హక్కు. నీటి ఎద్దడి, వరదల కారణంగా విద్యార్థుల భద్రతకు ముప్పు వాటిల్లితోంది. మాకు సురక్షతమైన వాతావరణం అవసరముంది. అప్పుడే నిర్భయంగా చదువుపై దృష్టి సారించగలం.
దేశ అభివృద్ధిలో భాగమవ్వగలం' అని పేర్కొన్నారు. తమతోపాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న పేలవమైన మౌలిక సదుపాయల గురించి వెల్లడించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షాలు పడినప్పుడల్లా నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.నిబంధనలను ఉల్లంఘించి బేస్‌మెంట్‌లను లైబ్రరీలుగా మార్చారని వారి నిర్లక్ష్యం వల్లే ఆ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించాడు. తామంతా నరకంలో జీవిస్తున్నట్లు లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మరణాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించాడు. కాగా .. ఇటీవల ఢిల్లీలో రావూస్ స్టడీ సర్కిల్‌లోని బెస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. విద్యార్థుల ఆందోళనతో కోచింగ్ సెంటర్ యజయానిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది.

## కోచింగ్ వ్యాపారంగా మారిపోయింది

### రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ, జులై 29:** ఢిల్లీ కోచింగ్ సెంటర్ల వ్యవహారం రాజ్యసభలో నేడు ప్రస్తావనకు వచ్చింది. దీనిపై తనఛాంబర్‌లో అన్ని పక్షాలతో మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఢిల్లీలోని ఓ ఐఎఎస్ కోచింగ్ సెంటర్‌లో జరిగిన దుర్ఘటన నేడు రాజ్యసభలో స్వల్ప సమయం చర్చకు వచ్చింది. సభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ నేడు మాట్లాడుతూ కోచింగ్ సెంటర్లు పూర్తిగా వ్యాపారమయంగా మారిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఎప్పుడు న్యూస్ పేపర్ చదువుదామని తెరచినా రెండు పేజీలు ఈ సంస్థల ప్రకటనలే ఉంటాయి' అని వ్యాఖ్యానించారు.ఈ అంశంపై సభలో స్వల్పకాలిక చర్చ సముచితమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై అన్ని పక్షాలతో కలిపి ఇన్ ఛాంబర్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయించినట్లు వెల్లడించారు.



ఉత్తర కన్నడ జిల్లాలో కొండ చరియల పతనంతో అదృశ్యమైనవారికోసం గాలిస్తున్న భారతీయ నౌకాదళ సిబ్బంది

## వెనెజులా అధ్యక్షుడిగా మరోసారి

# నికోలస్ మదురో ఎన్నిక



**కరాకస్, జులై29:** వెనెజులా అధ్యక్షుడిగా నికోలస్ మదురో మరోసారి భారీ మెజారిటీ ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని ఆ దేశ నేషనల్ ఎలక్టోరల్ కౌన్సిల్ అధిపతి ఎల్విస్ అమోరోసో ప్రకటించారు. మొత్తం 80 శాతం ఓట్లను లెక్కించగా మదురోకు 51.20 శాతం పోలైనట్లు తేలింది. ఆయన ప్రధాన ప్రత్యర్థికి కేవలం 44.02 శాతమే లభించాయి. ఈ ఎన్నికల కౌంటింగ్‌లో భారీగా అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఫలితాలను న్యాయస్థానంలో సవాలు చేస్తామని పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ తమ అభ్యర్థి ఎడ్మండో గోంజాలెజ్‌కు మద్దతుగా ఏకమయ్యాయి. ప్రతిపక్షం ఇప్పటికే ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద వేల మంది మద్దతుదారులను పిలిపించాయి. వారు కౌంటింగ్‌ను ప్రత్యక్షంగా వీక్షించి ఫలితాలను ప్రకటించేందుకు ఇలా చేసింది. కానీ పోలీసులు చాలా కేంద్రాల వీరిని వెళ్లగొట్టారని గోంజాలెజ్ వర్గం వెల్లడించింది. అధ్యక్ష ఎన్నికల్లో ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. వేతనాల్లో కోత, ఆకలికేకలు, వలసలు, చమురు పరిశ్రమలో సంక్షోభం వంటి సమస్యలతో కునారిల్లుతున్న వెనెజువెలాలో మొత్తం ఓటర్లు దాదాపు 1.70 కోట్లు.
ప్రజా వ్యతిరేకతను మదురో కూడగట్టుకొన్నట్లు ప్రతిపక్షాలు చెబుతున్నాయి. బరిలో ఎనిమిది మంది అభ్యర్థులున్నా మదురో, గోంజాలెజ్ మధ్యే ప్రధానంగా పోటీ నెలకొంది. ఎన్నికల ముందు జరిగిన ఒపీనియన్ పోల్స్‌లో మదురోపై గోంజాలెజ్‌కు స్పష్టమైన ఆధిక్యం లభించింది. అధికారిక సోషలిస్టు పిఎస్‌యువి పార్టీని మార్చాలని తాము భావిస్తున్నట్లు స్పష్టంగా చెప్పారు.



## జమ్మూకాశ్మీర్‌లో పేలుడు

### నలుగురు మృతి!

**శ్రీనగర్, జులై 29:** జమ్మూ కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో సోమవారం పేలుడు సంభవించింది. సోపోర్ పట్టణంలోని షేర్ కాలనీలో స్క్రాప్ డీలర్ దుకాణంలో జరిగిన ఈ పేలుడు ఘటనలో ఇద్దరు చిన్నారులు సహ నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులు నజీర్ అహ్మద్ నద్రో(40), మహమ్మద్ అజర్ (25), ఆజిమ్ అష్రఫ్ మిర్(20), ఆదిల్ రషీద్ భట్(23)గా స్థానిక అధికారులు గుర్తించారు. పేలుడుకు గల కచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అయితే షాప్ డీలర్, మరికొంతమంది ట్రక్కు ఉంచి కొన్ని పదార్థాలను దించుతున్న సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో ఇద్దరు సంఘటన స్థలంలోనే చనిపోగా మరో ఇద్దరుతీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు అధికారులు వెల్లడించారు.

## బడ్జెట్‌పై రాహుల్ వ్యాఖ్యలతో దుమారం!



**న్యూఢిల్లీ, జులై 29:** బడ్జెట్‌పై ప్రసంగం వేళ రాహుల్‌గాంధీ చేసినవ్యాఖ్యలతో తీవ్ర దుమారం చెలరేగింది. లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు వాడీవేడీగా కొనసాగుతున్నాయి. బడ్జెట్‌పై ప్రసంగం వేళ విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలతో తీవ్ర దుమారం చెలరేగింది. ఇద్దరు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు దేశంలోని మౌలిక సదుపాయలను నియంత్రిస్తున్నారని రాహుల్ వ్యాఖ్యానించడం ఇందుకు కారణమయ్యింది. వ్యాపారవేత్త పేర్లను ప్రస్తావించడంపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికారిక, విపక్ష సభ్యుల వాదనలతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో జోక్యం చేసుకున్న పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు.. రాహుల్‌కు సభనియమాలు తెలియవంటూ విమర్శించారు. అందుకు బదులిచ్చిన రాహుల్ అధికార పక్షనేతల వ్యవహారశైలికి అనుగుణంగా స్పందిస్తామన్నారు.గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేయడమే బడ్జెట్ ముఖ్య ఉద్దేశమని రాహుల్ గాంధీ ఆరోపించారు.
దేశంలో భయానకవాతావరణం నెలకొందన్నారు. చక్రవ్యూహం ద్వారా ఈభయం వ్యాపిస్తోం దన్న రాహుల్.. బిజెపి ఎంపీలతో సహా రైతులు, కార్మికులు, ప్రతి ఒక్కరూ అందులో చిక్కుకుంటున్నారని అన్నారు. అగ్నివీర్‌లను కేంద్రం మోసం చేస్తోందన్న రాహుల్. వీరి పింఛనుకోసం బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదన్నారు. పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేసినప్పటికీ.. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించలేదన్నారు. 'వేల సంవత్సరాల క్రితం కురుక్షేత్రంలో అభిమన్యుడిని చక్రవ్యూహంలో బంధించి హతమార్చారు. చక్రవ్యూహంలో హింస,భయం ఉంటాయి. అభిమన్యుడు అందులో చిక్కుకుని బలైపోయాడు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చక్రవ్యూహాన్ని నిర్మిస్తే.. కుల గణన చేపట్టి దాన్ని విచ్ఛిన్నం చేస్తామని ఉద్ఘాటించారు.

# అగ్నివీరులపై ప్రకటనలకు రెడీ

## రాహుల్ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ అభ్యంతరం!



**న్యూఢిల్లీ, జులై 29:** అగ్నివీర్ చక్రాయుధంలో యువత చిక్కుకున్నారని, అగ్ని వీరుల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు జరపలేదని విపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. విపక్ష నేత ఎప్పుడు కోరినా సభలో సమగ్ర ప్రకటనకు తాను సిద్ధమన్నారు. రాహుల్ ప్రసంగం ముగిసిన వెంటనే రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో స్పందిస్తూ, అగ్నివీర్ పథకంపై దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. విపక్ష నేత ఎప్పుడు కోరితే అప్పుడు సభ ముందు సమగ్ర ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.'జాతీయ భద్రత అంశం చాలా సున్నితమైనది. అగ్నివీర్ జవాన్లకు సంబంధించి దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీరు (స్పీకర్) ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు అగ్నివీర్ అగ్నివీర్ సోల్జర్స్ అంశంపై సభలో ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాను' అని రాజ్‌నాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతుండగా మధ్యలో రాహుల్ గాంధీ అమరవీరుల నష్టపరిహారం అంశాన్ని లేవనెత్తారు. జమ్మూ కశ్మీర్‌లోని నౌషెరాలో మందుపాతర పేలి గత జనవరిలో మరణించిన అగ్నివీర్‌కు ఇన్స్యూరెన్స్ ఇచ్చారే కాని, ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. దీనికి ముందు, సభలో రాహుల్ మాట్లాడుతూ బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజానీకానికి ద్రోహం చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని, అందులో రైతులు, మధ్యతరగతి ప్రజలు, సమాజంలోని ఇతర వర్గాల వారు కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని,రైతులు భయపడుతున్నారని అన్నారు. కమలం పద్మవ్యూహాన్ని మోడీ, అమిత్‌షా, మోహన్‌భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ వంటి వారు కంట్రోల్ చేస్తున్నారని అన్నారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకోవడంతో రాహుల్ తిరిగి స్పందిస్తూ.. 'మీరు కోరితే ఎన్ఎస్ఏ, అంబానీ, అదానీ పేర్లు మినహాయించి, తక్కిన మూడు పేర్లు తీసుకుంటాను' అని అన్నారు.

## బీహార్‌లో రైలు ప్రమాదం

### విడిపోయిన బోగీలు

**పాట్నా, జులై 29:** బీహార్‌లో సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. ట్రైన్ ఇంజిన్, రెండు బోగీల నుంచి ఇతర బోగీలు విడిపోయాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్తిపూర్ జిల్లాలోని ఖుదీరామ్ బోస్, కర్పూరి గ్రామ్ రైల్వే స్టేషన్ మధ్య సోమవారం ఉదయం10 గంటలకు ఈ ఘటన జరిగినట్లు అధికారులు తెలిపారు. రైలు ఇంజిన్, రెండు బోగీల నుంచి ఇతర బోగీలు విడిపోయినట్లు పేర్కొన్నారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. ప్రమాద సమయంలో రైలు తక్కువ వేగంతో వెళుతున్నట్లు చెప్పారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు సుమారు గంటపాటుశ్రమించి విడిపోయిన బోగీలను ఇంజిన్‌కు కనెక్ట్ చేసినట్లు తూర్పు మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ తెలిపారు.

## లెబనాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు

**బీరుట్, జులై 29:** ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులతో గాజా నగరాలు సర్వనాశనమవుతున్నాయి. ఇప్పటివరకు గాజాకు పరిమితమైన ఈ యుద్ధం.. ఇప్పుడు లెబనాన్ కూడా పాకనుందన్న భయం పశ్చిమాసియాను వణికిస్తోంది. ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా దాడి చేయడమే ఇందుకు కారణం. ప్రతిస్పందనగా లెబనాన్‌పై ఏక్షణమైనా ఇజ్రాయెల్ దాడి చేయవచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ అప్రమత్తమైంది. లెబనాన్‌లో ఉంటున్న భారతీయులు జాగ్రత్తగా ఉండాలని.. బీరుట్‌లోని రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని పేర్కొంటూ తాజా అడ్వైజరీ జారీ చేసింది. 'ఈ ప్రాంతంలో తాజాగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా.. లెబనాన్‌లోని, లెబనాన్‌కు ప్రయాణించాలనుకునే భారతీయులు జాగ్రత్తగా ఉండాలి. బీరుట్‌లోని రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలి' అని లెబనాన్‌లోని భారత్ ఎంబసీ అడ్వైజరీలో పేర్కొంది.

## రిజర్వేషన్లపై నితీశ్‌కు 'సుప్రీం'లో ఎదురుదెబ్బ!

### హైకోర్టుపై బీహార్ పిటిషన్‌కు తిరస్కృతి



**పాట్నా, జులై 29:** ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ కోటా పెంపు విషయంలో బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చుక్కెదురయింది. రిజర్వేషన్లను 65 శాతానికి పెంచుతూ నితీశ్‌కుమార్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని పాట్నా హైకోర్టు ఇటీవల రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై స్టే విధించాలన్న బీహార్ ప్రభుత్వం అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తిరస్కరించింది. రిజర్వేషన్లను పెంచుతూ ప్రవేశపెట్టిన తీర్మానానికి గతేడాది నవంబరులో బీహార్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అయితే, ఇది రాజ్యాంగ విరుద్ధమని పాట్నా హైకోర్టు జూన్ 20 తీర్పు వెలువరించింది. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని ఇందిరాసాహ్నీ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావించింది. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వివిధ వర్గాల జనాభా నిష్పత్తిపై రాష్ట్రం ముందుకు సాగింది అని హైకోర్టు అభిప్రాయపడింది.
గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా కుల గణన చేపట్టిన నితీశ్ సర్కార్ వాటిఆధారంగా ఎస్సీ,ఎస్టీ, ఒబిసి, ఇబిసిల రిజర్వేషన్లనుపెంచాలని నిర్ణయించింది. దీంతో గత యేడాది నవంబరు 21న రిజర్వేషన్లను 50శాతం నుంచి 65 శాతానికి పెంచుతూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు 10 శాతంతో కలిపి రిజర్వేషన్లు 75 శాతానికి చేరాయి. ఇది, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,16లను రిజర్వేషన్ల పెంపు నిర్ణయం ఉల్లంఘిస్తోందని పలువురు హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్లపై విచారణచేపట్టిన పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.వినోద్ చంద్రన్ నేతృత్వంలోని ధర్మాసనం ఇది చట్టంముందు అందరూ సమానులే, సమాన అవకాశాలు అనే రాజ్యాంగ నిబంధనలు ఉల్లంఘనేనని స్పష్టం చేసింది. అయితే, తాము కులగణన ఆధారంగారిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకున్నామనే వాదనను హైకోర్టు అంగీకరించలేదు.
జనాభాలో కులాల శాతాన్ని బట్టి రిజర్వేషన్ పెంచలేదని, తగినంత ప్రాతి నిథ్యం లభించని కులాలకు న్యాయంచేసేలా వాటిని పెంచా మని ప్రభుత్వంవాదించింది. అయితే దీనిని హైకోర్టు తిరస్కరించింది. పిటిషనర్ల వాదనలతో ఏకీభవించిన కోర్టు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది.

## బీహార్‌లో కూలిన వంతెనలపై ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు!

**పాట్నా, జులై 29:** బీహార్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీచేసింది. ఇటీవల రాష్ట్రంలో అనేక బ్రిడ్జిలు ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయిన విషయం తెలిసిందే. దీనిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో తరచూ బ్రిడ్జి కూలిన ఘటనలపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీం కోర్టు నేడు విచారణ చేపట్టింది. బ్రిడ్జిలు కూలిన ఘటనలపైదాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సిజెఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ బీహార్ ప్రభుత్వానికి నోటీసులు పంపింది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న అన్ని వంతెనలు, నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలపై అత్యున్నత స్థాయి స్ట్రక్చరల్ ఆడిట్ నిర్వహించాలని సూచించింది. అదేవిధంగా సాధ్యాసాధ్యాలను బట్టి బలహీనమైన నిర్మాణాలను కూల్చివేయడం లేదా పునర్నిర్మించడం వంటి చర్యలు చేపట్టాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, సివాన్, సరన్, మధుబని, అరారియా, తూర్పు చంపారన్, కిషన్‌గంజ్ జిల్లాల్లో ఇటీవలే పదుల సంఖ్యలో వంతెనలు కుప్పకూలిన విషయం తెలిసిందే. వాటిలో కొన్ని వంతెనలు పాతవి కాగా, మరి కొన్ని నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలు. భారీ వర్షాల కారణంగా ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయాయి. దీంతో బ్రిడ్జిల నాణ్యతపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

## చైనాతో సరిహద్దు వివాదంపై

# మూడో దేశం జోక్యం అక్కరలేదు

### విదేశాంగమంత్రి జైశంకర్ స్పష్టీకరణ



**టోక్యో, జులై 29:** భారత్-చైనా మధ్య సంబంధాలు మెరుగ్గా లేవని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. అయితే, ఈ సమస్యను తామే పరిష్కరించుకోగలమని, ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదని వెల్లడించారు. క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల స్థాయి సదస్సు నిమిత్తం జపాన్ పర్యటలో ఉన్న ఆయన.. టోక్యోలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా చైనాతో సరిహద్దు వివాదం అంశాన్ని జైశంకర్ ప్రస్తావించారు.
'అవును మాకు సమస్య ఉంది. ఇది మా దేశాల మధ్య వివాదం. దీన్ని చర్చించుకుని పరిష్కారం కనుగొనడం మా ఇద్దరి బాధ్యత. భారత్, చైనా రెండు పెద్ద దేశాలు. మా మధ్య సంబంధాలు.. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలపై ఏదో ఒక రంగా ప్రభావం చూపుతాయి. అందువల్ల ఇతర దేశాలు ఈ అంశంపై ఆసక్తి చూపడం సహజమే. అయితే దీని పరిష్కారానికి ఇతర దేశాలవైపు చూడట్లేదు. ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదు' అని జైశంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీతో తన భేటీని జైశంకర్ గుర్తు చేసుకున్నారు. సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియను పూర్తి చేయడంతోపాటు ప్రతిష్టంభన తొలగించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసేందుకు అంగీకారం తెలిపినట్లు చెప్పారు. సరిహద్దుల్లో శాంతి స్థాపన జరిగే వరకు చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావని పునరుద్ఘాటించారు.

## నడుములోతు నీటిలోకి కిమ్ లగ్జరీ కారు

### వరదలతో ఉత్తర కొరియాలో ఎమర్జెన్సీ



**ప్యాంగ్యాంగ్, జులై 29:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన ఖరీదైన బ్లాక్ లెక్సెస్ కారుతో ఏకంగానడుములోతు నీటిలోకి వెళ్లారు. ఇదంతా ఎందుకనిఅంటారా? దేశంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వచ్చిన వరదల పరిస్థితిని అంచనా వేసేందుకు ఆయన అలా చేయాల్సి వచ్చింది. గత కొన్ని రోజులుగా ఉత్తర కొరియాలో కుంభవృష్టి కురిసింది. దీంతో వేల మంది నిరాశ్రయులయ్యారు. అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ఎమర్జెన్సీ ప్రకటించారు.
చైనా సమీపంలోని సినాయ్జు, యిజు అనే పట్టణాలు వరదలతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి 10 విమానాల్లో దాదాపు 4,200 మందిని తరలించినట్లు అక్కడి ప్రభుత్వ మీడియా చెబుతోంది. దీంతో కిమ్ ఆ ప్రాంతాల పర్యటనకు వెళ్లారని పేర్కొంటూ.. నడుములోతు నీటిలో ఉన్న బ్లాక్ లెక్సెస్‌కారు, అందులోని కిమ్ చిత్రాలను స్థానిక మీడియాలో ప్రచురించారు. అధ్యక్షుడే నేరుగా ఈ ప్రకృతి విపత్తు సహాయక చర్యల్లో భాగస్వామి అయ్యారని ఆ కథనాల్లో పేర్కొన్నారు. విమానాలు, హెలికాప్టర్లు ఉండగా.. కిమ్ కారులోనే ఎందుకు నీటిలోకి వెళ్లాల్సి వచ్చిందని ఈ చిత్రాలను చూసిన వారు చర్చించుకుంటున్నారు. ఈ నెలలో కయిసాంగ్ నగరంలో 18.2 సెంటిమీటర్ల వర్షం ఒక్క రోజులో కురిసింది. 29 యేళ్లలో ఉత్తర కొరియాలో ఈ స్థాయి వర్షపాతం ఎప్పుడు చూడలేదని దక్షిణ కొరియా వాతావరణ శాఖ చెబుతోంది.

## ఈ యేడాదిలో రూ.185 లక్షల కోట్లకు కేంద్రం అప్పు!

**న్యూఢిల్లీ, జులై 29:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అప్పు రూ.185 లక్షల కోట్లకు చేరనుంది. విదేశీ రుణాలతో కలుపుకుని ప్రస్తుత ధరల వద్ద ఈ మొత్తానికి చేరవచ్చని కేంద్రం అంచనా వేసింది. ఇది దేశ జిడిపిలో 56.8 శాతానికి సమానమని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడించారు. 2024 మార్చి చివరి నాటికి కేంద్రం అప్పు రూ.171.78 లక్షల కోట్లుగా ఉందని పంకజ్ చౌదరి వెల్లడించారు.
జిడిపిలో ఈ మొత్తం 58.2 శాతానికి సమానమని పేర్కొన్నారు. లోక్‌సభ సభ్యుడు అడిగిన ఓ ప్రశ్నకు లఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వరల్డ్ ఔట్ లుక్ ప్రచారం 2024 ఏప్రిల్ నాటికి స్థిర ధరల వద్ద దేశ జిడిపి 3.57 ట్రిలియన్ డాలర్లు దాటిందని చెప్పారు.
ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం, 2014ను అనుసరించి వెనుకబడిన ఏడు జిల్లాలకు రూ.2100 కోట్లు సాయం అందించాలని నీతి ఆయోగ్ సూచించిందని పంకజ్ చౌదరి మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఒక్కో జిల్లాకు రూ.300 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించిందని పేర్కొన్నారు.
నీతి అయోగ్ సిఫార్సుల మేరకు ఎపిలోని వెనుకబడిన జిల్లాలకు ఇప్పటి వరకు రూ.1750 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ప్రత్యేక సాయం కింద కొన్ని రాష్ట్రాలకు ఈ తరహాలో గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లను బడ్జెట్‌లో అందచేస్తుందని చెప్పారు.



విజ్ఞాన గిరిపై స్వామివారి దర్శనానికి నీరక్షిస్తున్న భక్తులు

# దక్షిణ కైలాసంలో ఆడికృత్తిక సంబరాలు

## హరోం హరా.. కావళ్లతో కళ కళ

**శ్రీకాళహస్తి, జూలై 29 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా దక్షిణకైలాసంగా పేరుగాంచిన శ్రీకాళహస్తి పట్టణం సోమవారం సుబ్రమణ్యస్వామి ఆలయం కావళ్లతో కళకళ లాడింది. ఆడికృత్తిక సందర్భంగా పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రమణ్య స్వామి దర్శించుకోవడానికి వేలాది మంది భక్త జనం తరలివచ్చారు. వేకువ జాము నాలుగు గంటల నుంచే పుష్కరిణి కిటకిట లాడింది. సాయంత్రం మూడు గంటల నుంచి ఆల యంలో స్వామివారికి మొక్కులు చెల్లించేందుకు తండోపతండాలుగా భక్తజనం తరలివచ్చారు. ఓవైపు స్థానికులు, మరోవైపు కావళ్లతో విజ్ఞానగిరి కిటకిటలాడింది. ప్రతి ఏడాది భక్తులకు దర్శిం చుకునేందుకు బస్టాండువైపు ఉన్న మెట్లను, దర్శనం తర్వాత బాబుఅగ్రహారం వద్ద ఉన్న మెట్లను ఉపయోగించారు. దాంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉత్సవాలు సాగాయి. ఆలయ ఇఒ ఎన్వియస్ఎన్ మూర్తి, వారి సిబ్బంది డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, వెంకటస్వామి, లోకేష్‌రెడ్డి, నాగభూషణం యాదవ్, హరియాదవ్, దామోదరం వారి సిబ్బంది ఎప్పటి కప్పుడు సమీక్షించారు. ఉదయం నుంచే విజ్ఞానగిరిపై భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. ఇఓ స్వయంగా క్యూలైన్లను కొంత సేపు పర్యవేక్షిస్తు ఉండడం కనిపించారు. క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు మంచినీటి సదుపాయాన్ని కల్పించారు. సుమారు 40వేల మందికి పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు అంచనా. ట్రాఫిక్ నియంత్రణలో సిఐ నరసింహారావు, ఎస్ఐ అరుణ, ట్రాఫిక్ ఎఎస్ఐలు రియాజ్‌బాషా, జనార్థన్ నాయుడు వారి సిబ్బంది చొరవ చూపారు. ఇఓ ఎన్వియస్ఎన్ మూర్తికి ఇది మొదటి డిఎస్పి ఉమామహేశ్వరరెడ్డి, సిఐ నరసింహారావు, ఎస్ఐ అరుణ సారధ్యంలో పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆడికృత్తిక సందర్భంగా బిజెపి రాష్ట్రకార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఇంద్రవిమానంపై కుమారస్వామి దర్శనం

**శ్రీకాళహస్తి,జూలై 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో జరుగుతున్న ఆడికృత్తిక మహోత్సవాల్లో సోమవారం కృత్తిక సందర్భంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఇంద్రవిమానంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక సందర్భంగా సోమవారం స్వామి అమ్మవార్లను చక్కగా అలంకార మండపంలో అలంకరించారు. ఆలంకార మండపంలో స్వామి అమ్మవార్లను అలంకార గురుకుల్ రాజేష్ వారి సహాచరులు చక్కగా ముస్తాబు చేసారు. ఆలయ కార్య నిర్వహాణాధికారి ఎన్వియస్ఎన్ మూర్తి మొదటి పూజలు హారతులివ్వగా ఆలయ ఎఇఓ లోకేష్ రెడ్డి, టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్ పర్యవేక్షణలో గ్రామాత్సోవానికి బయలు దేరింది. బోయిలు మోసుకుంటూ తేరువీధిలోని వాహనాల మండపం వద్దకు తెచ్చారు. అక్కడ ఇంద్ర విమానంలో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ ,దఫేదార్ రాజా వెంటరాగా ఉత్సవం సాగింది. నాలుగుమాడా వీధులతో పాటు బాబూ అగ్రహారంలలో భక్తులకు దర్శనం ఇచ్చారు.





మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, పక్కన మానవ సేవా సంస్థ వ్యవస్థాపకులు వంగర సురేష్‌కుమార్

# వైద్యశిబిరంలో 1400మందికి వైద్యపరీక్షలు

**జగ్గయ్యపేట, జూలై 29, ప్రభాతవార్త :** అరుదుగా అన్ని విభాగాల్లో ఉచింతంగా వైద్యపరీక్షలు నిర్వహించటం, అవసరమైన వారికి వితరణతో మందులు అందివ్వటంతోపాటు శస్త్రచికిత్సలు చేయించుకోవల్సిన వారికి కూడా అండగా నిలుస్తూ మానవ సేవా సంస్థ చేపట్టిన ఉచిత మెగా వైద్యశిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు ప్రాంగణంలో మానవ సేవా సంస్థ వ్యవస్థాపకులు వంగర సురేష్ కుమార్ ఏర్పాటుచేసిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు హాజరై పలు విభాగాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ అనేక విభాగాల వైద్యులు మెగా వైద్యశిబిరంలో పాల్గొనటం వలన పేదలకు ఎంతగానో ఉపకరిస్తుందని అంటూ మానవ సేవా సంస్థ వ్యవస్థాపకులు వంగర సురేష్‌కుమార్‌ను అభినందించారు. చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు కూడా వైద్య సేవలు విస్తరించటంతోపాటు యువతకు సాఫ్ట్‌వేర్ రంగంలో చేయూత నందిస్తూ నిరూద్యోగులకు సహాయ, సహకారాలు అందించటం విశేషమన్నారు. కాగా ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఈవైద్యశిబిరంలో 1,400ల మంది వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో శిబిర నిర్వాహకులు మానవ సేవా సంస్థ వ్యవస్థాపకులు వంగర సురేష్‌కుమార్‌కు ఎంఎల్ఏ రాజగోపాల్ ఆత్మీయ సన్మానంచేశారు. కాగా కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు మేకా వెంకటేశ్వర్లు, సంగెపు బుజ్జిబాబు, అల్లి శ్రీనివాసరావు, గాలి చౌడయ్య, గోసిక శ్రీను, మోతుకూరి సాయి, మహేషవరపు సాయి, సంగెపు నరసింహారావు, గంజి కొండ, హైస్కూలు హెచ్ఎం ఏ మాధవీలత, పలువురు ఉపాధ్యా యులు పాల్గొని సేవలందించారు. శిబిరంలోవైద్యులు వేణుగోపాలరెడ్డి, అమీన్, శ్రీకర్, రవిబాబు, బాషా తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు నిర్ణయంపై

## రాష్ట్రగ్రామ రెవెన్యూ అధికారుల సంఘం హర్షం

**విజయవాడ, జులై 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో భూ కబ్జాలు, భూసర్వే పేరిట జరిగిన కోట్లాది రూపాయల అవినీతిపై, రీసర్వే లో రైతుల ఇబ్బందుల విషయంలో సుదీర్ఘంగా చర్చించి వాటిపై ఉన్నతస్థాయి అధికారులు వాస్తవాలు బయ టపెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన భూహక్కు పత్రాలు రద్దు చేసి క్యూఆర్‌కోడ్ రాజముద్రతో పాస్‌బుక్ ఇస్తామని సిఎం చంద్రబాబు వెల్లడించడంపై కూడా హర్షం వ్యక్తంచేశారు.

ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుకు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లకు సం ఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇదేరీతిలో వెబ్‌ల్యాండ్ వెంటనే పునరుద్ధరించాలని వారు కోరారు.

# రైల్వే కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్



రైల్వే కాంట్రాక్టు కార్మిక సమస్యలపై డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నేతలు

**గుంతకల్లు రైల్వే, జులై 29 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలో జాతీయ స్థాయిలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న దాదాపు ఎనిమిది లక్షల మంది రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధిని కాపాడి, ఉద్యోగ భద్రతను కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక గుంతకల్లు డిఆర్ఎం కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర కుమార్, నాయకులు మారుతి ప్రసాద్, కసాపురం రమేష్ తదితరులు మాట్లాడుతూ రైల్వేలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, స్కిల్డ్, అన్‌స్కిల్డ్ కార్మికులకు కార్మిక చట్టాల మేరకు కనీస వేతనాల చట్టం మేరకు వివిధ విభాగాల పనిచేస్తున్న కార్మికులు రైల్వేలోని వివిధ పనులు చేస్తున్నారు. రైల్వే కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న పనులన్నీ శాశ్వత స్వభావం కల్గినవే అని వారన్నారు. ప్రతి ఏడాది రైల్వేలకు లక్షలాది కోట్లు రూపాయల ఆదాయం ఆర్జించడంలో రెగ్యులర్ సిబ్బందితోపా కాంట్రాక్ట్ కార్మికుల కృషి సైతం ఉందన్నారు. అయితే కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి మాత్రం ఘోరాతి ఘోరంగా, దారుణంగా ఉందన్నారు. కొంత మంది కాంట్రాక్టర్లు కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కి వాటిని అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారని వారు ఆరోపించారు. అనేక చోట్ల కనీస వేతనాల చట్టం కంటే అత్యల్పంగా వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. నిబంధనల ప్రకారం వేతనాలు ఇవ్వరు, పిఎఫ్, ఇఎస్ఐల కోసం రికవరీ చేసిన సొమ్ము డిపాజిట్ చేయరు, కొందరు చేసే మోసాలు, అక్రమాల మధ్య రైల్వే కాంట్రాక్టు కార్మికుల బ్రతుకులు, సుడిగాలిలో దీపంలా ఉన్నాయన్నారు. అలాగే జీవితాల్లో అక్రమంగా కోతలకు పాల్పడుతున్నారు. పే స్కేలు గుర్తింపు క ఆర్డులు, నియామక పత్రాలు ఇవ్వకుండా కొంత మంది వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. సంధర్భానుసారం పనులు, కాంట్రాక్టు మారినా పాత కార్మికులను పనుల్లో కొనసాగనివ్వకుండా అనేక అక్రమ పద్దతులకు కాంట్రాక్టర్స్ పాల్పడుతుంటే కార్మికులెవరైనా ప్రశ్నిస్తే ఉద్యోగాల నుంచి తొలగింపులు, కక్షసాధింపు చర్యలు బెదిరింపులు నిత్యకృత్యంగా ఉన్నాయన్నారు. కార్పోరేట్ సంస్థలకు పెట్టుబడి దారులకు లక్షల కోట్ల రూపాయలు పన్నుల్లో రాయితీలు, వారి బ్యాంకు రుణాల మాఫీ, వారి లాభాలు మరింత పెంచుకోవడానికి బిజేపి ప్రభుత్వం తోడ్పడింది. యజమానులకు అనుకూలంగాను, కార్మికుల శ్రమను మరింత దోపిడి చెయ్యటానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలను మార్చి 4లేబర్ కోడ్లు తెచ్చింది. సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు, కనీస వేతనాలు అమమలు ఉద్యోగ భద్రత లేబర్ డిపార్ట్‌మెంట్‌లో సంప్రదింపు హక్కు తదితరమైనవన్నీ ఇకపై కనుమరుగువుతాయి. యాజమానులు తమ ఇష్టాను సారం కార్మికులను పనుల నుంచి తొలగింపు, కార్మికుల ఉపాధి ప్రమాదంలో ఉన్నది, రైల్వే స్వదేశీ, విదేశీ కార్పోరేట్ సంస్థల కమ్మేస్తున్నది. కొత్త ఉద్యోగాలు లేవి కాల్పించకుండా నిరుద్యోగుల సంఖ్య పెంచుతున్నది. బిజెపి ప్రభుత్వం యొక్క, ప్రైవేటీకరణ విధానాల ప్రభావం మన రైల్వే రంగంపై కూడా పడింది. నేడు రైల్వేలో 12.5 లక్షల మంది పర్మినెంట్ సిబ్బంది, మరో ఎనిమిది లక్షల మ ంది కాంట్రాక్ట్ కార్మికులు ఉంటే సగానికి సగం తగ్గించడానికి ప్లానులు రూపొందించి అమలుపరుస్తున్నది. అందుకనుగుణంగా 40 శాతం ఖాళీగా పర్మినెంట్ పోస్టుల రద్దు చేసి కాంట్రాక్ట్ సిబ్బందిని కూడా 25 శాతం నుంచి 50 శాతం వరకు కుదించాలని ఇటీవలే రైల్వే బోర్డు ఆదేశాలిచ్చింది. వెంటనే కాంట్రాక్టర్స్, కాంట్రాక్టు కార్మికులను చాలా మందిని తొలిగించి కార్మికుల ఉపాధిని పోగొట్టి కడుపు కొడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు చైర్మన్/సిఇఒలకు వారు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సంబంధిత అధికారుల ద్వారా పంపారు. ఈ విషయమై తమరు జోక్యం చేసుకొని రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధి కాపాడి వారికి ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, తిమ్మప్ప, జకీర్, ఓబులేషు, షాషా, సురేంద్ర రామునాయక్, రైల్వే వర్కర్స్ యూనియన్ నాయకులు మురళీ, వెంకటేష్, అనిల్, హరిబాబు, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడిని హత్య చేసిన ముగ్గురికి జీవిత ఖైదు

**అనంతపురం మహిళా కోర్టు తీర్పు**

**దర్యాప్తు అధికారి, అడిషనల్ పిపి, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ**

**అనంతపురం, జులై 29 ప్రభాతవార్త బ్యూరో:** ఆ నలుగురు స్నేహితులు, చిన్నచిన్న దొంగతనాలు చేయడం వీరికి రివాజు, వీరిలో పోలీసులకు ఒకరు చిక్కారు. మిగతా ముగ్గురు గురించి పోలీసులకు చెప్పడంతో స్నేహితుడని చూడకుండా నమ్మించి కర్కశంగా మిగతా ముగ్గురు హతమార్చారు. కళ్యాణదుర్గం యుపిఎస్ పోలీస్‌స్టేసన్ పరిధిలో జరిగిన ఈ హత్య కేసులో అనంతపురంకు చెందిన మారుతి, హనుమంతు, స్వర్ణరాజులకు జీవత ఖైదు విధిస్తూ అనంతపురం మహిళా కోర్టు జడ్జి శోభారాణి సోమవారం తీర్పు వెలువరించారు. వివరాలు.. జీవత ఖైదు పడిన ఈ ముగ్గురు, అనంతపురంకు చెందిన భీమేష్ మంచి స్నేహితులు, వీరంతా కలిసి చిన్నచిన్న దొంగతనాలు చేసేవారు. ఈక్రమంలో భీమేస్ పోలీసులకు చిక్కాడు, మిగతాముగ్గురు దొంగతనాలలో పాలు పంచుకున్నట్లు పోలీసులకు తెలియజేశారు.

ఈ విషయంలో కోపం పెంచుకున్న ముగ్గురూ భీమేష్‌ను 2015 ఫిబ్రవరి నెలలో కళ్యాణదుర్గం పట్టణ శివార్లలోని ధర్మవరం రోడ్డు సమీపంలో ఉన్న ఓ మామిడి తోటలోకి తీసుకెళ్లి ముగ్గురూ కలిసి తలపై రాయితో మోది శవం గుర్తు పట్టని విధంగా చంపేశారు. అప్పటి ఎస్సై జయనాయక్ హత్య కేసు నమోదు చేశారు. అప్పటి సిఐ మన్సుర్దీన్ దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన అనంతపురం మహిళా కోర్టు జడ్జి ముగ్గురికి జీవితఖైదు విధించారు. చెరో రూ.5 వేలు జరిమానా విధించారు.

ఈ కేసులో అడిషనల్ పిపి సృజన ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. డిసిఆర్‌బి సిఐ సుబ్రహ్మణ్యం, పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఏఎస్సై శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ సొరెడ్డి, కానిస్టేబుల్ కృష్ణమోహన్‌లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి, నింధితులకు శిక్ష పడేందుకు తమవంతు కృషి చేశారు. వీరందరిని జిల్లా ఎస్పీ కెవి. మురళీకృష్ణ అభినందించారు.

# బిఐఎస్ ప్రామాణికతపై అవగాహన సదస్సు

**విజయవాడ, జులై 29, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలల విద్యార్థులకు మరింత ఆరోగ్య పౌష్టిక ఆహారం అందించేలా బిఐఎస్ ద్వారా రూపొందించిన ప్రమాణాలపై అవగాహన కార్యక్రమం సోమవారం విజయవాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమీషనర్ ఆఫ్ స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ మరియు సమగ్ర శిక్షణస్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ బిఐఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ఉపాధ్యాయులు మరియు ఆహార విక్రయదారులకు భారతీయ ప్రమాణాల ప్రకారం ఎలాంటి పరిశుభ్రమైన మరియు ఆహార భద్రతను నిర్వహించాలనే దానిపై అవగాహన కల్పించడం ముదావహమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు 80వేల మంది ఆహార నిర్వహకులకు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ ఇవ్వడానికి బిఐఎస్ ప్రమాణాలను ఉపయోగిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్విజ్ నిర్వహించి విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో బిఐఎస్ సైంటిస్ట్, సీనియర్ డైరెక్టర్ మరియు హెడ్ ఎంఎజె వినోద్, బిఐఎస్ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బిఐఎస్ క్వాలిటి కంట్రోల్‌పై పలు విభాగాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలల్లో పిల్లలకు ఆహారం తయారు చేసే వారికి గవర్నమెంట్ టీచర్లకు తయారీ విధానంపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.




సదస్సులో ప్రసంగిస్తున్న బి శ్రీనివాసరావు

కార్యక్రమంలో బిఐఎస్ అధికారులు భావన్నారాయణ, కృష్ణవీర్ , అనేక జిల్లాల గవర్న మెంట్ టీచర్స్, ఫుడ్‌కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.

# దుర్గమ్మకు ద్వారకా తిరుమల నుంచి ఆషాడం సారె

**ఇంద్రకీలాద్రి, జులై 29, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి వద్దనుండి ఆషాడం సారె సోమవారం అందించారు. ద్వారకా తిరుమల ప్రధానార్చకులు భాను, ఏఇఓ దుర్గారావు, ఇఒతర అదికారులు బృందం ఆషాడం సారె సమర్పించడానికి దుర్గమ్మ ఆలయానికి చేరుకోగా అక్కడ ఇఓ కెఎస్ రామారావు మంగళవాయిద్యాలు, మేళతాళాలు, మంత్రపఠనాలతో ఘన స్వాగతం పలికి దుర్గమ్మ వారి దర్శనానినకి ఏర్పాట్లు చేశారు. అనంతరం సారెను 6వ అంతస్తులోని దుర్గమ్మవారి వద్ద వుంచి పూజించారు. ద్వారకా తిరుమల నుండి వచ్చిన బృందానికి వేదాశీస్సులు, ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందించారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమల దేవస్థానం బృందం దుర్గమ్మ ఆలయ ఇఓ కెఎస్ రామారావును సత్కరించి ఆయనకు ద్వారకా తిరుమలవాసుని ప్రసాదాలు, మెమొంటో అందించారు.



ద్వారకా తిరుమల దేవస్థానం బృందానికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఓ, కెఎస్ రామారావుకు ద్వారకా తిరుమలేశుని జ్ఞాపికనందిస్తున్న దృశ్యం, పూజలు నిర్వహిస్తున్న భక్తబృందాలు

**స్వర్ణతాపడం పనులకు 5లక్షలు విరాళం:** దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు గుంటూరుకు చెందిన ఎన్ సాయివీణ మరియు కుటుంబసభ్యులు రు.5లక్షల విరాళాన్ని సోమవారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు,ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**భక్తిశ్రద్దలతో ఆషాడం సారె:** దుర్గమ్మవారికి భక్తిశ్రద్దలతో భక్తబృందాలు సోమవారం ఆషాడం సారెను సమర్పించారు. మొత్తం 23 బృందాలవారు వెరసి 900మంది భక్తులు సారె సమర్పించారు.

**దుర్గమ్మ సేవలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి:** దుర్గమ్మను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి కార్తిక్ సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**దుర్గమ్మకు ఇంజనీరింగ్ విభాగం ఆషాడం సారె సమర్పణ:** దుర్గమ్మకు ఆలయంలోని ఇంజనీరింగ్ విభాగం ఆషాడం సారెను సోమవారం సమర్పించారు. ఇఓ కెఎస్ రామారావు కార్యక్రమంలో పాల్గొని జమ్మిదొడ్డి వద్ద పూజలు నిర్వహించి కనకదుర్గానగర్ మీదుగా ఊరేగింపుగా సారెను అమ్మవారి ఆలయానికి తీసుకురాగా అక్కడ మంగళవాయిద్యాలు, వేదమంత్ర పఠనాలతో ఘన స్వాగతం పలికి అమ్మవారి చెంతకు తీసుకెళ్లారు. అమ్మవారి దర్శనానంతరం మహామండపంలోని 6వ అంతస్తుకు వెళ్ళి అక్కడ శ్రీ అమ్మవారి వద్ద ఆషాడం సారెనుంచి పూజలర్పించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం లింగం రమాదేవి, కోటేశ్వరరావు, రవీంద్రనాద్ ఠాగూర్, బొప్పన అశోక్ కుమార్, సిహెచ్ సునీల్, మస్తానయ్య, మాదాలవిజయకృష్ణ, ఎఇఓలు చంద్రశేఖర్, సుధారాణి, ఎన్‌రమేష్, జంగం శ్రీని వాస్, వైదిక సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# గంగ రిజర్వాయర్ వద్ద ప్రమాదం

>> వాట్సాప్ ద్వారా పంపారు. ఈ ముగ్గురు యువకులు ఈత కోసం వెళ్లి తిరిగి రాత్రి ఇంటికి చేరలేదు. తల్లిదండ్రులు స్నేహితుల ద్వారా ఆరా తీశారు. సెల్ఫీ ద్వారా చల్లబసాయిపల్లె రిజర్వాయర్ వద్ద ఉన్నారని గుర్తించి కుటుంబసభ్యులు మైదుకూరు, దువ్వూరు పోలీసులను ఆశ్రయించారు. రిజర్వాయర్ సమీపంలోనే సెల్‌ఫోన్‌లు, దుస్తులు ఆధారంగా గుర్తించి నీటిలో గల్లంతైనట్లు నిర్ధారణకు వచ్చారు. వెంటనే చిన్న సింగనపల్లెలో ఉన్న చాపలు బట్టే వారిని పిలిపించి బోట్ల ద్వారా వెతికించారు. అలాగే అగ్నిమాపక శాఖకు చెందిన సిబ్బంది కూడ గాలింపు చర్యలు చేపట్టారు. చాపాడు మండలం ఖాదర్‌పల్లె గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లను కూడ రప్పించారు. అనంతరం చిన్నసింగనపల్లెకు చెందిన చేపలు పట్టేవారి వలలకు రెండు మృతదేహాలు లభించాయి. అలాగే ఖాదర్ పల్లెకు చెందిన గత ఈతగాడు ఒక మృతదేహాన్ని వెలికితీశాడు. ముగ్గురు మృతదేహాలు బయటికి రాగా వారి బంధువులు, స్నేహితులు రోదించారు. సరదాగా గడింపేందుకు వెళ్లి విషాదంగా మారిపోయింది. సోమవారం ఉదయం 10గంటల నుండి గాలింపు బృందాలు గాలించగా రెండు గంటలకు ముగ్గురి మృతదేహాలు బయ టపడ్డాయి. మృతదేహాల గాలింపులో మైదుకూరు అర్బన్ సీఐ మస్తాన్, దువ్వూరు ఎస్ఐ శ్రీనివా సులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, సహకారం అందించారు. మూడు కుటుంబాలకు చెందిన ముగ్గురు యువకులు మృతి చెందడం, అలాగే చేతికి వచ్చిన వారు మరణించడంతో వారి కుటుంబంలో విషాధచాయలు అలుముకున్నారు. కేవలం సెల్ఫీ కోసం దిగి ఒకరికొరకు నీటిలో పడిపోయి ఉంటారని బావిస్తున్నారు. ఏది ఏమైన గత 10సంవత్సరాలుగా తెలుగుగంగ రిజర్వాయర్ వద్ద తరచూ ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రతి ఆదివారం అక్కడ సందర్శకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అందులో బాగంగానే ఈ యువకులు సరదాకోసం వచ్చి నీటిలో సెల్ఫీ దిగా ప్రమాద వశాత్తు మరణించారు. మృతదేహాలను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. మైదుకూరు అర్బన్ సీఐ మస్తాన్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్

**న్యూఢిల్లీ, జులై 29:** సిబిఐ దర్యాప్తు చేస్తున్న ఎక్సైజ్ పాలసీ కేసులో రెగ్యులర్ బెయిల్ కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును ఢిల్లీ హైకోర్టు సోమవారం రిజర్వ్ చేసింది. విచారణ సందర్భంగా కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వరాదని సిబిఐ వాదించింది. తమ విచారణలో కొత్త విషయాలు వెలుగు చూశాయని, వాటిని కొత్త ఛార్జిషీటులో ప్రస్తావించామని, రౌస్ అవెన్యూ కోర్టులో సోమవారం ఉదయం దానికి దాఖలు చేసామని కోర్టుకు విన్నవించింది. తమ విచారణలో కేజ్రీవాల్‌పై మరికొన్ని సాక్ష్యాలు వెలుగు చూశాయని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది. కేజ్రీవాల్ సహా ఆరుగురు వ్యక్తుల పేర్లు ఛార్జిషీటులో నమోదు చేసినట్లు అడ్వకేట్ డిపి సింగ్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఇందులో అయిదుగురిని ఇంకా అరెస్టు చేయలేదని అన్నారు. పి. శరద్‌చంద్రరెడ్డి, దుర్గేష్ పాఠక్, వినోద్ చౌహాన్, ఆశిష్ మాథుర్, అమిత్ అరోరా పేర్లు కొత్త చార్జిషీట్‌లో చోటు చేసుకున్నట్లు తెలిపారు. కంప్యూటర్‌లో సేవ్ చేసేందుకు ఎక్సైజ్ పాలసీ కాపీని విజయ్‌నాయకర్ తెచ్చినట్లు మనీష్ సిసోడియా కింద ఉండే ఐఎఎస్ అధికారి సి. అరవింద్ సాక్ష్యమిచ్చారని, ఆ సమయంలో అరవింద్ కేజ్రీవాల్ కూడా ఉన్నట్లు చెప్పారని, దానిని బట్టి ఈ కేసులో కేజ్రీవాల్ ప్రత్యక్ష ప్రమేయం ఉందనే విషయం తెలుస్తోందని సిబిఐ న్యాయవాదివాదించారు. మంత్రివర్గం నేతగా ఎక్సైజ్ పాలసీపై కేజ్రీవాల్ సంతకం చేశారని, కేసులో ప్రధాన సూత్రధారి ఆయనేనని పేర్కొన్నారు. కాగా, సిబిఐ న్యాయవాది వాదనను కేజ్రీవాల్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తోసిపుచ్చుతూ, ఢిల్లీ ముఖ్యమంత్రిపై ఎలాంటి ప్రత్యక్ష సాక్ష్యం లేదన్నారు. విజయ్ నాయకర్ ప్రధాన నిందితుడిగా సిబిఐ చెబుతోందని, అయితే సిబిఐ కేసులో ఆయనకు చాలాకాలం క్రితమే బెయిల్ వచ్చిందని వాదించారు. కేజ్రీవాల్‌ను కేసులో సూత్రధారిగా సిబిఐ వాదిస్తున్నప్పటికీ దానిపై మాట్లాడటం లేదని అన్నారు. 2021లో పాలసీని పబ్లిష్ చేశారని, ఎక్సైజ్ పాలసీ సంస్థాగత నిర్ణయమని చెప్పారు.

# పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి

## ఆగస్టు 2, 3 తేదీల్లో శిక్షణ

## ఏర్పాట్లపై కలెక్టర్లకు సిఎస్ శాంతికుమారి ఆదేశాలు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి సారించింది. దీనికి సంబంధించిన కసరత్తు మొదలు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడంలో అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. తెలంగాణలో గ్రామపంచాయతీల పదవి కాలం ముగిసి దాదారు ఆరు నెలలు అయింది. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావించిన నేపథ్యంలో ఆగస్టు 2, 3 తేదీలలో ప్రతి జిల్లా నుంచి ఐదుగురు అధికారులకు ఎన్నికలపై ఎన్నికల అధికారులను శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. పంచాయతీల్లో వార్డు మ్యాపింగ్, వార్డుల వారీగా ఓటర్ల జాబితా తదితర వాటిపై శిక్షణ ఇవ్వనున్నారు. అదేవిధంగా డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఆగస్టు 3వ తేది నుంచి ఎంసిహెచ్ఆర్‌డిలో శిక్షణ ఇవ్వనున్నారు. కాగా అసెంబ్లీ ఓటర్ల జాబితా నుంచే పంచాయతీలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారు చేయనున్నట్లు సమాచారం.



డా. సినారె చిత్రపటం వద్ద పూలమాలలతో నివాళులర్పించిన గౌరీశంకర్, బాలాచారి, నాళేశ్వరం శంకరం, తిరుపాల్ తదితరులు

# పాటే ఆరో ప్రాణంగా గేయకావ్యాలు రాసిన సినారె

## తెలుగు వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 29, ప్రభాతవార్త :** పల్లె నాకు పాటనేర్పితే పట్నం మాటనేర్పిందన్న డా. సి.నారాయణరెడ్డి భావకవిత్వపు ప్రభావం తగ్గి అభ్యుదయ సాహిత్య ప్రభావం వికసిస్తున్న వేళ తాను సాహిత్యరంగంలోకి ప్రవేశించి పాటను ఆరోప్రాణంగా చేసుకొని తొలిరోజుల్లో గేయకావ్యాలు ప్రసారని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ అన్నారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత పద్మశ్రీ డా. సి.నారాయణరెడ్డి 93వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయం రవీంద్రభారతి ప్రాంగణం కళాభారతిలోని అకాడమీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరీశంకర్ సినారె నుండి ఈతరం పట్టుదల, స్వయంకృషి, క్రమశిక్షణ, సమయపాలనలు నేర్చుకోవాలని సూచించారు. డా. నాళేశ్వరంశంకరం విశిష్ట అతిథిగా సామాజిక సందర్భాలకు అనుకూలంగా అద్భుత కవిత్వం వ్రాసారని, గజల్స్, ప్రపంచపదులు, సినారె ప్రత్యేక ముద్రతో వెలువడ్డాయన్నారు. మూడు తరాలను ఆకర్షించిన సినారె వారిలో సహృదయత, ఓర్పు, సహనం ఉన్నాయన్నారని తన ప్రసంగంలో తెలిపారు. సినారెతో తనకున్న అనుబంధాన్ని తెలుపుతూ సినీపాటల ద్వారా సినారె సాహిత్యాన్ని పామరుల దరిచేర్చారని ఆత్మీయ అతిథి డా. యాకూబ్ అన్నారు. అకాడమీ కార్యదర్శి డా. ఎన్.బాలాచారి అధ్యక్షోపన్యాసంలో పాఠశాలల్లో తెలుగును విద్యార్థులు కష్టం నేర్చుకుంటున్నారని, దాన్ని ఇష్టంగా నేర్పే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె నరసింహ, డా. రాపోలు సుదర్శన్, సోమశిల తిరుపాల్, డా. డబ్బికార్ రూప్‌కుమార్, డా. వేముల నారాయణ, డా. జయప్రకాష్, నాగభూషణం తదితర సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

# న్యాల్‌కల్‌లో కారును ఢీకొన్న టాటా ట్రక్కు

## ఇద్దరు మృతి.. ఒకరికి గాయాలు

**న్యాల్‌కల్, జులై 29, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్‌కల్ మండలంలోని హుసెల్లి శివారులో జహీరాబాద్–బీదర్ రోడ్డులో ఆదివారం అర్ధరాత్రి కారును ట్రక్కు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందగా మరొకరు తీవ్రగాయాలకు గురయ్యాడు. ఎస్ఐ రాము నాయుడు కథనం ప్రకారం.. కర్ణాటకలోని బీదర్‌కు చెందిన షేఖ్ ముఖీమ్ తన అక్క షాహేరా బేగం, బంధువులతో కలిసి హైదరాబాద్ నుంచి బీదర్‌కు కారులో (కెఎ 37యం 5096)లో జహీరాబాద్ మీదుగా వెళుతుండగా సోమవారం తెల్లవారుజాము 2.45 గంటలకు హుసెల్లి శివారులో ఎదురుగా వస్తున్న ట్రక్కు (టిఎస్ 08టి 3198) కారును బలంగా ఢీకొనడంతో కారు పల్టీలు కొట్టి నుజ్జునుజ్జయింది. అందులోని షేక్ అమన్, డ్రైవర్ సిరాజుద్దీన్, షాహేరాబేగం తీవ్రగాయాలు కాగా బీదర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే కారు డ్రైవర్ సిరాజుద్దీన్, షాహేరా బేగం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గాయపడిన షేక్‌అమన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అజాగ్రత్తగా ట్రక్కు నడిపి ఇద్దరి మృతికి కారణమైన డ్రైవర్ నరేష్‌కుమార్‌పై మృతుల బంధువు షేక్‌ముఖీమ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# భార్యను కొట్టి చంపి.. ఉరేసుకుని భర్త ఆత్మహత్య

**సిరిసిల్ల బ్యూరో, జులై 29, ప్రభాతవార్త:** క్షణికావేశంలో భార్యను కొట్టి చంపి.. ఆ తరువాత ఇంట్లోనే భర్త ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. సిరిసిల్లలోని శాంతినగర్‌కు చెందిన దూస రాజేశం (54) భార్య లక్ష్మి(50)పై దాడిచేసి చంపేశాడు.

అనంతరం రాజేశం కూడ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బలమైన ఆయుధంతో భార్య ముఖంపై దాడిచేయడంతో తీవ్రగాయాలై అక్కడిక్కడే చనిపోయింది. ఆ తరువాత రాజేశం ప్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయాడని పోలీసులు తెలిపారు. కుటుంబకలహాలే కారణమని స్థానికులు అనుకుంటున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ సంస్థల నుంచి రూ. 21వేల కోట్ల సింగరేణి బకాయి ఇప్పించండి

## సిపిఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** తెలంగాణ జన్కో విద్యుత్ సంస్థ నుంచి 21వేల కోట్ల సింగరేణి బకాయిలు ఇప్పించాలని సిపిఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీలో పద్దులపై చర్చలో పాల్గొంటూ కొత్తగూడెంలో మూతపడిన విద్యుత్ కేంద్రం స్థలాలను ఉపయోగించుకొని విద్యుత్‌ఉత్పాదన చేపట్టాలని అక్కడ కిన్నరేసాని రిజర్వాయరు అందుకే కట్టారని నీరు బొగ్గు యాష్‌పాండ్ వంటి వనరులు ఉన్నాయని ఆయన తెలిపారు.సబ్‌క్రిటికల్ టెక్నాలోజి వాడిన మంత్రి ఎంత సమర్థించుకున్నా తగదని ఆ అంశంపై విచారణ జరిగి అవినీతి బయటకు తీయాల్సిందే అని అన్నారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు స్థల ఎంపిక సరైనది కాదని అక్కడ బొగ్గు కూడా లేదన అన్నారు. కడపలో నీరు బొగ్గులేకున్నా థర్మల్ పవర్ ప్లాంట్ కట్టారని విజయవాడలో కట్టారని బిఆర్ఎస్ చేస్తున్న వాదన అర్థరహితమని ఆయన కొట్టివేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా ఎస్ఇలుగా పదోన్నతు పొందిన వారిని డిఇలుగా డిమోషన్ ఇచ్చారని దీనివల్ల165 మందికి అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. ఆర్టిజన్‌లకు ఇపిఎఫ్ కాకుండా జిపిఎఫ్ ఇవ్వాలని ఆయన కోరారు. సింగరేణిలో 12వేల కోట్ల అవినీతి జరిగిందని కూనంనేని ఆరోపించారు. గతంలో తాను చెప్పానని విచారణ కమిటి కూడా వేయాలని ఆయన కోరారు. విద్యుత్,సింగరేణి కలిపి విచారణ చేయాలని కోరారు.సింగరేణిని కార్మికులను కాపాడుకోవడం మన బాధ్యత అని ఆయన అన్నారు.

# పట్టణాలకు మెరుగైన వసతులే ప్రభుత్వ లక్ష్యం

## అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పద్దులో పేర్కొన్న ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** పట్టణవాసులందరికి ఉత్తమైన జీవన పరిస్థి తులు కల్పించడమే ప్రభుత్వం లక్ష్యం. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం పేర్కొన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన పద్దులను సోమవారం శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరఫున ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో ఉన్న 142 పట్టణ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి అథారిటీలలోనూ అభివృద్ధి, మరిన్న సదుపాయాలు ఏర్పాటు చేయడం కోసం రూ.15533,21,44,000ని ప్రవేశపెట్టారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రహదారుల ఏర్పాటు, సురక్షిత తాగునీటి సరఫరా, మురుగు, వ్యర్థ జలాల ఘన వ్యర్థాల శాస్త్రీయ విధానంలో నిర్మూలించడం, శాఖాహార- మాంసాహార మార్కెట్‌లు, శ్మశానాల ఏర్పాటు, వీధి దీపాల నిర్వహణ, అం దరికి మరుగుదొడ్లు, అన్ని అవసరాలను తీర్చడమే ప్రభుత్వం లక్ష్యంగా పర్కొన్నారు.

ప్రభుత్వం, రాష్ట్ర ఆర్థిక సంఘం(పట్టణ ప్రగతి) కింద 142 యుఎల్‌బిలు, జిహెచ్‌ఎంసికి అభివృద్ధి పనుల కోసం, మున్సిపాలిటీలకు సహాయం కింద 2024-25లో రూ.1380 కోట్ల రూపాయలను కేటాయించింది. అంతే కాకుండా స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ రాష్ట్ర వాటాలో భాగంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రజామరుగుదొడ్లు, ఎస్‌టిపిల సంస్థాపన, రెండు క్లస్టర్‌లలో భాగంగా వరంగల్, కరీంనగర్‌కు సంబంధించి రాష్ట్ర వాటా కింద రూ.5కోట్ల రూపాయలను కేటాయించారు. అదేవిధంగా స్వచ్ఛ్ భారత్‌లో కేంద్ర వాటా కింద రూ.226కోట్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో సమీకృత మార్కెట్లులను నిర్మాణం చేయడం కోసం రూ.100కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా 141 పట్టణ స్థానిక సంస్థలలో రూ.రూ.75కోట్లు ఖర్చు చేయనున్నారు. కొత్తగా ఏర్పాటు అయిన మున్సిపాలిటీలలో రహదారులు, డ్రైన్లు, పార్కులు, ప్లే గ్రౌండ్‌లు, జంక్షన్‌ల కోసం రూ.5కోట్ల రూపాయలు, జిహెచ్‌ఎంసి,



రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో ఆరోగ్య కార్యకలాపాల అమలు కోసం రూ.20కోట్ల ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా కరీంనగర్, నిజామబాద్, రామగుండం కోసం రూ.50కోట్లు, ఖమ్మం మున్సిపాలిటీలకు రూ.30కోట్లు, వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కోసం రూ.50కోట్లు, ఈ సేవా కేంద్రాలు, కంప్యూటరైజేషన్ కోసం రూ.8కోట్లు, దీన్ దయాల్ యోజన, నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ కోసం రూ.9.5కోట్లు, వడ్డీలేని రుణాల కోసం రూ.142 కోట్లు కేటాయించారు.

ఇక హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డుకు రూ.3385కోట్లు కేటాయించగా, అందులో రుణాల కోసం రూ.635కోట్లు, అభివృద్ధి పనుల కోసం రూ.1450 కోట్లు, సుంకిశాల ప్రాజెక్టు కోసం రూ.1000కోట్లు, ఉచిత నీటి సరఫరా పథకంలో తిరిగి చెల్లింపుల కోసం రూ.300కోట్లు కేటాయించారు. ఖులీ కుతుబ్ షా పట్టణాభివృద్ధికి రూ.1337.51కోట్లు కేటాయించడగా, హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.500 కోట్లు, ఓఆర్ఆర్ ప్రాజెక్టు కోసం రూ.200కోట్లు, ల్యాండ్ పూలింగ్ కోసం రూ.10కోట్లు కేటాయింపులు చేశారు.

హైదరాబాద్ మహానగర పాలక సంస్థకు రూ.2693 కోట్లు కేటాయింపు చేశారు. మోటార్ వాహనాల పన్ను రూపంలో వచ్చే మొత్తం, వృత్తి పన్ను, భూసేకరణ గ్రాంట్లు, వేతనాలు, అభివృద్ధి మొత్తాలను కలిపి ఈ మొత్తాలను కేటాయించారు. మెట్రోరైల్ అభివృద్ధిలో భాగంగా రుణాల కింద రూ.500కోట్లు, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీకి రూ.100కోట్లు, పాతనగరానికి కనెక్టివిటీ కోసం రూ.500కోట్లు, మల్టీమోడల్ సబర్బన్ రైల్ కోసం రూ.50 కోట్లు కేటాయింపులు జరిగాయి.

# విద్యుత్‌పై అవినీతిని నిగ్గు తేల్చేందుకు హౌస్ కమిటీ వేయండి

## సవాళ్లు.. ప్రతి సవాళ్లు కాదు

## స్మార్ట్ మీటర్ల పేరిట కేంద్రాన్ని బద్నాం చేయొద్దు

## అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** విద్యుత్ అంశంలో అవినీతిపై కాంగ్రెస్, బిఆర్ఎస్ రాజీనామాలంటూ అసెంబ్లీలో విమర్శలు ప్రతి విమర్శలతోనే సరిపోతున్నదని ప్రజాసమస్యలు పక్కనబెట్టి వ్యక్తిగత దూషణలు చేసుకోవడం కంటే హౌజ్‌కమిటీ వేసి విచారణ చేస్తే నిజం తెలుతుందని కామారెడ్డి నియో జకవర్గం బిజెపి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. సోమ వారం



అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఉదయ్ స్కీమ్ స్మార్ట్ మీటర్లను ముందు పెట్టి కేంద్రప్రభుత్వాన్ని బద్నాం చేయడం తగదని ప్రస్తుతం అంతా ప్రీపెయిడ్ ద్వారానే సేవలు పొందుతున్నామని ఆయన గుర్తుచేశారు. స్మార్ట్ మీటర్లు పెట్టినా ఉచితంగా రైతుకు రాష్ట్రప్రభుత్వం ఇవ్వవచ్చని ఆయన అన్నారు. వ్యవసాయ కనెక్షన్‌లకు కొత్తలైన్ వేయడానికి రైతులు డబ్బులు చెల్లించు కోవాల్సి వస్తున్నదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రైతుకు కావాల్సిన విద్యుత్ లభించడంలేదు అని ఆయన ఆరోపించారు.

విద్యుత్ కోసం ఎన్ని కోట్లు కేటా యించామనే లెక్కలు కాదు రైతుకు అవసరంకు నిరంతరం కరెంటు సరఫరా చేస్తున్నామా అనేది ముఖ్యం అని ఆయన అన్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటైనా పాత జిల్లా కేంద్రంలోనే విద్యుత్ డిపోలు ఉండటంతో ట్రాన్స్ ఫార్మర్లు కొత్తజిల్లాకు సకాలంలో ఇవ్వడంలేదని కొత్తజిల్లాలో కూడా ఎలక్ట్రిక్ డిపోలు ఏర్పాటు చేయాలని కోరారు. డిడిలు కట్టినా ట్రాన్స్‌ఫార్మర్లు రావడంలేదని యేడాది నుంచి ఆరునెలలు పడుతున్నదని అన్నారు. దీనితో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఆర్టిజన్ మీటర్లు రీడింగ్ తీసేవారు చాలా శ్రమదోపిడికి గురువతున్నారని అన్నారు.

అన్‌మ్యాన్డ్ ఆర్టిజన్స్ పేరుతో ఎన్‌పిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్‌లో కొత్తరకం బానిసలుగా కార్మికులను మార్చినారని ఆవేదన చెందారు. మీటర్ రీడింగ్ తీసేవారి నుంచి మొదలు కొని చిరు ఉద్యోగులను పర్మనెంట్ ఉద్యోగులుగా వారి సేవలను క్రమబద్ధీకరణచేయాలని కోరారు. తెలంగాణలో అనేక పట్టణాలలో ఇళ్ల సమీ పం నుంచి పోతున్న హైటెన్షన్ వైర్లను తొలగించాలని సూచించారు.

రాజకీయాలకు కొత్తకాదు కానీ సభకు మాత్రమే కొత్తని అన్నారు. సభలో 50 మంది కొత్తగా వచ్చామని కొత్త సభ్యులు సీనియర్‌ల నుంచి నేర్చుకునేలా సభ ఉండాలని ఆయన కోరారు. సభ తీరుచూస్తే విమర్శలు ప్రతివిమర్శలకు మాత్రమే పరిమితమైందని ఆయన ఆవేదన చెందారు.

# పాఠశాల విద్యకు పెరిగిన బడ్జెట్

## జీతాలకు కాకుండా మిగిలేది రూ. 925 కోట్లే

## ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న ఎన్‌రోల్‌మెంట్

## అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పద్దుల్లో పేర్కొన్న ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం వివిధ ప్రభుత్వ శాఖల పద్దుల గురించి చర్చ కోసం నివేదికలను ప్రవేశపెట్టారు. అందులో భాగంగా విద్యాశాఖకి సంబంధించిన పద్దును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరఫున ఐటీ,పరిశ్రమలు,అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు.రాష్ట్రంలో ఈ ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో పాఠశాల విద్యకి గత ఏడాది కంటే నిధుల రీత్యా అదనంగా కేటాయింపులు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పాఠశాల విద్యకి రూ. 14,488.25 కోట్లను కేటాయించింది. ఈ ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 15591.29 కోట్లను కేటాయించింది. గత ఏడాది కంటే ఈ ఏడాది అదనంగా రూ. 1103 కోట్లను కేటాయించారు. గత ఏడాది పాఠశాల విద్యకి రూ. 14488.25 కేటాయించగా.. రూ. 14333.88 కోట్లను ఖర్చు చేశారు. అయితే ఈ ఏడాది రూ. 15591 కోట్లను కేటాయించారు. పాఠశాల విద్యకి కేటాయించిన నిధుల్లో 80 శాతానికిపైగా వేతనాలకే ఖర్చు కానుంది. వేతనాలకి రూ. 13,885 కోట్లు ఖర్చు కానుంది. వేతనాలు, నిర్వహణ ఖర్చులు పోనూ నికరంగా విద్యార్థుల కోసం ఉపయోగించేది కేవలం రూ. 925.73 కోట్లు మాత్రమే.

**గత మూడేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న ఎన్‌రోల్‌మెంట్..**

రాష్ట్రంలో గత మూడేళ్లుగా ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. ప్రైవేటు స్కూల్స్ లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2021-22 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 30,78,189 మంది చేరగా.. ప్రైవేటు స్కూల్స్‌లో 28,67,895 మంది చేరారు. అదే 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ స్కూల్స్‌లో 28,80,809 మంది చేరగా.. ప్రైవేటు పాఠశాలల్లో 30,17,877 మంది చేరారు. ఇక గత ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో 26,36,630 మంది చేరగా.. ప్రైవేటు స్కూల్స్‌లో 34,05,430 మంది చేరారు. గత ఏడాది రాష్ట్రంలో 60,42,060 మంది విద్యార్థులు చేరారు.

# 'గొర్రెల కాపరులకు 2 లక్షల బదలీ ఎప్పుడు చేస్తారో సిఎం ప్రకటించాలి'

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల కాపరులకు 2 లక్షల నగదు బదలీ ఎప్పుడు చేస్తారో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. లేని పక్షంలో ఆగస్టు 2 తేదీ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని, మంగళవారం నుంచి చైతన్య కార్యక్రమాలు చేపడతామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎండగడతామని సంఘం హెచ్చరించింది. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోచబోయిన శ్రీహరియాదవ్, మారం తిరుపతియాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో యాదవులు, కురుమల సంక్షేమానికి నిధులు కేటాయించలేదని ఆరోపించారు.



# బిఆర్ఎస్ పుట్టిందే అబద్ధాల పునాదులపై

## హరీశ్‌రావు అసత్యపు ప్రచారాలు మానుకోవాలి

## అసెంబ్లీ మీడియా పాయింట్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి హరీశ్‌రావు అసత్యలు ప్రచారం చేస్తున్నాడని ..బిఆర్ఎస్ పుట్టిందే అబద్దాల పునాదులపై అని పలువురు కాగ్రెస్ ఎమ్మెల్యేలు విమర్శించారు. ఈమేరకు సోమవారం అసెంబ్లీ మీడియా పాయిట్ వద్ద పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి, భూపాల్‌పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, వర్ధన్నపేట్ ఎమ్మెల్యే నాగరాజు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడారు. ఈసందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ అబద్దాల పునాధులపై పుట్టిందన్నారు. హరీశ్‌రావు పది అబద్దాలు చెప్పి ఒక నిజం చెప్తాడన్నారు. మోటార్లకు మీటర్లు పెడతామని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందాలను సిఎం బటయ పెట్టాడన్నారు. మేడిగడ్డ కుంగిపోతే ప్రతిపక్షాలు, మీడియా వెళ్లకుండా పోలీస్ బందోబస్తు పెట్టిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ నీళ్లు నిల్వచేయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ స్పష్టం చేసిందని పిక్నిక్‌లా కెటిఆర్, హరీష్‌రావు మేడిగడ్డకు పోయి వచ్చారని .మేడగడ్డ దుస్థితికి హరీష్‌రావు కారణం కాదా అని ప్రశ్నించారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కాంగ్రెష్ ప్రభుత్వం కట్టిందని, దిగువన ఉన్న బ్యారేజీలను నింపి రైతులకు నీళ్లు అందిస్తామన్నారు. అసెంబ్లీలో ఓడించినా లోక్‌సభలో డిపాజిట్స్ పోగొట్టినా సిగ్గురావడం లేదన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వ మోసాలను తమ సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో బయటకు తీసుకువస్తున్నారు. అసెంబ్లీలో మాట్లాడలేక హరీష్‌రావు మీడియాతో చిట్‌చాట్‌లు చేస్తున్నాడని మండిపడ్డారు. అబద్దాలకు హరీష్‌రావు కేరాఫ్ అడ్రస్‌గా తయారయాయడని..జైపాల్‌రెడ్డి గురించి మాట్లాడే స్థాయి ఆయనకు లేదన్నారు. తెలంగాణ ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించింది జైపాల్‌రెడ్డి అని గుర్తుచేశారు. భూపాల్‌పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ..అబద్దాన్ని నిజం చేయడం కెసిఆర్ కుటుంబం దిట్ట అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు లక్ష కోట్లు ఖర్చుచేసి ఒక్కక ఎకరానికి నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టిన ప్రాజెక్ట్‌ల నీళ్లే ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు. తల కిందికి పెట్టి ,కాళ్లు పైకి పెట్టినా, తెలంగాణ,ప్రజలు బిఆర్ఎస్ నేతలను నమ్మరని నొక్కి చెప్పారు. వర్ధన్నపేట్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతిపక్ష హోదాను బిఆర్ఎస్ నిలబెట్టుకోవాలన్నారు. ఇక తెలంగాణ పోలీసులపై అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. గత ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీస్ పేరుతో వ్యవస్థను పాడుచేసిందని వ్యక్తిగత విభేదాల కారణంగా అక్కడక్కడ హత్యలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో మంథనిలో నడిరోడ్డుపై న్యాయవాద దంపతులను దారుణంగా హత్య చేశారన్నారు. 2011లో అక్బరుద్దీన్‌పై దాడి జరిగినప్పుడు పోలీసులే కాపాడిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు.

# హామీలు ఆకాశంలో.. కేటాయింపులు పాతాళంలో..

## బడ్జెట్‌పై బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆకాశం మీద, కేటాయింపులు పాతాళంగా కనిపిస్తున్నాయని బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ గత పది సంవత్సరాలుగా ప్రవేశపెట్టినప్పుడు పేపర్‌పులి లాగా తీరా ఆర్థిక సంవత్సరాంతాల్లో లెక్కల తీస్తే పిల్లిలాగా మ్యావ్‌మంటోందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అప్పులు పెంచే బడ్జెట్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన విడుదల చేసిన సోషియో ఎకనామిక్ ఔట్‌లుక్ డాక్యుమెంట్



సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధికార ప్రతినిధి రాణిరుద్రమ

వివరాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు తెలంగాణ ప్రజల తలసరి అప్పు రూ.1,76,000కోట్లు అన్నారు. ఈ సంవత్సరం 2024-25 బడ్జెట్‌లో బడ్జెట్ అప్పులు రూ.70,000 కోట్లుగా తెలంగాణ ప్రభుత్వం చూపించింది. బడ్జెటేతర అప్పులు, పన్నేతర ఆదాయంలో భాగంగా వచ్చే ఆస్తుల తనఖా అప్పులతో కలుపుకుంటే ఇంకో రూ.30,000 కోట్లు అప్పులు తీసుకున్నారు. ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పొందు పరిచిన లెక్కల ప్రకారం రూ. 1,00,000 కోట్లు అప్పులు చేయబోతు న్నారన్నారు. ఈ లెక్కల సంవత్సరం పూర్తయ్యేలోపు తలసరి అప్పు రూ.2,00,000కోట్లు దాట బోతుందన్నారు. ఎన్నికల హామీల్లో విద్యకు, మహిళలకు, ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తామని కేటాయించిన సొమ్ము హామీలను ఆకాశం మీద ఉందన్నారు. పన్నేతర ఆదాయం రూ.32,508 కోట్లుగా చూపించారని, ఆ సొమ్ము ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించారు. బడ్జెట్ దివాలా కోరు బడ్జెట్‌లా ఉందన్నారు.

# 'విభజన' హామీల అమలులో కేంద్రం విఫలం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎన్.బాలమల్లేశ్

## మండలాల సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశం

**శామీర్‌పేట, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్ర విభజన హామీలను అమలు పర్చటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.బాలమల్లేశ్ విమర్శించారు. సోమవారం శామీర్‌పేటలోని మినీ స్టేడియం ప్రాంగణంలో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశం డిజి నరేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎన్.బాలమల్లేశ్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలను అమలు చేయటంలో ప్రధాని నరేంద్రమోదీ ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట్‌లోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింది ప్రత్యేక నిధులు కేటాయింపు, ప్రభుత్వ సంస్థల ఆస్తుల పంపిణీ ఇలాంటి ఏ ఒక్క హామీని కేంద్రం అమలు పర్చలేదని అన్నారు. గతంలో తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు



శామీర్‌పేటలో జరిగిన సిపిఐ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎన్.బాలమల్లేశ్, పాల్గొన్న జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ తదితరులు

డబుల్‌బెడ్ ఇళ్లు ఇవ్వటంలో, దళితులకు మూడు ఎకరాల భూపంపిణీలోనూ విఫలమైనట్లు ఆయన ఆరోపించారు. మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని, రైతాంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

**రెండు మండలాలకు సిపిఐ కార్యదర్శులుగా డిజి నరేంద్రప్రసాద్, టి.రాములుగౌడ్ ఎన్నిక**

ఈ సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో శామీర్‌పేట మండల సిపిఐ కార్యదర్శిగా డిజి నరేంద్రప్రసాద్, మూడు చింతలపల్లి మండల సిపిఐ కార్యదర్శిగా టి. రాములుగౌడ్ ఎన్నిక య్యారు. సోమవారం శామీర్‌పేటలో జరిగిన ఈ సమావేశంలో మండల సిపిఐ కమిటీలను కూడ ఎన్నుకున్నారు.

# 'మిస్టర్‌బచ్చన్' టీజర్ లాంచ్ ఈవెంట్

మాస్ మహారాజా రవితేజ, హరీష్‌శంకర్, టీజీ విశ్వప్రసాద్, పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ 'మిస్టర్ బచ్చన్' ఎక్స్‌ప్లోజివ్ టీజర్ లాంచ్. మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్‌శంకర్ మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' పై అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. షో రీల్ హ్యూజ్‌బజ్ క్రియేట్ చేసింది. మొదటి రెండు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. రిలీజ్ డేట్ సమీపిస్తున్న కొద్దీ మేకర్స్ ప్రమోషన్స్‌లో దూకుడు పెంచారు. 80,90 ఎస్‌లో టిడికె 120 నిమిషాల క్యాసెట్‌ల నాస్టాల్జిక్‌ని గుర్తు చేస్తూ టీజర్ ప్రారంభమవుతుంది. రవితేజ భాగ్యశ్రీ బోర్స్‌ల స్వీట్ అండ్ డిలైట్‌ఫుల్ రొమాంటిక్ సీక్వెన్స్ మెస్మరైజ్ చేస్తుంది. తర్వాత టీజర్ రవితేజఫోకస్ చేస్తూ, అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ తన టీంతో, పవర్‌ఫుల్ వ్యక్తిపై రైడ్‌కి లీడర్‌షిప్ వహించే ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్‌గా అద్భుతంగా ప్రజెంట్ చేసింది. హరీష్‌శంకర్ నాస్టాల్జిక్ చార్మ్‌గా మలిచారు. జగపతిబాబు పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. రోమాన్స్, యాక్షన్, ఎంటర్‌టైన్మెంట్ బ్లెండ్‌తో మిస్టర్‌బచ్చన్ మెమరబుల్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి సిద్ధంగా ఉన్నారని టీజర్ సూచిస్తుంది. బ్రహ్మకడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్న ఈ సినిమా జ్వల్ కులకర్ణి ఎడిటింగ్. టిజి విశ్వప్రసాద్ గ్రాండ్‌గా నిర్మించిన 'మిస్టర్ బచ్చన్' ఆగస్ట్ 15న విడుదల కానుంది. టీజర్ లాంచ్ సందర్భంగా ప్రెస్‌మీట్‌లో మిస్టర్‌బచ్చన్ టీం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

**హరీష్‌గారు ఇందులో గెస్ట్ అప్పీరెన్స్ చేశారా? ఇందులో రవితేజని అమితాబ్ ఫ్యాన్‌గా ఎలా చూపించబోతున్నారు?**

చేశాను. అది పోస్టర్‌వరకే పరిమితం.

**మిరపకాయ సినిమా కంటే మిస్టర్ బచ్చన్ అద్భుతంగా ఉంటుందా?**

ఈ సినిమా టేకింగ్ పరంగా, విజవల్, మ్యూజిక్, హీరో క్యారెక్టరైజేషన్ పరంగా మిరప కాయ్ కంటే మిస్టర్ బచ్చన్ హండ్రెడ్ టైమ్స్ బెటర్‌గా వుంటుంది.

**మిస్టర్ బచ్చన్ టైటిల్ పెట్టడానికి కారణం మీరు, రవితేజ అమితాబ్ ఫ్యాన్ కావడమేనా?**

చాలా మందికి ఫ్యాన్స్‌గా వుంటాం, అన్ని పేర్లు పెట్టలేం కదా? కథాపరంగా చిన్న పిట్టకథ వుంటుంది, అందుకు ఈ టైటిల్ పెట్టాం. ఈ టైటిల్ పెట్టింది కూడా రవితేజ.



**హరీష్..రవితేజ మీ కాంబినేషన్ అంటే అంచనాలు వుంటాయి. మీ అంచనాలను అందుకు నేలా ఉంటుందా?**

ఆ అంచనాలని అందుకోవడానికి చాలా కష్టపడ్డాం.

**విశ్వప్రసాద్.. ఆగస్ట్ 15కి రావడం ఎలా అనిపిస్తుంది?**

ఐదు రోజుల హాలీడేస్‌కి రెండు పెద్ద సినిమాలు వస్తున్నాయి. మరో తమిళ్ సినిమా, చిన్న సినిమా కూడా వస్తున్నాయి. మనథియేటర్ సిస్టం ఈ అన్నీ సినిమా లని సపోర్ట్ చేయగలదు.

# 'ఉషా పరిణయం' ప్రి రిలీజ్

నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు కె. విజయభాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రాబోతోంది. ఉషాపరిణయం అనే బ్యూటిఫుల్ టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. కె.విజయ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో శ్రీ కమల్, తాన్వీ ఆకాంక్ష, సూర్య ముఖ్య తారలు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల



ముందు రాబోతోంది. ఈ సందర్భంగా కె. విజయభాస్కర్ మీడియాతో ముచ్చటించారు. ఈ విశేషాలివి. ఈ చిత్రం ప్రి రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా.. సాయిదుర్గతేజ్ మాట్లాడుతూ 'తన్వీ ఆకాంక్షకు అన్నయ్యగా ఈ ఫంక్షన్‌కు వచ్చారు. విజయబాస్కర్ దర్శకత్వంలో నేను ప్రేమ కావాలి అనేసినిమా చేయాల్సింది అదిమిస్ అయ్యింది. ఆది సాయికుమార్ నా రేఫ్ చేయాలి. ఆది ప్రేమ కావాలి. నేను రేఫ్ చేశాను. అలా మారిపోయింది. కొత్తవాళ్లతో చేస్తున్న ఈ సినిమా థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తే ఇలాంటి కొత్త సినిమాలు మరిన్ని వస్తాయి. విజయభాస్కర్‌కి మంచి విజయం చేకూరాలి అన్నారు. దర్శకుడు విజయభాస్కర్ మాట్లాడుతూ, సాయిదరియల్ హీరో.. సాయిదుర్గ తేజ్ హీరోగానే కుకుండా సమాజం గురించి ఆలోచిస్తాడు. ఈ చిత్రానికి ధ్రువన్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు. సతీష్ ఫొటోగ్రఫీ ఈ సినిమాకు ఎంతో ప్లస్ అయ్యింది. తన్వీ స్వీటెస్ట్‌గర్ల్. కంఫర్టబుల్ హీరోయిన్. సినిమాలో టెక్నిషి యన్స్, ఆర్టిస్ట్ ఎంతో ఓన్ చేసుకుని సినిమా చేశారు అన్నారు. హీరో కమల్ మాట్లాడుతూ, అందరి పూర్తి సహకారంతో ఓ మంచి సినిమాను అందిస్తున్నాం. అనుకున్న టైమ్ కంటేముందే షూటింగ్ పూర్తిచేశాను. నేను సాయిదుర్గతేజ్‌కు అభిమానిని. అందరికీ ఈ సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను. హీరోయిన్ తాన్వి ఆకాంక్ష మాట్లాడుతూ, 'సాయి దుర్గతేజ్ అన్న రావడం చాలా సంతోషంగా ఉంది. అన్న అంటే నాకు చాలా గౌరవం. ఈ సినిమా చూస్తున్నంత సేపు అందరూ ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాకు పని చేసిన అందరికీ ఎంతో థ్యాంక్స్. నాకు నటిగా మంచి గుర్తింపు ఇస్తుందని నమ్మకముంది అన్నారు. కాస్ట్యూమ్ డిజైనర్ శాన్వి మాట్లాడుతూ, సాయి దుర్గతేజ్ వచ్చినందుకు ఎంతో సంతోషంగా వుంది. మీ మదర్ నేను పేరులో యాడ్ చేయడం రియల్లీ గ్రేట్. ఈసినిమా కోసం అందరూ కష్టపడ్డారు. కమల్‌మంచి నటుడు. తప్పకుండా ఆ చిత్రం అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది అన్నారు. నటుడు రవి శివతేజ మాట్లాడుతూ, 'విజయ భాస్కర్ ఆర్టిస్ట్ ఎవరైనా సరే పాత్రకు సరిపోతే వాళ్ల నుంచి నటనను రాబట్టుకుంటాడు. దటీజ్ ఆయన గ్రేట్‌నెస్.ఆ కాన్ఫిడెన్స్‌తో అందరు కొత్తవాళ్లతో ఉషాపరిణయం తీశాడు. సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు.ప్రేక్షకులు ఎంటర్‌టైన్ అయ్యే ఎలి మెంట్స్ వున్నాయి.

# క్రేజీ రాంబో టైటిల్ లాంచ్..


షమ్ము హీరోగా హరీష్ మధురెడ్డి దర్శకత్వంలో, ర్యాప్ రాక్ షకీల్ సప్తాశ్వ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ది అల్టిమేట్ మాస్ మసాలా ఎంటర్‌టైనర్ 'క్రేజీ రాంబో' పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ఈ వేడుకలో హీరో అశ్విన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కామెడీ, యాక్షన్, డ్రామా, రొమాన్స్‌తో కూడిన రోలర్-కోస్టర్ రైడ్‌గా ఈ సినిమా ఉండబోతోంది. రాంబో టైటిల్ రోల్‌లో హీరో షమ్ము చాలా ఇంట్రస్టింగ్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. సినిమా స్క్రీన్‌ప్లే, డైలాగ్‌లు, సంగీతం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనున్నాయి.

టైటిల్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అశ్విన్ బాబు మాట్లాడుతూ, క్రేజీ రాంబో టైటిల్ చాలా ఇంట్రస్టింగ్‌గా ఉంది. సినిమా తప్పకుండా క్రేజీగా ఉంటుందని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా తప్పకుండా పెద్ద విజయం సాధించాలి అని కోరారు. హీరో షమ్ము మాట్లాడుతూ, ఇది నామూడోసినిమా. మా అన్నయ్య ప్రొడక్షన్‌లో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. క్రేజీ రాంబో కథ చాలా బావుంటుంది. అందరినీ అలరిస్తుంది అన్నారు. నిర్మాత, సంగీత దర్శకుడు ర్యాప్ రాక్ షకీల్ మాట్లాడుతూ, డైరెక్టర్ మధు కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. మా తమ్ముడు హీరోగా నేనే నిర్మించాలని అనుకున్నాను. చాలా మంచి కంటెంట్. అందరినీ ఎంటర్‌టైన్‌మెంట్ చేసేలా సినిమా ఉంటుంది అన్నారు. ఈ చిత్రానికి ర్యాప్ రాక్ షకీల్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ జైపాల్ రెడ్డి. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియచేస్తారు. తారాగణం: షమ్ము, బ్యానర్: సప్తాశ్వ ప్రొడక్షన్స్, రచన, దర్శకత్వం: హరీష్ మధురెడ్డి.



# 'లక్కీ భాస్కర్' టైటిల్ ట్రాక్ విడుదల

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న 'లక్కీ భాస్కర్' చిత్రం నుంచి టైటిల్ ట్రాక్ విడుదల వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ 'మహానటి', 'సీతారామం' వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు 'లక్కీ భాస్కర్' అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ సితారఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. 'లక్కీభాస్కర్' సినిమాలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, 'శ్రీమతిగారు' గీతం విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను పెంచాయి. తాజగా ఈ చిత్రం నుంచి టైటిల్ ట్రాక్ విడుదలైంది. జులై 28న దుల్కర్ సల్మాన్ పుట్టిన రోజు సందర్భంగా 'లక్కీ భాస్కర్' నుంచి టైటిల్ ట్రాక్‌ను చిత్ర బృందం ఆవిష్కరించింది. ఈ పాట మనల్ని 1980-90ల రోజుల్లోకి తీసుకెళ్తోంది. వాయిద్యాలు వినియోగించిన విధానం, ముఖ్యంగా లెజెండరీ సింగర్ ఉషా ఉతుప్ గాత్రం.. ఈ గీతాన్ని ఓ కమ్మటి విందు భోజనంలా మలిచాయి. గీత రచయిత రామజోగయ్యశాస్త్రి మరోసారి తన కలం బలం చూపించారు. 'శభాష్ సోదరా.. కాలరెత్తి తిరగరా.. కరెన్సీదేవి నిను వరించెరా' అంటూ తనదైన సాహిత్యంతో గీతాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారు. కథానాయకుడి పాత్రను ఆవిష్కరించడంతో పాటు, శ్రోతలలో స్ఫూర్తి నింపేలా సాహిత్యాన్ని అందించారు. ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి.ప్రకాష్‌కుమార్ ఈ పాటకోసం 1980 నాటి ఇండి - రాక్ ప్రస్తుత తరానికి తగ్గట్టుగా స్వరపరిచారు. ఈ గీతం ప్రస్తుత గీతాలకు భిన్నంగా సరికొత్త అనుభూతిని ఇస్తుంది. వయసు, భాషతో సంబంధం లేకుండా సంగీత ప్రియులందరినీ ఆకట్టుకునేలా ఉంది. 1980-90ల కాలంలో, అసాధారణ విజయాన్ని సాధించిన ఒక సాధారణ బ్యాంక్ క్యాషియర్ యొక్క 'లక్కీభాస్కర్' చిత్రంలో చూడబోతున్నాం. దుల్కర్ సల్మాన్ సినీ ప్రయాణంలో మరొక చిరస్మరణీయమైన చిత్రంలా నిలిచేలా దర్శకుడు వెంకీ అట్లూరి ఈ సినిమాని మలుస్తున్నారు.



# 'మారుతి నగర్ సుబ్రమణ్యం' ట్రైలర్

రావు రమేష్ కథానాయకుడిగా నటించిన సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ సతీమణి తబితా సుకుమార్ సమర్పణలో పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై రూపొందినచిత్రమిది. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్యనిర్మాతలు. రావు రమేష్ సరస ఇంద్రజ.. అంకిత్‌కొయ్య, రమ్య పసుపులేటి మరోజంటగా, హర్షవర్ధన్ కీలక పాత్రలో నటించారు. సుకుమార్ సతీమణి తబిత తొలిసారి సమర్పకురాలిగా వ్యవహరించడం 'మారుతి నగర్ సుబ్రమణ్యం'తో మొదలు కావడం విశేషం. కంటెంట్ నచ్చడంతో తెలంగాణ, ఏపీలో ఈ చిత్రాన్ని అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ చెందిన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి విడుదల చేస్తోంది. ఆగస్టు 23న సినిమాను భారీ ఎత్తున విడుదల చేయనున్నట్లు దర్శక నిర్మాతలు వెల్లడించారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా ట్రైలర్ విడుదల చేశారు. మారుతి నగర్ వాసి సుబ్రమణ్యానికి ఎటకారం ఎక్కువ. ఉదయాన్నే కిటికీ నుంచి వస్తున్న పొగలు చూసిన పొరిగింటి వ్యక్తి 'పొద్దున్నే పూజ మొదలు పెట్టావా? అగరబత్తి పొగలు క్కుతోంది' అని అడిగితే, 'గోల్డ్ ఫ్లాక్ కింగ్ అని కొత్తబ్రాండ్ అగరబత్తి. నీ కూతురు వాడుతుంటే చూసి కొన్నాను' అని చెబుతాడు. టైటిల్ రోల్ రావు రమేష్ చేయగా .. ఆయన భార్యగా ఇంద్రజ కనిపించారు. భర్త సిగరెట్లకు భార్య డబ్బులు ఇస్తోందని 'ఈరోజు నుంచి మీ సిగరెట్ ఖర్చులకు నేను డబ్బులు ఇవ్వను' అని ఇంద్రజ డైలాగ్ చెప్పడంతో అర్థం అవుతుంది. ఆ వెంటనే 'నీకు అదృష్టం ఆవగింజ అంత ఉంటే. దురదృష్టం ఆకాశమంత ఉందిరాబాబు' అని పూర్ణమ్మ చెప్పారు. ఆవిడ రావు రమేష్ అత్తగారి పాత్ర చేశారు. సుబ్రమణ్యం కుమారుడు ఏమో 'మా నాన్న అల్లు అరవింద్' అని గొప్పలు చెప్పి ఓ డబ్బున్న అమ్మాయిని ప్రేమలో పడేశారు. సుబ్రమణ్యం, అతని కుమారుడు ఏం చేశారు? ఈ కుటుంబ కథ ఏమిటి? అనేది ఆగస్టు 23న థియేటర్లలో సినిమా చూసి తెలుసుకోవాలి. కంటెంట్ ఓరియెంటెడ్ ఫిల్మ్ అని 'మారుతి నగర్ సుబ్రమణ్యం' ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది.'అవన్నీ ఒకే' అని డైలాగ్ చెప్పడంలో, నుదుట నామాలు పెట్టి కుర్చీ తీసిన సన్నివేశంలో ఆయన చూపించిన యాటిట్యూడ్ నెవ్వర్ బిఫోర్ ఎవ్వర్ ఆఫ్టర్.



## జాన్వీ కపూర్ నయా లుక్




# సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ 'విరాజి'

మహా మూవీ, ఎమ్3 మీడియా పతాకంపై వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మించిన చిత్రం 'విరాజి'. ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలెట్స్ తెలిపారు దర్శకుడు ఆద్యంత్ హర్ష. మా నెగెటివ్ ప్లేస్ నెల్లూరు. తిరుపతిలో బయో టెక్నాలజీ చేశాను. ఫారిన్‌లో ఎంఎస్, పీహెచ్ ఇన్ న్యూరోసైన్స్ చేశాను. ఆ టైమ్‌లో మూవీస్ కథలు రాసుకున్నాను. దర్శకుడిని కావాలన్నది నా కల. నా కుటుంబ సభ్యులు ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. 2019లో ఇండియా తిరిగి వచ్చాక గత యేడాది 'విరాజి' కథ ఒక ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌కి చెప్పాను. ఆయన నిర్మాత మహేంద్ర పరిచయం. నేను ఆయనకు కథ చెప్పినప్పుడు వారికి నచ్చింది. ఇది థియేటర్లో చూడాల్సిన సినిమా కథ హీరోగా ఎవర్ని అనుకుంటున్నావ్ అని అడిగారు. వరుణ్ యూఎస్ నుంచి వచ్చారు కాబట్టి ఆయనకు ఆ స్లాంగ్, బాడీ లాంగ్వేజ్ బాగుంటుందని అనిపించింది. వరుణ్ సందేశ్‌ను కలిసి కథ చెప్పా, ఆయన విని బాగుందన్నారు. అలా 'విరాజి' ప్రి ప్రొడక్షన్ మొదలైంది. ఆరునెలలు ప్రి ప్రొడక్షన్ చేశాం. సినిమా చేశాక 4 నెలలు పోస్ట్ ప్రొడక్షన్ చేశాం. విరాజి అనే టైటిల్ నాకు అనిపించిన మీనింగ్ చీకట్లో ఉన్న వారికి వెలుగు పంచేవాడు. కొందరు శివుడు అని కొందరు చెప్పారు. విరాజి కథచెప్పాలంటే, ఓ పది మంది కొండమీద ఉండే ప్లేస్‌కి వెళ్తారు. అది మూసివేసిన పిచ్చాసుపత్రి అని తెలుస్తుంది. వాళ్లు బయటకు వచ్చి చూస్తే వాళ్ల కారు ఉండదు. మొబైల్ సిగ్నల్స్ ఉండవు. ఆ టైమ్‌లో ఆండీ అనే వ్యక్తి వారి వద్దకు వస్తాడు. అతడు వచ్చాక ఎలాంటి పరిణామాలు ఆసక్తికరంగా సినిమాలో తెరకెక్కించాం. వరుణ్ క్యారెక్టర్ రిచ్ కిడ్. సొసైటీలో పలుకుబడి ఉన్న వారసుడిగా కనిపిస్తాడు. ఎవరికీ భయపడకుండా వుంటాడు. ఏబెనైజర్ పాల్ మ్యూజిక్ చేశారు. మ్యూజిక్‌తో పదిరెట్ల ఇంపాక్ట్ విరాజికి తీసుకొచ్చాడు. ప్రమోదిని, బలగం జయరామ్, రఘుకారుమంచి, వైవా రాఘవేంద్ర, మలయాళీ అమ్మాయి అపర్ణ కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా ప్రివ్యూచూసి వరుణ్ సందేశ్ చాలా ఎమోషనల్‌గా అయ్యారు. నాకు లైఫ్ ఇస్తుందని ఆయన ప్రశంసించారు. నా కెరీర్‌లో అలాంటి మంచి పవర్ ఫుల్ సినిమా చేయాలని అనుకుంటున్నారు.




# 'కుబేర' పోస్టర్ రిలీజ్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ శేఖర్ కమ్ముల, సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున క్రేజీ కాంబినేషనల్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మేకర్స్ డిఫరెంట్ పోస్టర్లు, గ్లింప్స్ ద్వారా సినిమాలోని ప్రధాన పాత్రలను పరిచయం చేశారు. శేఖర్ కమ్ముల కుబేర టీం ధనుష్ పుట్టిన రోజును అద్భుతమైన పోస్టర్‌తో సెలబ్రేట్ చేసుకుంది. పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్‌గా ఉంది. ఇదివరకూ ఎన్నడూ చేయని క్యారెక్టర్‌లో కనిపిస్తున్నారు ధనుష్. ఇందులో ధనుష్ పెర్ఫార్మెన్స్ నెక్ట్స్ లెవల్‌లో ఉండబోతోంది. అద్భుతమైన స్టార్ కాస్ట్, టాప్ నాచ్ టెక్నికల్ టీంతో శేఖర్ కమ్ముల కుబేర హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. హై బడ్జెట్ సోషల్ డ్రామా రూపొందుతున్న ఈ చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా, జిమ్ సర్బ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్న కుబేర తమిళం, తెలుగు, హిందీ భాషల్లో మల్టీలాంగ్వేజ్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది.



# 'విడాముయర్చి' ఫస్ట్ లుక్

యాక్షన్ కింగ్ అర్జున్.. దక్షిణాది ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని విలక్షణ నటుడు. హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, ప్రతినాయకుడిగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ఈయన మెప్పించారు. మరోసారి తనదైన శైలిలో మరో విభిన్నమైన పాత్రతో 'విడాముయర్చి' లో ఆకట్టుకోబోతున్నాయన. అగ్రకథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికతో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా రీసెంట్‌గానే షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. తాజాగా 'విడాముయర్చి' నుంచి యాక్షన్ కింగ్ అర్జున్ పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.పోస్టర్‌ను గమనిస్తే ఓ రోడ్డుపై స్టైలిష్ లుక్‌ను అర్జున్ నిలబడి ఉన్నారు. బ్యాగ్రౌండ్‌లో అజిత్ షాడోలో కనిపిస్తున్నారు. అసలు అర్జున్ పాత్రకు ఉన్న లింకేటనే ఆసక్తిని పోస్టర్‌తో క్రియేట్ చేశారు మేకర్స్. 'ఎఫర్ట్స్ నెవర్ ఫెయిల్' (కష్టం ఎప్పటికీ వృథాకాదు) అనే అర్థం వచ్చేలా ఉన్న వాక్యం మరింత క్యూరియాసిటీని కలిగిస్తోంది. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో స్టార్స్‌తో భారీ బడ్జెట్ చిత్రాలు, డిఫరెంట్ కంటెంట్ బెస్ట్ సినిమాలను నిర్మిస్తోన్న టాప్‌ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్. ఈ సంస్థ అధినేత సుభాస్కరన్.. 'విడాముయర్చి' సినిమా నిర్మిస్తుండటంతో అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఆద్యంతం ఆకట్టుకునే ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలతో పాటు విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా పేరున్న మగిళ్ తిరుమేని అజిత్‌తో భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అజిత్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ 'మంగాత' (తెలుగులో గ్యాంబ్లర్)లో అజిత్‌కుమార్, త్రిష,యాక్షన్ కింగ్ అర్జున్ త్రయం తమదైన నటనతో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు మరోసారి వీరు ముగ్గురు ఆడియెన్స్ మెప్పించనున్నారు. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, రెజీనా కసాండ్ర, నిఖిల్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. కోలీవుడ్‌మ్యూజికల్ రాక్‌స్టార్ అనిరుద్ ఇప్పటికే చార్ట్ బస్టర్ ఆల్బమ్‌ను సిద్ధం చేశారు. ఓ ప్రకాష్ ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు. ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్ ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇంకా ఈ చిత్రానికి సుందర్ స్టంట్స్‌ను కంపోజ్ చేస్తుండగా, అనువర్ధన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. సుబ్రమణియన్ నారాయణన్ ఎగ్జిక్యూటివ్‌గా, జె. గిరి నాథన్, కె.జయశీలన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా వర్క్‌చేస్తున్నారు. ఇంకాజి.ఆనంద్ కుమార్ (స్టిల్స్), గోపీ ప్రసన్న (పబ్లిసిటీ డిజైనర్),హరిహరసుతన్ (వి.ఎఫ్.ఎక్స్), సురేష్‌చంద్ర (పి.ఆర్.ఒ-తమిల్),నాయుడు సురేంద్రకుమార్ - ఫణి కందుకూరి (పి.ఆర్.ఒ-తెలుగు), లైకా ప్రొడక్షన్స్ హెడ్: జి.కె.ఎం తమిళ్ కుమరన్ సినిమాలో భాగమై వర్క్ చేస్తున్నారు. అజిత్‌కుమార్ 'విడాముయర్చి' సినిమా శాటిలైట్ హక్కులను సన్ టీవీ సొంతం చేసుకోగా, ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. సోనీ మ్యూజిక్ ద్వారా ఆడియో విడుదల.



# తొలి 'ఫీమేల్' సీ వ్లాగర్'..



సముద్రంలోకి దిగడం, చేపలు పట్టడం.. అంత సులువు కాదు. మగవాళ్లే చాలా కష్టపడతారు. ఆ అమ్మాయితో ఇదే చెప్పారంతా. కానీ అది భయపెట్టకపోగా మరింత ఆసక్తిని పెంచిందామెలో అందుకే వేటకు బయల్దేరింది. అది ఆకర్షించాక ఆ కష్టన్ని ప్రపంచంతో పంచుకోవడమే కాదు, వ్యాపారవేత్తగానూ మారింది.. **22 ఏళ్ల సుభిక్ష!** పుట్టామా.. పోయామా అన్నట్టు ఉండకూడదు. ప్రపంచానికి మనమేంటో తెలియాలి అంటుంది సుభిక్ష. ఈమెది తమిళనాడులోని పెరియతాళై అనే జాలరి గ్రామం. డిగ్రీ పూర్తి చేసింది. తండ్రి కుమార్‌ని చూసి చేపలు పట్టడంపై ఆసక్తిని పెంచుకుంది. వెంట వస్తానని నాన్నను బతిబాలేది. చిన్నప్పుడు సర్దిచెప్పేవారు. కాస్త పెద్దయ్యాక సరేననేవారు కానీ ఉదయాన్నే చెప్పకుండా వెళ్లిపోయేవారు. ఇలా కాదని ఓ రోజు రాత్రంతా మేల్కొనే కూర్చుందట సుభిక్ష. ఇక వేరే మార్గం లేక తనతోపాటు తీసుకెళ్లారామె తండ్రి. హోరెత్తే సముద్రగాలి, అలల కుదుపులు, అక్కడి వాతావరణానికి చాలామంది ఇబ్బంది పడతారు. కానీ సుభిక్షకు ఆ నీళ్లు, అక్కడి వాతావరణం ఆకర్షించాయి. దీంతో వెళ్లడం కొనసాగించింది. చుట్టుపక్కలవాళ్లు, బంధువులు ఆడపిల్ల చేపల వేటకి ఎందుకు? చదువైందిగా.. పెళ్లి చేసి పంపేయండి అని ఆమె తండ్రికి సలహా ఇచ్చినా.. ఆయన కూతురి ఇష్టాన్ని కాదనలేకపోయారు. అంతేకాదు, నీకు నచ్చింది చేయమని భుజం తట్టారు. అప్పుడే కేవలం వెళ్లి రావడం కాదు, ఈ కష్టాన్ని అందరికీ చూపించాలనుకుంది సుభిక్ష. 'మీనవ పొన్ను సుఖి' పేరుతో ఇన్‌స్టాలో వీడియోలు పంచుకోవడం మొదలుపెట్టింది. పడవ ప్రయాణం, చేపలు పట్టడం.. ఇలా బోలెడు విషయాలను పంచుకుంటుంది. తమిళనాడులో తొలి 'ఫీమేల్ సీ వ్లాగర్' గుర్తింపు తెచ్చుకోవడమే కాదు, రెండు లక్షల మందికిపైగా ఫాలోయర్లనూ సంపాదించుకుంది. ఆ తరవాత తనకు తెలిసిన చేపలతోనే ఏదైనా చేయాలనుకున్న ఆమె 'మీనవ పొన్ను సుభి సీఫుడ్' పేరుతో చేప పచ్చళ్ల వ్యాపారం ప్రారంభించింది. 'తొలిరోజుల్లో ప్రయోగాలు విఫలమయ్యాయి. నష్టమూ వచ్చింది. అయినా ప్రయత్నించా. ప్రస్తుతం 7 రకాల చేపల పచ్చళ్లు అమ్ముతున్నా. అవి తమిళనాడులోనే కాదు బెంగళూరు, ఢిల్లీ సహా అనేక ప్రాంతాలకు వెళుతున్నాయి' అంటోంది 23 ఏళ్ల సుభిక్ష. అమ్మాయిలూ లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి, దాన్ని సాధించడానికి కష్టపడాలి. అలాంటి వారికి నేను ఉదాహరణగా ఉండాలనుకున్నా నంటోన్న సుభిక్ష. సర్ఫింగ్, బైక్ రైడింగ్ వంటివెన్నో చేస్తుంది. విదేశాలకీ తన పచ్చళ్లను పంపాలన్నది ఈ అమ్మాయి కోరిక. □

# తరుగులేని విజయం నమోదు

**ఇక నీ కలలను పక్కన పెట్టేయ్ అని నా మనసు నాకెన్నిసార్లు చెప్పిందో! అపజయాలంతే.. మన నమ్మకాన్ని నిర్వీర్యం చేస్తాయి. కానీ, వాటి అధిగమిస్తేనే, ఆ దశనుదాటితేనే. విజయతీరాలకు చేరగలుగుతాం అంటోంది భారత స్టార్ షూటర్ మను బాకర్.. తను అక్షరాలా అదే చేసిది. ప్రపంచ యువనికపై తిరుగలేని విజయాన్ని నమోదు చేసుకుంది. దాన్ని తన తల్లిదండ్రుల మద్దతుతో పాటు భగవద్గీత పారాయణమూ ఉపయోగపడిందంటోంది. అదెలాగో, ఆ కథ ఏంటో తెలుసుకుందాం..**



పద్నాలుగేళ్ల టీనేజర్‌గా షూటింగ్ రేంజ్‌లోకి అడుగుపెట్టింది మను బాకర్. పారిస్ ఒలింపిక్స్ వేదికగా సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. ఆమెది హరియాణాలోని ఝుజ్జర్ దగ్గరున్న గోరియా గ్రామం. తండ్రి రామ్‌కిషన్, బాకర్ మర్చంట్ నేవీలో పనిచేస్తున్నారు. తల్లి సుమేధ గృహిణి. ఆ రాష్ట్రంలో బాలబాలికల నిష్పత్తిలో తీవ్రమైన వ్యత్యాసం, ఆడపిల్లలపై ఆంక్షలూ ఎక్కువే. అయితే, ఆ రాష్ట్రంలో బాలబాలికల నిష్పత్తిలో తీవ్రమైన వ్యత్యాసం, ఆడపిల్లలపై ఆంక్షలూ ఎక్కువ. అయితే, అవేవీ తమ బిడ్డపై ప్రభావం చూపించకూడదనుకున్నారు ఆమె తల్లిదండ్రులు. కూతురి ఇష్టాలు, లక్ష్యాలకు చేయూతనివ్వాలనుకున్నారు. ఆడపిల్లలకు ఆటలెందుకన్న వారి మాటలు లెక్క చేయక, కష్టసుఖాల్లో కూతురికి అండగా నిలిచారు. షూటింగ్ ప్రపంచకప్ సహా ఎన్నో టోర్నీల్లో అద్భుత ప్రదర్శన చేసి భారీ అంచనాల మధ్య టోక్యో ఒలింపిక్స్ బరిలోకి దిగింది మను బాకర్. అయితే, ఆరంభంలో అదరగొట్టిన ఆమె పిస్టల్ తరవాత మొరాయించడంతో మధ్యలో ఆటను ముగించాల్సి వచ్చింది. ఆ విషయం తనని చాన్నాళ్లు ఒత్తిడికి గురి చేసింది. ఆపై మరెన్నో వివాదాలూ చుట్టుముట్టాయి. ఇవన్నీ ఆమెను తీవ్ర నిరాశలోకి నెట్టేశాయి అంటోంది మను. టోక్యో ఒలింపిక్స్ తరవాత చాన్నాళ్లు మనస్ఫూర్తిగా కూడా నవ్వలేక పోయా. దాన్నుంచి బయట పడేందుకు చాలా సమయం పట్టింది. అయినా ఆట వదిలేయాలనుకోలేదు. ఎలాగైనా తిరిగి సాధించాలనుకున్నా. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి ఫలితంపై కాకుండా కర్మపై దృష్టిపెట్టమని చెప్పాడు. నేనూ అదే చేశా. ముఖ్యంగా ఒత్తిడిని అదుపు చేసుకోవడానికి భగవద్గీతను చదివా. స్నేహితులతో కలిసి షాపింగ్ చేసేదాన్ని. వయొలిన్ వాయించేదాన్ని.



యోగాపై ఇష్టం పెంచుకున్నా. ఇవన్నీ నా ఒత్తిడిని అదుపు చేసేవే. ఒకవేళ మనం దాన్ని నియంత్రించుకోలేక పోతే ముందుకు సాగలేం. ఈ క్రమంలో మనం కొంత ఓపికతో వేచి ఉంటే చాలు విజయం సాధించగలమని నమ్ముతా. ఆ నమ్మకమే ఈ రోజు నిజమైంది. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యం అందుకోవడం కలలా అనిపిస్తోంది. ఈ ఘనత సాధించిన మొదటి మహిళాగానూ గుర్తింపు పొందడం గర్వంగానూ ఉంది. ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవడానికి కృషి చేస్తానంటోంది మను బాకర్. □

# కొబ్బరి బోండం దివ్య ఔషధం



**వేడి తాపానికి విరుగుడు అనగానే ముందుగా గుర్తొచ్చేది కొబ్బరి నీళ్లు. అంతేనా.. నీరసం, నిస్సత్తువ, తలనొప్పి, వికారం, వేడిచేయడం, అరికాళ్ల మంటలు..ఇలా ఎన్నిటికో దివ్య ఔషధం కొబ్బరిబొండం. ఇందులో ఏమేం సుగుణాలున్నాయో చూద్దాం..**

కొబ్బరి నీళ్లలో ప్రొటీన్లు, పీచు, చక్కెర, కాల్షియం, పొటాషియం, మెగ్నీసియం, సోడియం, భాస్వరం ఉన్నందున శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల వెంటనే శక్తి వస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మూత్రపిండాల్లో ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. రాళ్లు ఏర్పడే అవకాశం తగ్గుతుంది. కొబ్బరి నీళ్లలో ఉండే ఖనిజాలు, యాంటాక్సిడెంట్లు శరీరానిన ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల పనితీరు మెరుగవుతుంది. ఎముకలు, దంతాలు పట్టిష్టంగా ఉంటాయి. జీర్ణప్రక్రియ సజావుగా ఉంటుంది. డీ హైడ్రేషన్ సమస్య తలెత్తదు. చర్మం పొడిబారదు, నేవళంగా ఉంటుంది. ఊబకాయం రాదు. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయి క్రమబద్ధంగా ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. అనిననటినీ మించి ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. తియ్యటి కొబ్బరినీళ్లని ఎక్కువమంది అలాగే తాగుతారు. భిన్నమైన రుచి కావాలనుకునేవాళ్లు.. పండ్లరసాలు లేదా నిమ్మరసం కలిపి తాగొచ్చు. □

# జుట్టుకు అవిసె గింజలు..

**అధిక బరువును** తగ్గించుకోవడానికి అవిసె గింజల్ని ఆహారంలో భాగం చేసుకుంటారు చాలామంది. ఇందులోని ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు, అత్యధిక ఫైబర్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాదు.. ఈ ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు చర్మం, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే కొలాజెన్ ఉత్పత్తికీ తోడ్పడతాయి. ఈ క్రమంలో జుట్టు, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే ఈ అవిసె గింజల హెయిర్‌ప్యాక్ ట్రై చేయండి..




**కావాల్సినవి :** అవిసె గింజలు : ఒక కప్పు, నీళ్లు: ఆరు కప్పులు, **కొబ్బరి నూనె:** ఐదు టీస్పూన్‌లు.

**తయారీ** : ఒక కప్పు అవిసె గింజలకి ఆరు కప్పుల నీరు చేర్చి బాగా మరిగించాలి. నీళ్ల సగానికి రాగానే స్టౌ మీద నుంచి దించి చల్లారనివ్వాలి. చల్లారినప్పుడు ఆ నీరు జెల్‌లా మారడం గమనించవచ్చు. ఇప్పుడు ఒక పల్చటి శుభ్రమైన క్లాత్ తీసుకొని, జెల్ నుంచి అవిసె గింజలను వడగట్టాలి. ఇలా వడగట్టిన జెల్‌కి ఐదు టీస్పూన్‌ల కొబ్బరినూనెను చేర్చాలి.

**ఎలావాడాలి:** హెయిర్ ప్యాక్ వేసుకునే ముందు జుట్టు శుభ్రంగా, పొడిగా ఉండాలి. జట్టుని సన్నని పాయలుగా విడదీస్తూ హెయిర్ ప్యాక్ కోసం తయారు చేసుకున్న జెల్‌ని కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. నెమ్మదిగా ముని వేళ్లతో ఒక పది నిమిషాల పాటు కుదుళ్లను మసాజ్ చేసి, గంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోవాలి. ఈ హెయిర్ ప్యాక్ జుట్టు పెరగ దానికి తోడనపడటమే కాకుండా హెయిర్ కండిషన్‌గానూ ఉపయోగపడు తుంది. □

# పిల్లలు ఎత్తు పెరగడం లేదా?

**తమ పిల్లలు ఎత్తుగా ఉండాలి.. ఎత్తుకు తగ్గ బరువుండాలి. అని తల్లిదండ్రులు కోరుకోవడం సహజం. అయితే కొంతమంది చిన్నారుల్లో పెరుగుదల మందకొడిగా సాగడం, ఒక వయసొచ్చాక ఆగిపోవడం వల్ల సరైన ఎత్తు పెరగక పొట్టిగా కనిపిస్తుంటారు. తల్లిదండ్రుల జీన్స్ ఒక్కటే దీనికి కారణం అనుకుంటే పొరపాటే! ఎందుకంటే పోషకాహార లోపం, శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడం, వారుండే వాతావరణం. వంటివీ చిన్నారుల ఎత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే పిల్లలు ఎత్తు పెరగడానికి కొన్ని వ్యాయామాలు దోహదం చేస్తాయంటున్నారు. మరి, ఏంటా వర్కవుట్లు? మనమూ తెలుసుకుందాం..**



**స్ట్రెచింగ్ వ్యాయామాలు ...** స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడానికి సులభంగా ఉండడంతో పాటు, పిల్లలు ఎత్తు పెరగడానికి ఎంతో ప్రభావవంతంగా పని చేస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో నిటారుగా నిల్చొని కిందికి వంగుతూ కాలి వేళ్లను అందుకోవడం, కాళ్లు ముందుకు చాపి కూర్చొని చేతి వేళ్లతో కాళ్లను అందుకోవడం, శరీర పైభాగాన్ని ఇరువైపులా వంచుతూ చేసే వ్యాయామాలు.. ఇలాంట వర్కవుట్లు వెన్నెముకకు ఫ్లెక్సిబులిటీని అందిస్తాయి. అది సులభంగా సాగేలా చేస్తాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం సులువవుతుంది.

**వేలాడితే మంచిదే!...** పిల్లల ఎత్తు పెరగడానికి చాలామంది నిపుణులు సూచించే వ్యాయామాలివి. బార్ హ్యాంగింగ్స్, హ్యాంగింగ్ రాడ్, పులప్స్, చిన్-అప్స్.. వంటి ఎక్సర్‌సైజెస్ వెన్నెముకను సులభంగా సాగేలా చేస్తాయి. తద్వారా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగచ్చు. అలాగే ఈ వ్యాయామాలు వెన్ను, భుజాల కండరాలకు దృఢత్వాన్ని అందించి ఫిట్‌గా మార్చుతాయి.



**యోగాసనాలతో...** కొన్ని రకాల యోగాసనాలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాదు.. పిల్లలు ఎత్తు పెరగడానికీ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరమంతటికీ చక్కటి వ్యాయామం అందుతుంది. అలాగే భుజాలు, వీపు, కాళ్లలోని కండరాలను బలంగా మార్చి సులభంగా సాగేలా చేస్తుంది. ఇక చక్రాసనం వల్లభుజాలు, పాదాలపై ఒత్తిడి పడుతుంది. తద్వారా అక్కడి కండరాలు దృఢమవడంతోపాటు సాగుతాయి. ఫలితంగా ఎత్తు పెరిగే ప్రక్రియ వేగవంతమవుతుంది.

**స్కిప్పింగ్-స్విమ్మింగ్...** స్కిప్పింగ్ ఆడడమంటే ఆడపిల్లలకు భలే సరదా. ఎంతో సరదాగా చేసే ఈ వ్యాయామం వారి శరీరానికి దృడత్వాన్ని అందించడమే కాదు.. గుండె ఆరోగ్యాన్ని సైతం మెరుగుపరుస్తుంది. అలాగే ఈ వర్కవుట్‌లో భాగంగా ఎగిరి దూకే క్రమంలో వెన్నెముక, భుజాలు, కాళ్లలోని కండరాలు ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. సులభంగా సాగేలా తయారవుతాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం ఈజీ అవుతుంది. ఇక ఈత కొట్టే క్రమంలో కూడా శరీరాన్ని ముందు సాగదీస్తాం. తద్వారా వెన్నెముకకు చక్కటి వ్యాయామం అందుతుంది. ఇది కూడా ఎత్తు పెరిగేందుకు సహాయపడుతుంది.



**ఇవి కూడా!..** ◆. మన శరీరంలో హెచ్‌జిహెచ్ అనే పెరుగుదల ప్రేరేపించే హార్మోన్ ఉంటుంది. ఇది పిల్లల్లో నిద్రపోయినప్పుడు మాత్రమే విడుదలవుతుందట! అందుకే చిన్నారులు ఎంత చక్కగా నిద్రపోతే అంతగా పెరుగుతారంటారు.

◆ విటమిన్ 'డి' సైతం చిన్నారులు ఎత్తు పెరిగేందుకు పేరేపిస్తుందంటున్నారు నిపుణులు. ఇది కండరాలు, ఎముకల సామర్థ్యం పెరిగేలా చేసి.. పరోక్షంగా ఎత్తు పెరగడానికి సహకరిస్తుంది. ఇందుకోసం రోజూ కాసేపు ఎండలో నిలబడడం.. చేపలు పుట్టగొడగులు, గుడ గుడ్లు.. వంటి విటమిన్ 'డి' అధికంగా ఉండే ఆహార పదార్థాలు వారి డైట్‌లో భాగం చేడం మంచిది.

◆ పిల్లలకు అందించే ఆహారంలో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు.. ఇలా అనినన పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం సీజనల్ పండ్లు అన్ని రకాల కాయకూరలు దుంపలు ఆకుకూరలు వంటివన్నీ వీరి ఆహారంలో చేర్చాలి. □

# ఇరుగూ పొరుగూ చూసుకోవాలి..



**మనం ఎప్పుడైనా ఇల్లుమారాలనుకున్నప్పుడు ఇరుగూ పొరుగూ చేసుకోవాలని పెద్దవాళ్లు చెబుతుంటారు కదా!** అందుకు కారణమేదైనా..తాజాగా బోస్టన్‌మెడికల్ సెంటర్ చేసిన పరిశోధనలు మాత్రం ఆ మాటలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మన చుట్టూ ఉండే వాతావరణం పిల్లలు తెలివితేటలపై ప్రభావం చూపిస్తుందట. అందులోనూ చదువుకున్నవాళ్లు మన పక్కింట్లో ఉంటే.. పిల్లల్లో భాషా నైపుణ్యాలతోపాటు కాగ్నిటివ్ సామర్థ్యాలూ ఎరుగుతాయట. ఆ మార్పు వారిలో శిశువుగా ఉన్నప్పటినుంచి మొదలవుతుందట. అందుకోసం పరిశోధకులు బోస్టన్, లాస్ ఏంజెలెస్ ప్రాంతాల్లోని 65 మంది శిశువులపై ప్రయోగం చేశారట. ఇందుకు రకరకాల వాతావరణాల్లో పెరిగే 6 నుంచి 12 నెలల పిల్లల్ని ఎంచుకున్నారు ఎలక్ట్రోఎన్ సెఫలోగ్రఫీ (ఈఈజి) ద్వారా వారి మెదడు పనితీరును క్షుణ్ణంగా పరిక్షించారట. పిల్లల్లో కాగ్నిటివ్ డెవలప్ మెంట్‌ను ముల్లెన్ స్కేల్స్ ఆఫ్ ఎర్లీ లెర్నింగ్ (ఎమ్ఎస్ఇఎల్) విధానంలో .. అంటే రకరకాల ఆటల ద్వారా, అంచనా వేశారు. చుట్టూ చదువుకున్న వ్యక్తులు ఉంటే, ఆ పిల్లల్లో మెదడు పనితీరు మెరుగ్గా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఎందుకంటే వాళ్ల నుంచి చిన్నారులు నేర్చు కునే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులుచెబుతున్నారు. అందుకే మనం నివసించే ప్రదేశాన్ని ఒకటికి రెండు సార్లు ఆలోచించుకుని ఎంచుకోవాలి. □

# వాటర్ బాటిల్ శుభ్రత

**ఒకప్పుడు కాలేజీకో, ఆఫీసుకో లేదంటే ఏవైనా ప్రయాణాలు చేసేటప్పుడో నీళ్ల సీసాలు వెంటతీసుకెళ్లేవారు. కానీ, ఇప్పుడు ఇంట్లోనే ఉన్నా.. బాటిల్‌తో తాగేవారే ఎక్కువ.**



అయితే, వీటిని సరిగా శుభ్రం చేయకపోతే మాత్రం వాసనరావడమే కాదు.. అనారోగ్యాలూ చుట్టుముడతాయి మరెలా అంటారా?

✦ గిన్నెలు తోమే తిక్విడ్ సోప్‌తో శుభ్రం చేయొచ్చు. అయితే, అందులోని రసాయనాలు ప్రభావం చూపించకుండా చివర్లో కాస్త ఉప్పు వేసి కడగడం మరిచిపోవద్దు.

✦. రాగి సీసాలను మానరతం సాల్ట్‌తో కగడకూడదు. ఇలా చేసేత అది రసాయన చర్య జరిపి కాపర్ క్లోరైడ్‌ని ఏర్పరుస్తుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. బదులుగా వేడినీళ్లతో శుభ్రం చేయడం మేలు.

✦ వాటర్ బాటిళ్ల వాసన పోయి శుభ్రపడాలంటే.. నిమ్మ, వేప మిశ్రమం బాగా ఉపయోగపడుతుంది. కాస్త వేప పొడి, నిమ్మరసం వేసి నిండా నీళ్లు పోసి అలానే ఓ రెండు మూడు గంటలు ఉంచేయండి. తరవాత తాజా నీళ్లతో శుభ్రం చేస్తే సరి.

✦. నిమ్మ చెడు వాసనకు చెక్ పెడుతుంది. బ్యాక్టీరియానూ దూరం చేయగలదు. అందుకే, గోరువెచ్చని నీళ్లల్లో కాస్త నిమ్మరసం వేసి బాగా కదపాలి. ఆపై మంచినీళ్లతో రెండు మూడుసార్లు చేస్తే సరి. జిడ్డుతో పాటు దుర్వాసనా దూరమవుతుంది. వినెగర్ వేసినా ఫలితం ఉంటుంది.

✦ చెడు వాసన, జిడ్డు, క్రిములు.. వీటిని దూరం చేయడానికి వంట సోడాను మించిన పరిష్కారం లేదంటే నమ్మండి. ఓ చెంచా వంటసోడా వేసి నీళ్ల పోసి ఓ గంట ఉంచాక శుభ్రం చేయండి. ఇలా రోజు విడిచి రోజు చేస్తే మేలు. ఇది సీసాను సులవుగా శుభ్రపరుస్తుంది కూడా. □

# జలదాన మహిమ !



ఈ దానఫలం గురించి ఏమైనా నాకు కూడా కాస్త తెలియజేస్తారా! అడిగాడు సంతోషం. ఈ దానఫలం గరించి ఏమైనా నాకు కూడా కాస్త తెలియజేస్తారా! అడిగాడు సందేహంగా, అందుకు భగీరదుడు వినయపూర్వకంగా నమస్కరించి. 'యమధర్మరాజా! మీకు తెలియని ధర్మం వుందా! దానం అంటే ధనం, ధాన్యరాశులు దానం చేయడం మాత్రమే కాదు. జలదానం కూడా గొప్పది. జలం పవిత్రమైనది జలం దానం చేయడం కూడా పుణ్యప్రదం అని చెప్పాలి. సకల జనులకు జీవనాధారం. ఈ జలమే. పూర్వకాలంలో చెరువులు, తటాకాలు తవ్వించడం ద్వారా వేసవి దాహం తీర్చిన వారు కావడం వలన సమస్త పాపాలు నశించి అనంతపుణ్య ఫలం పొందగలరు. అని యమలోకాధిపతికి భగీరదుడుకి ఈ విషయం తెలియ జేసాడు. జలదానంలో అంతటి ఫలం ఉన్నదా! అని ఆశ్చర్యం వ్యక్తం చేసాడు యమధర్మరాజు. అవును ధర్మరాజా! మండువేసవిలో చల్లటి నీరు ఇచ్చి దాహం తీర్చిన వారికి కూడా ఈ పుణ్య ఫలం విశేషంగా దక్కుతుంది. అంటూ వివరించాడుభగీరధుడు. అయితే మేముకూడా ఈ విషయంపై పరిశీలించి జలదాన మహిమతో కూడిన పాపపుణ్యములు పరిగణనలోకి తీసుకోగలము. అని యముడు తన లోకానికి తిరిగి వెళ్లి పోయాడు. అందుకే మనం జలమును వృధా చేయరాదు. జలమును సద్వినియోగం చేసుకోవాలి. జలమును గౌరవించాలి. సకల ప్రాణ కోటికి జలమే జీవనాధారం. అని అందరూ గ్రహించాలి.

ఒకసారి యమధర్మరాజు దానధర్మాలు చేసి పేరు తెచ్చుకున్న భగీరధుడుని కలిసాడు. మీరు దాన ధర్మములు చేయడంలో అపరభగీరధుడుగా ఇంత మంచిపేరు తెచ్చుకున్నందుకు సంతోషం.

-ఎల్.ప్రఫుల్ల చంద్ర

ఆధ్యాత్మికం

# అనర్సా మిఠాయి



**ఝార్ఖండ్ రాష్ట్ర ప్రత్యేక మిఠాయి అనర్సా.** ఇది చేయడానికి ఏమేం కావాలంటే.. బియ్యం కప్పున్నర, గోధుమపిండి అర కప్పు, బెల్లం పొడి కప్పు, పావు కప్పు పాల, 3 చెంచాల వెన్న, చెంచా గసగసాలు, పావు కప్పు నువ్వులు, పావు చెంచా యాలకుల పొడి, వేయించడానికి సరిపడా నూనె అవసరమవుతాయి.



తయారీ చాలా సులువే..నువ్వులు, గసగసాలను కలిపి ఒక పళ్లెంలో పోయాలి. బియ్యం ముందు రోజు రాత్రి నానబెట్టి,ఉదయం ఆ నీళ్లు తీసేసి.. గ్రైండ్ చేయాలి. ఆ బియ్యప్పిండిని ఒక పాత్రలోని తీసుకుని.. గోధుమపిండి, నెయ్యి, యాలకుల పొడి, బెల్లంపొడి, పాలు, వెన్న జతచేసి బాగా కలపాలి. ఈ పిండిని నిమ్మకాయంత భాగాలుగా తీసుకుని, అరచేతులతో బూరెల్లా చేసి.. నువ్వులు,గసగసాల్లో ముంచి తీసి..కాగుతున్న నూనెలో వేయించాలి. బంగారు రంగులోకి మారగానే టిష్యూ పేపర్ మీదకి తీస్తే సరి. ఘుమఘుమలాడే అనర్సా రెడీ. ఈ తియ్యటి స్వీటు ఎంతో శక్తి కూడా. □



# మేజర్ లీగ్ క్రికెట్ విజేత వాషింగ్టన్ ఫ్రీడం

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక మేజర్ లీగ్-2024 ఎడిషన్ టైటిల్‌ను వాషింగ్టన్ ఫ్రీడం కైవసం చేసుకుంది. ఫైనల్స్ లో శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్‌పై 96 పరుగుల తేడాతో వాషింగ్టన్ ఫ్రీడం ఘన విజయం సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వాషింగ్టన్ ప్లేయర్లు స్టీవ్ స్మిత్ 52 బంతుల్లో 88 పరుగులు, 7 ఫోర్లు, 6 సిక్సర్లను చేసి మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు చేసింది. గ్లెన్ మ్యాక్స్‌వెల్ 22 బంతుల్లో 40 పరుగులు, ఒక ఫోరు, 4 సిక్సర్లతో ఆఖర్లో చెలరేగి ఆడాడు. సీజన్ ఆద్యాంతం భీకర ఫామ్‌లో ఉండిన ట్రవిస్ హెడ్ ఈ మ్యాచ్‌లో 9 పరుగులకే ఔటయ్యాడు. ఆండ్రిన్ గౌస్ 14 బంతుల్లో 21 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, ముక్తార్ అహ్మద్ 9 బంతుల్లో 19 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్ చేసి నాటౌట్‌గా ఫర్వాలేదని పించారు. యూనికార్న్స్ బౌలర్లలో కమిన్స్ 2 వికెట్లు, హసన్ ఖాన్, హరీష్ రోఫ్, డ్రైసన్‌డేల్ తలో వికెట్ పడగొట్టారు. కాగా 208 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన యూనికార్న్స్ మార్కో జన్సెన్ (4-1-28-3), రచిన్ రవీంద్ర (4-0-23-0), ఆండ్రూస్ టై (2-0-12-2), సౌరభ్ నేత్రావల్కర్ (4-0-33-1), మ్యాక్స్‌వెల్ (2-0-14-1) ధాటికి 16 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయింది.

## గ్లోబల్ టి 20 టోర్నీలో ఆస్ట్రేలియా ఘన విజయం

**ఢిల్లీ:** గ్లోబల్ టీ 20 కెనడా టోర్నీలో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఆస్ట్రేలియా ఆటగాడు మార్కస్ స్టోయినిస్ ఆల్ రౌండ్ షోతో అదరగొట్టాడు. కెనడాలో సోమవారం జరిగిన ఈ టోర్నీలో సర్రే జాగ్వర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న స్టోయినిస్ టోరంటో నేషనల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాట్‌తోను, ఆతర్వాత బంతితో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జాగ్వర్స్ స్టోయినిస్ హాఫ్ సెంచరీతో 37 బంతుల్లో 57 పరుగులు, 3 ఫోర్లు, 4సిక్సర్లు చేసి రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది. జాగ్వర్ ఇన్నింగ్స్‌లో కైల్ మేయర్స్ 27 పరుగులు, విరన్‌దీప్ సింగ్ 23 పరుగులతో నాటౌట్‌గా ఓ మోస్తరు స్కోరు చేయగా, సునీల్ నరైన్ 2 పరుగులు, బ్రాండన్ మ ఎక్‌ముల్లెన్ 18 పరుగులు, శ్రేయస్ మొవ్వ 4 పరుగులు, మొహమ్మద్ నబీ 13 పరుగులతో పేలవ ప్రదర్శనతో నిరాశపరిచారు. టోరంటో బౌలర్లలో రోహిద్ ఖాన్, జునైద్ సిద్ధిఖీ తలో 2 వికెట్లు, రొమారియో షెపర్డ్, జతిందర్ పాల్ చెరో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన టోరంటో స్టోయినిస్ (3-1-19-3), సునీల్ నరైన్ (3-0-3-3), మొహమ్మద్ నబీ (2-0-6-2), టెన్ లిస్టర్ (3-0-14-1), హర్మీత్ సింగ్ (2.1-0-18-1) దెబ్బకు 17.1 ఓవర్లలో 81 పరుగులకు ఆలౌట్ అయింది. టోరంటో ఇన్నింగ్స్‌లో ఉన్ముక్త్ చంద్ 21 పరుగులు, డస్సెన్ 15 పరుగులు, కిర్టన్ 11 పరుగులు, రోహిత్ పాడెల్ 10 పరుగులతో రెండంకెల స్కోరు మాత్రమే చేయగలిగారు.

## కొత్తగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్

**ఢిల్లీ:** భారత్‌లో త్వరలో మరో కొత్త టోర్నీ ప్రారంభం కాబోతోంది. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ పేరిట టోర్నీని ఆరంభించనున్నట్లు ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. అగస్టు ద్వితీయార్థ భాగంలో ఈ లీగ్‌ను మొదలుపెట్టనున్నట్లు పేర్కొంది. మ్యాచ్‌లన్నీ అరుణ్ జైట్లీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపింది. మిగిలిన రాష్ట్రాల కంటే భిన్నంగా ఢిల్లీ తమ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహించనుంది. ఈ టోర్నీలో పురుషులతో పాటు, మహిళా జట్లకు కూడా అవకావం ఇవ్వనుంది. మొత్తంగా 40 మ్యాచ్‌ల నిర్వహణకు షెడ్యూల్ ఖరారు చేస్తామని వివరించింది. ఇందులో 33 మెన్, 7 వుమెన్ క్రికెట్ మ్యాచ్‌లు ఉంటాయని వెల్లడించింది. ఇక ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో మొత్తంగా ఆరు జట్లు (మెన్) ఉంటాయని, వీటి కోసం ఫ్రాంచైజీలు 49.65 కోట్ల రూపాయల మేర ఖర్చు చేయవచ్చని పేర్కొంది. ఇందులోని టాప్ 4 బిడ్డర్లు మహిళా జట్లను ఆటోమేటిక్‌గా కైవసం చేసుకుంటాయని వెల్లడించింది, కాగా ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల క్రికెట్ బోర్డులు సైతం టీ 20 లీగ్‌లు నిర్వహిస్తూ స్థానిక ఆటగాళ్ల ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగానే తమిళనాడు ప్రీమియర్ లీగ్, ఉత్తరప్రదేశ్ టీ 20 లీగ్, ఆంధ్ర ప్రీమియర్ లీగ్, కర్నాటక, పంజాబ్, వెస్ట్‌బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్‌లు పుట్టుకొచ్చాయి.

# మరో కాంస్య పోరులో ఫైనల్‌కు మనూ జోడీ

### రైఫిల్‌లో షూటర్ రమిత, అర్జున్‌కు నిరాశ

### టెన్నిస్‌లో బోపన్న జోడీ ఔట్

### బ్యాడ్మింటన్‌లో అశ్వనీ పొన్నప్ప జోడీ ఓటమి

### పారిస్ ఒలింపిక్స్‌లో కొనసాగుతున్న పతకాల వేట




**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్ లో భారత్ పతకాలవేట కొన సాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం జరిగిన షూటింగ్ ఈవెంట్‌లో భారత్‌కు మరో పతకం దక్కే ఛాన్స్ అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే భారత్‌కు తొలిసారి మహిళల షూటింగ్ సింగిల్స్ లో కాంస్య పతకాన్ని అందించిన మనూ భాకర్ తాజాగా మిక్స్‌డ్ జోడీలోనూ మరో పతకానికి చేరువలో నిలిచింది. తాజాగా జరిగిన 10 మీటర్ల పిస్టల్‌మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫికేషన్‌లో భారత్ షూటర్స్ మను భాకర్-సరబ్‌జోత్ సింగ్ జోడీ 580 పాయింట్లతో మూడో స్థానాన్ని కైవసం చేసుకుని కాంస్యం బరిలో చోటు దక్కించుకుంది. ఈ మిక్స్‌డ్ ఈవెంట్‌లోనూ మనూ పతకాన్ని సొంతం చేసుకుంటే ఒలింపిక్ చరిత్రలో ఓ అరుదైన రికార్డును సృష్టించినట్లవుతుంది. కాగా క్వాలిఫికేషన్ పోరులో టాప్-4లో నిలిచిన వారే ఈ ఫైనల్ పతక పోరుకు అర్హత సాధించారు.ఇందులో మొదటి రెండు స్థానాల్లోన ఉన్నవారు గోల్డ్ మెడల్ కోసం పోటీలో దిగుతారు. అక్కడ ఓటమిపాలైతే ఆ ప్లేయరు రజతాన్ని అందుకుంటారు. ఇకమూడు, నాలుగు స్థానాల్లో వచ్చిన వారు కాంస్య పోరు కోసం పోటీ పడతారు. ఇందులో భాగంగా ఈ నెల 30న మనూ జోడీ సౌత్ కొరియా ద్వయంతో పోటీ పడనుంది. అయితే ఇదే విభాగంలో మరో భారత్ జోడీ రిథమ్-అర్జున్ చీమా మాత్రం పదో స్థానానికి పరిమితమైంది.

**రమితకు నిరాశ**

మరోవైపు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల విభాగంలో పాల్గొన్న భారత్ షూటర్ రమిత జిందాల్‌కు నిరాశ తప్ప లేదు. సోమవారం జరిగిన ఫైనల్ ఈవెంట్‌లో ఆమె ఏడో స్థానానికి పరిమితమై పతకాన్ని కోల్పోయింది.

**బ్యాడ్మింటన్‌లో అశ్వనీ జోడీ ఓటమి**

ఇక బ్యాడ్మింటన్ మహిళల డబుల్స్ లో అశ్విని పొన్నప్ప-తనీశా జోడీ కూడా ఓటమి పాలైంది. గ్రూప్ దశలో జపాన్ ద్వయం చేతిలో వరుస గేములు కోల్పోయి ఈ విభాగం నుండి పతకాల పోటీ నుండి నిష్క్రమించింది.

**షూటింగ్‌లో అర్జున్ చేతిలో తృటిలో పతకం మిస్**

పారిస్ ఒలింపిక్స్ షూటింగ్‌లో భారత్‌కు తృటిలో మరో పతకం చేజారింది. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్స్ లో భారత్ షూటర్ అర్జున్ బాబుటా నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో పతకానికి 1.1 పాయింట్ దూరంలో అర్జున్ నిలిచిపోయాడు. ఓ దశలో గోల్డ్‌మెడల్ రేసులో ఉన్న అర్జున్ ఒత్తిడిలో తప్పిదాలు చేస్తూ 208.4 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయాడు. క్రొయేషియా షూటర్ మిరాన్ మారిసిచ్ 209.3 పాయింట్లతో మూడో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు.

**టెన్నిస్‌లో నిరాశ పరచిన బోపన్న జోడీ**

ఒలింపిక్స్ లో టెన్నిస్ విభాగంలో భారత్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. పురుషుల డబుల్స్ లో రోహన్ బోపన్న, శ్రీరామ్ బాలజీ జోడీ మొదటి రౌండ్‌లోనే ఇంటి ముఖం పట్టింది. సోమవారం జరిగిన తొలి రౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన గేల్ మోన్‌ఫిల్స్, ఎడ్వర్డ్ రోజర్-వాసెలిన్ జోడీ చేతిలో 7-5, 6-2 తేడాతో బోపన్న-శ్రీరామ్ జంట ఓటమి పాలైంది. టెన్నిస్ మెన్స్ సింగిల్స్ లో సుమిత్ నాగల్ తొలి రౌండ్‌లో నిష్క్రమించడంతో అందరి ఆశలు రోహన్ బోపన్న, శ్రీరామ్‌లపై ఉండేవి. ఇప్పుడు వీరిద్దరూ కూడా వరుస సెట్లలో ఓడిపోయి నిరాశపరిచారు. తొలి సెట్‌లో ఫ్రెంచ్ జోడీకి బోపన్న, బాలాజీ గట్టి పోటీని అందించగా, రెండో సెట్‌లో భారత్ జోడీ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది.

# హాకీ థ్రిలర్

### అర్జెంటీనాతో మ్యాచ్ డ్రా



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో హాకీలో థ్రిలర్ చోటు చేసుకుంది. సోమవారం అర్జెంటీనాతో జరిగిన మ్యాచ్‌లో 58వ నిముషంలో కెప్టెన్ హన్మన్‌ప్రీత్ సింగ్ గోల్ చేయడంతో ఇండియా డ్రా చేసుకుంది. చివరి వరకూ వెనుకబడి ఉన్న భారత్‌కు కెప్టెన్ తన గోల్‌తో ఆశను రేపాడు. ఆఖరి నిముషంలో ఇండియా స్కోర్ చేయడంతో 1-1 తేడాతో మ్యాచ్‌డ్రా అయింది. పూల్ బీ హాకీ మ్యాచ్‌లో లాస్ట్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి ఇండియా ముందు భారీ ఆశలు ఉంచాడు. మరో రెండు నిముషాల్లో ఆట ముగుస్తుందన్న సమయంలో ఈ అద్భుతం చోటు చేసుకుంది. ఆరంభంలో అర్జెంటీనా తరపున 22వ నిముషంలో లుకాజ్ మార్టినేజ్ గోల్ చేశాడు. మొదటి నుండి రెండు జట్లు తీవ్రంగా గోల్ కోసం పోటీ పడ్డాయి.కానీ ఓదశలో ఇండియావెనుకంజలో ఉండగా, అర్జెంటీనా దూకుడుగా ఆడింది. ఇండియాకు పెనాల్టీ కార్నర్‌లు వస్తున్నా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది, ఇక ఆట 5 నిముషాల్లో ముగుస్తుందన్న సమయంలో ఇండియా గోల్ కీపర్ శ్రీజేశ్ కూడా రంగంలోకి దిగాడు. కాగా ఈ నెల 27వ తేదీన జరిగిన ఓపెనింగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఇండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. తాజాగా సోమవారం జరిగిన మ్యాచ్ డ్రా అయిన తర్వాత మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా, బెల్జియంతో ఇండియా ఆడనుంది.

**బ్యాడ్మింటన్‌లో క్వార్టర్స్‌కు సాత్విక్-చిరాగ్ జోడీ**

ఒలింపిక్స్‌లో భారత్ బ్యాడ్మింటన్ స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్-చిరాగ్ శెట్టి అదరగొట్టారు. పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో ఈ జంట అడుగు పెట్టింది. తద్వారా ఓ అరుదైన ఘనతను ఈ స్టార్ జోడీ తమ పేరిట లిఖించుకున్నారు. ఇండోనేషియాకు చెందిన అల్ఫియన్-ఫజార్ చేతిలో 21-13, 21-10 తేడాతో ఫ్రెంచ్ ద్వయం లాబర్-కోర్వీ ఓడిపోవడంతో సాత్విక్-చిరాగ్ క్వార్టర్స్ బెర్త్ ఖరారైంది. కాగా సోమవారం నాటి రెండో మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ జర్మనీ జంట మార్విన్ సీడెల్-మార్క్ లామ్స్‌ఫస్‌తో తలపడాల్సి ఉంది. అయితే మార్క్ మోకాలి గాయం కారణంగా ఈ జర్మనీ ద్వయం పోటీ నుండి తప్పుకుంది. ఈ నేపథ్యంలో మ్యాచ్‌ను రద్దు చేశారు. ఈ క్రమంలో క్వార్టర్ ఫైనల్‌కు భారత్ జోడీ చేరాలంటే ఈ నెల 30వ తేదీన ఇండోనేషియా జంటపై తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**దూసుకుపోతున్న లక్ష్యసేన్**

ఒలింపిక్స్ లో బ్యాడ్మింటన్ స్టార్ లక్ష్యసేన్ దూసుకుపోతున్నాడు. వరుసగా సోమవారం రెండో గ్రూపు స్టేజి మ్యాచ్‌లో విజయం సాధించాడు. బెల్జియంకు చెందని జూలియన్ కరాగీని వరుస గేమ్‌లలో ఓడించాడు. తొలిసారి ఒలింపిక్స్ లో ఆడుతున్న లక్ష్యసేన్ గ్రూప్ ఎల్ మ్యాచ్‌లో కరాగీపై గెలుపొందాడు. తొలి సెట్‌లో ప్రత్యర్థి నుండి గట్టి పోటీ ఎదురైంది. ఆఖరిలో పుంజుకున్న లక్ష్య 21-19తో తొలి సెట్‌ను సొంతం చేసుకున్నాడు. అనంతరం రెండో సెట్‌ను 21-14 తేడాతో అలవోకగా సేన్ కైవలం చేసుకున్నాడు. తన తర్వాత మ్యాచ్‌లో జోనాథన్ క్రిస్టీతో తలపడనున్నాడు.


# ఇపిఎఫ్ఒ-టాటా మోటార్స్ వార్..ఢిల్లీ హైకోర్టులో విచారణ



**న్యూఢిల్లీ, జులై 29:** ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ తన ఉద్యోగుల భవిష్య నిధిని ఇపిఎఫ్ఒకు బదిలీ చేసే అంశంపై చట్టపరమైన వివాదం లో చిక్కుకుంది. గతంలో కంపెనీ చెల్లించిన ఇపిఎఫ్ఒ పెన్షన్ ఫండ్‌ను తిరిగి సంస్థ అకౌంట్‌లో జమ చేయాలని కోరుతుంది. అయితే సంస్థలోని ఉద్యోగులు, కంపెనీ ఆర్థికస్థితికి సంబంధించి వివరణాత్మక డాక్యుమెంటేషన్ సమర్పించాలని ఇపిఎఫ్ఒ తెలిపింది. దీనిపై ఇరు సంస్థలు కోర్టును ఆశ్రయించాయి. ఢిల్లీ హైకోర్టులో ఆగస్టు 8న విచారణ జరగనుంది. టాటా మోటార్స్ 2019-20, 2020-21, 2021-22 వరుసగా మూడు సంవత్సరాలు నష్టాలను చవిచూసింది. దాంతో యాక్చురియల్ వాల్యుయేషన్ (ఆస్తులు, ఖర్చులను పోల్చి చూసే విశ్లేషణ పత్రం) ద్వారా పెన్షన్ ఫండ్ చెల్లింపులను రద్దు చేయాలని కోరింది. 2019లో కంపెనీ మినహాయింపు పొందిన పెన్షన్ ఫండ్‌ను సరెండర్ చేయడానికి ఇపిఎఫ్ఒకు దరఖాస్తు చేసింది. భవిష్యనిధికి సంబంధించిన కార్పస్ బదిలీకి ఇపిఎఫ్ఒ అంగీకరించింది. కానీ అధికారులు పెన్షన్ స్కీమ్ వివరాలను కోరుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఉద్యోగుల పెన్షన్ కార్పస్‌కు సంబంధించిన పత్రాలు, రికార్డులు, ఇతర సమాచారాన్ని అందించాలని ఇపిఎఫ్ఒ కోరుతోంది. గతంలో కంపెనీ సమర్పించిన నగదు బదిలీని అనుమతించడానికి అనవరమయ్యే నిర్దిష్ట ఖాతాల సమాచారం. అస్పష్టంగా ఉందని పేర్కొంది. ఈ అంశం ఆగస్టు 8న ఢిల్లీ హైకోర్టులో విచారణకు రానుంది.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం సరికొత్త రికార్డులకు చేరి చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. బ్యాంకింగ్, ఎల్అండ్‌టి షేర్ల అండతో ఉదయం దూసుకెళ్లిన సూచీలు, ఇంట్రాడేలో సరికొత్త జీవనకాల గరిష్టాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ 81,908 పాయింట్ల వద్ద, నిఫ్టీ 24,999.75 పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ గరిష్టాలకు చేరాయి. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీరణకు దిగడంతో చివరికి సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 81,679 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,135.91-81,908.43 పాయింట్ల మధ్య కదలాడింది. అంటే ఓ దశలో 600 పాయింట్ల మేర లాభపడింది. చివరికి 23.12 పాయింట్లు పెరిగి 81,355.84 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 1.25 పాయింట్లు పెరిగిఇవ 24,836.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.74గా ఉంది. ఎల్అండ్‌టి, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, టెక్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.26 డాలర్లు, బంగారం ఔన్సు 2391 డాలర్లు చొప్పున ట్రేడవుతున్నాయి.




# వాణిజ్యం

## ఆర్ఎన్ఎఫ్ఐ సర్వీసెస్ లిస్టింగ్ భేష్


**ముంబై, జులై 29:** ఆర్ఎన్ఎఫ్ఐ సర్వీసెస్ కంపెనీ షేర్లు 90శాతం ప్రీమియంతో సోమవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. ఎస్ఎమ్ఇ కేటగిరీలో వచ్చిన కంపెనీ ఐపిఒ ఏకంగా రూ.199.50 ధర వద్ద లిస్టింగ్ చేయబడింది. గ్రేమార్కెట్లో ప్రీమియం ధరకు అనుగుణంగా బలమైన అరంగేట్రం జరపడంతో బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు సంతోషంలో ఉన్నారు. ఈ క్రమంలో వాస్తవ గరిష్ట ధర బ్యాండ్ ఇష్యూ ధరను గమనిస్తే రూ.105గా ఉంది. ఆర్ఎన్ఎఫ్ఐ సర్వీసెస్ లిమిటెడ్ ఐపిఒ ఇష్యూ రిటైల్ ఇన్వెస్టర్ల కోసం జులై 22న ప్రారంభమై జులై 24 బెట్టింగ్ వేసేందుకు అందుబాటులో




ఉంది. కంపెనీ షేర్లు బిఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో సోమవారం పేలుటు లిస్టింగ్ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగారు. దీంతో షేర్లు ప్రాఫిట్ బుకింగ్ వల్ల 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. ఈ క్రమంలో కొద్దిసేపటికే షేర్ ధర తగ్గి రూ.189.55 వద్దకు పడిపోయింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.70.81 కోట్లను మార్కెట్ నుంచి విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించగా ఇన్వెస్టర్లు ఇందులో పాల్గొనేందుకు కనీసం రూ.1,26,000 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ ఐపిఒ 221.49 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ విభాగం 142.62 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత విభాగంలో 140.66 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో పెద్ద యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.20.03 కోట్లను సమీకరించింది. 2015లో స్థాపించబడిన కంపెనీ ఫైనాన్షియల్ టెక్నాలజీ వ్యాపారంలో ఉంది. భారతదేశం అంతటా బ్యాంకింగ్, డిజిటల్ అండ్ గవర్నమెంట్-టు-సిటిజన్(జిటుసి) సేవలను అందించడంపై దృష్టిపెడుతుంది.

# అదానీ విల్మార్ నికర లాభం రూ.323కోట్లు

**ముంబై, జులై 29:** అదానీ గ్రూప్ ఎఫ్ఎంసిజి కంపెనీ అయిన అదానీ విల్మార్ తన మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. దీంతో కంపెనీ కార్పొరేట్ ఫలితాలు ఇన్వెస్టర్లలో కొత్త జోష్ నింపాయి. ఎఫ్ఎంసిజి రంగంలో వ్యాపారం నిర్వహిస్తున్న అదానీ విల్మార్ తన ఫలితాలతో అందరికీన అబ్బురపరిచింది. జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో ఏకంగా 323 కోట్ల భారీ లాభాన్ని నమోదు చేసింది. అయితే గత యేడాది ఇదే కాలానికి కంపెనీ రూ.38.44 కోట్ల నష్టాన్ని నివేదించిన విషయం విదితమే. వాస్తవానికి అదానీ గ్రూప్ ఈ వ్యాపారాన్ని జాయింట్ వెంచర్ రూపంలో నిర్వహిస్తోంది. ఇది అదానీ ఎంటర్‌ప్రైజెస్, విల్మార్ ఇంటర్నేషనల్ మధ్య కొనసాగుతున్న జాయింట్ వ్యాపారం. దేశంలో అదానీ గ్రూప్ కంపెనీ వంటనూనె విక్రయాలను అదానీ విల్మార్ పేరు కింద నిర్వహిస్తోంది. ఈ బ్రాండ్ కింద సన్‌ఫ్లవర్ ఆయిల్, సోయాబీన్ నూనె, ఆవాల నూనెను మార్కెట్లో విక్రయిస్తోంది. ప్రస్తుతం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.13,750.04 కోట్లుగా నిలిచింది. ఇది గత యేడాది ఇదే సమయంలో రూ.12,378.83 కోట్లుగా ఉన్నాయి. కంపెనీ ఎడిబుల్ ఆయిల్ ధరల్లో స్థిరత్వం కారణంగా ఎబిటా అత్యధికంగా యేడాదికి 375 శాతం పెరిగి రూ.619 కోట్లుగా నమోదైంది. ఇక అమ్మకాల విషయానికి వస్తే అదానీవిల్మార్ వంటనూనెల విక్రయం యేడాది ప్రాతిపదికన 12శాతం బలమైన వాల్యూమ్ వృద్ధిని నమోదు చేసింది. జూన్ త్రైమాసికంలో ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల వంటనూనె విక్రయాలను అధిగమించింది. ఆహార అండ్ ఎఫ్ఎంసిజి విక్రయాలు రూ.1500 కోట్లను దాటాయి. కంపెనీ సానుకూల ఆర్థిక ఫలితాలను ప్రకటించడంతో ఇంట్రాడేలో అదానీవిల్మార్ కంపెనీషేర్ల ధర ఎన్ఎస్ఇలో 5.95శాతం పెరిగిరూ.344.45 వద్ద కొనసాగుతోంది. ఇదే క్రమంలో అదానీకి చెందిన అదానీ టోటర్ గ్యాస్, ఎసిసి సిమెంట్స్ షేర్లు కూడా ఫలితాలకు ముందు లాభాల్లో ట్రేడింగ్ కొనసాగించాయి.




# హెచ్‌డిఎఫ్‌సి కొత్త క్రెడిట్ కార్డ్ రూల్స్..



**ముంబై, జులై 29:** మధ్యతరగతి బడ్జెట్‌పై ప్రభావం చూపే కొన్ని ఆర్థికపరమైన మార్పులు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఎల్పిజి సిలిండర్ ధర, క్రెడిట్ కార్డు రూల్స్ వంటివి అందులో ఉన్నాయి. ప్రైవేట్ రంగానికి చెందిన హెచ్‌డిఎఫ్‌సి క్రెడిట్ కార్డు నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. ఇకపై క్రెడ్, చెక్, మోబిక్విక్, ఫ్రీఛార్జ్ వంటి వేదికల ద్వారా అద్దె చెల్లిస్తే ఒకశాతం ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. రూ.15వేలు పైబడి చేసే ఫ్యూయర్ చెల్లింపులకూ ఒక శాతం చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. హెచ్‌డిఎఫ్‌సి టాటా న్యూ ఇన్ఫినిటీ, టాటా న్యూ ప్లస్ క్రెడిట్ కార్డు హోల్డర్లు ఇకపై టాటా న్యూ యుపిఐ ఐడీతో చేసే లావాదేవీలపై 1.5శాతం కాయిన్లను అందుకుంటారు. ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరలను ప్రతినెలా ఒకటో తేదీన సవరిస్తూ ఉంటారు. గత నెల 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించారు. అంతర్జాతీయంగా ధరలు తక్కువగా ఉండడంతో మరోసారి తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. గూగుల్ మ్యాప్స్ ఫీజు 70శాతం మేర తగ్గించింది. ఈ తగ్గింపు డెవలపర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది. సాధారణ పౌరులకు ఈ తగ్గింపు వల్ల ప్రయోజనమేమీ ఉండదు. డాలర్ స్థానంలో రూపాయిలతో చెల్లించే విధానాన్నీ ఆగస్టు 1 నుంచి అమలు చేయబోతోంది. దేశీయంగా ఓలా సంస్థ మ్యాప్స్‌ను ఆవిష్కరించిన వేళ ఈ తగ్గింపు చేపట్టడం విశేషం.

# తయారీ కేంద్రంగా భారత్!

**న్యూఢిల్లీ, జులై 29:** వారానికి 72గంటల పని గురించి చెబుతూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. చైనాను భారత్ అధిగమిస్తుందని పలువురు నిపుణులు చెబుతుంటే, తయారీ రంగంలో ఇండియా చైనాని దాటాలంటే అనేక సవాళ్లను ఎదుర్కోవాలని 'ఇఎల్‌సిఐఎ టెక్ సమ్మిట్ 2024'లో పేర్కొన్నారు. ఇండియా సామర్థ్యం మీద సందేహంగా ఉంది. ఇప్పటికే చైనా ప్రపంచ కర్మాగారంగా మారింది. ఇతరదేశాల్లోని సూపర్ మార్కెట్లు, హోమ్ డిపోలలోని దాదాపు 90 శాతం వస్తువులు చైనాలో తయారైనవే ఉన్నాయి. అవన్నీ భారత్ జిడిపికి ఆరు రెట్లు. కాబట్టి ఈ సమయంలో మన దేశం చైనాను అధిగమిస్తుందని చెప్పడమే సాహసమనే చెప్పాలిఅని నారాయణ మూర్తి అన్నారు. ఐటి రంగ ఎగుమతుల్లో భారత్ వృద్ధి సాధిస్తుండగా, తయారీ రంగం మాత్రం దేశీయ సహకారం, ప్రభుత్వ మద్దతు వంటి వాటి మీద ఆధారపడి ఉంది. కాబట్టి ఇక్కడ లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రభుత్వాల పాత్ర చాలా కీలకమని నారాయణ మూర్తి అన్నారు. ఇది మెరుగుపడాలంటే ప్రభుత్వం, పరిశ్రమల మధ్య సమాచారం లోపాలను తగ్గించాలని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యాపార వేత్తలు మార్కెట్ పరిస్థితులను మెరుగ్గా అంచనా వేయాలి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.